# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 01, ఫిబ్రవరి 2026 16 పేజీలు





## మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి

రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి

2లో...




# గెలుపుపై.. గురి



### వ్యూహాత్మకంగా ఎన్నికల ప్రచారం

**మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పార్టీలు**

**ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ, ఓట్ల లెక్కింపు కేంద్రాల కేటాయింపు**

**ఎన్నికల సిబ్బందికి సూచనలిచ్చిన కలెక్టర్లు, సాధారణ పరిశీలకులు**

**నామినేషన్ల పరిశీలన పూర్తి**

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

రాజకీయపక్షాలు మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. వ్యూహాత్మకంగా ప్రచారాలు చేపట్టి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా దూసుకుపోతున్నాయి. గెలుపుపై అభ్యర్థుల గురిపెట్టి అందుకు అనుగుణంగా ప్రచార పర్వాన్ని ప్రారంభించారు. దాదాపు అభ్యర్థుల ఖరారు పూర్తయింది. నల్లగొండ జిల్లాలోని 162 వార్డులకు సూర్యాపేట జిల్లాలోని 141 వార్డులకు వివిధ పార్టీల అధిష్టానాలు అభ్యర్థులను ఖరారు చేశారు. కొన్నిచోట్ల పోటీ నెలకొనడంతో సమన్వయం చేసి ఒక్కొక్క వార్డులో ఒక్కరే పోటీ చేసేలా సర్దుబాటు చేస్తున్నారు. ఫిబ్రవరి 3న నామినేషన్ల ఉపసంహరణ జరగనుంది. ఈ క్రమంలో వివిధ పార్టీల అధిష్టానాలు ఒకే పార్టీ నుండి ఒక వార్డులో ఇద్దరు ముగ్గురు పోటీకి నిలబెడితే సమన్వయపరిచి ఒక్కరే పోటీలో ఉండేలా ప్రయత్నిస్తున్నారు.

ఉపసంహరణ నాటికి అన్ని సర్దుబాటు అవుతాయని ఆయా పార్టీల నాయకులు పేర్కొంటున్నారు. కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాల్లో గెలుపు సాధించేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. పలు పార్టీల నుండి నాయకులు కార్యకర్తలు అధికార పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారు. దీంతో ప్రతిపక్ష పార్టీలకు కొంత మేరకు నష్టం వాటిల్లే అవకాశం ఉంది. దీంతో పార్టీలను వీడకుండా అడ్డుకట్ట వేసే పనిలో పలు పార్టీలు అధిష్టానాలు

2లో..




2లో..

## పూర్తయిన నామినేషన్ల పరిశీలన

**రెండు నామినేషన్లు తిరస్కరణ**

**యాదాద్రి జిల్లాలో 545 మంది బరిలో**

**ప్రధాన పార్టీల మధ్య తీవ్ర పోటీ**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త

జిల్లాలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల పరిశీలన ప్రక్రియ అధికారికంగా ముగిసింది. జిల్లాలోని వివిధ మున్సిపాలిటీల్లో మొత్తం 545 నామినేషన్లు దాఖలవడం ద్వారా ఈ ఎన్నికలపై ఉన్న రాజకీయ ఉత్సాహం స్పష్టంగా కనిపించింది.పార్టీల వారీగా చూస్తే కాంగ్రెస్ పార్టీ అత్యధికంగా 168 నామినేషన్లు దాఖలు చేసి ముందంజలో నిలిచింది. అధికార బిఆర్ఎస్ నుంచి 157 నామినేషన్లు దాఖలవగా, బీజేపీ నుంచి 130నామినేషన్లు వచ్చాయి. ఈ మూడు పార్టీల మధ్యే ప్రధానంగా పోటీ నెలకొనే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఇక ఇతర పార్టీల విషయానికొస్తేసీపీఎం నుంచి 15,బీఎస్పీ నుంచి 5,సీపీఐ నుంచి 4,, ఎంఐఎం నుంచి 2, జనసేన నుంచి 3 నామినేషన్లు దాఖలయ్యాయి. అదేవిధంగా 75 స్వతంత్ర నామినేషన్లు దాఖలవడం విశేషంగా మారింది.

**చివరి రోజు హడావిడి...**

నామినేషన్ల స్వీకరణ చివరి రోజు అన్ని మున్సిపాలిటీ కేంద్రాల్లో భారీ హడావిడి నెలకొంది. ఆశావాహుల ర్యాలీలు, మద్దతుదారుల నినాదాలు, నాయకుల



2లో..

## ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకం

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి.చంద్రశేఖర్**

నల్గొండ ప్రభాతవార్త ప్రతినిధి జనవరి 31

ఎన్నికల విధులలో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకం అని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖం ్అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదీత్య భవన్లో మున్సిపల్ ఎన్నికల ప్రీసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలు పార్టీ ఆధారంగా జరుగుతాయని, అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో పాటించిన విధంగానే అన్ని నియమ, నిబంధనలు

## నల్లగొండ జిల్లా నాంపల్లి మండలంలో దారుణం

2లో..

**ప్రియుడి భార్యపై పెట్రోల్ పోసి నిప్పంటించిన ప్రియురాలు**

# గెలుపుపై అభ్యర్థుల గురి

**(మొదటి పేజీ తరువాయి..)**

నిమగ్నమయ్యాయి. పోటీ లేని వార్డుల్లో నామినేషన్లు వేసిన వారికి బి ఫారాలు అందజేశారు. ఇప్పటికే అభ్యర్థిత్వాలు ఖరారైన అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. పార్టీ అధిష్టానాల ఆశీర్వాదం తీసుకుని ప్రచారం ప్రారంభించారు. శనివారము నామినేషన్లను పరిశీలించారు. సక్రమంగా లేని వాటిని తిరస్కరించారు. అధికార యంత్రాంగం ఎన్నికల నిర్వహణలో నిమగ్నమైంది. పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. కేంద్రాల్లో ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలను కల్పించారు. నల్లగొండ, సూర్యాపేట జిల్లాలోని 17 మున్సిపాలిటీలు, నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఎన్నికల సిబ్బంది నియామకము, శిక్షణ పూర్తి చేశారు. బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేశారు. ఎన్నికల మెటీరియల్ సిద్ధం చేసి సామాగ్రి పంపిణీ, స్వీకరణ, ఓట్ల లెక్కింపు కేంద్రాలను సైతం నిర్ణయించారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ, పోలింగ్ అనంతరం సామాగ్రి అప్పగించేందుకు ఓట్ల లెక్కింపుకు ప్రత్యేక కేంద్రాలను కేటాయించారు. సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి నియోజకవర్గం లో సామాగ్రి పంపిణీ, స్వీకరణ, ఓట్ల లెక్కింపు ఎస్ ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో జరుగుతుంది. సూర్యాపేట మున్సిపాలిటీకి సంబంధించి సామాగ్రి పంపిణీ, స్వీకరణ, ఓట్ల లెక్కింపు శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతుంది. నేరేడుచర్ల మున్సిపాలిటీకి సంబంధించి సామాగ్రి పంపిణీ, స్వీకరణ ఎస్సార్ ఎస్ ఆర్ టౌన్ హాల్లో నిర్వహిస్తారు. ఓట్ల లెక్కింపు మాత్రం సూర్యాపేట శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతుంది. కోదాడ మున్సిపాలిటీ కి సంబంధించి సామాగ్రి పంపిణీ, స్వీకరణ, ఓట్ల లెక్కింపు శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల సూర్యాపేటలో జరుగుతుంది. హుజూర్నగర్ మున్సిపాలిటీకి సంబం ధించి ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ ఏఎంసీ గోదాములో ఓట్ల లెక్కింపు శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల సూర్యాపేటలో జరుగుతుంది. నల్లగొండ జిల్లాలోని నల్లగొండ కార్పొరేషన్ కు సంబంధించి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సామాగ్రి పంపిణీ, స్వీకరణ, ఓట్ల లెక్కింపు నిర్వహిస్తారు. నందికొండ మున్సిపాలిటీకి సంబంధించి ప్రభుత్వ జూనియర్ కళాశాల హిల్ కాలనీలో నిర్వహిస్తారు. మిర్యాలగూడ మున్సిపాలిటీకి సంబంధించి సామాగ్రి పంపిణీ స్వీకరణ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తారు. ఓట్ల లెక్కింపు మాత్రం అవంతిపురం మార్కెట్ యార్డులో జరుగుతుంది. హాలియా మున్సిపాలిటీకి సంబంధించి సామాగ్రి పంపిణీ స్వీకరణ పురపాలిక కార్యాలయంలో జరుగుతుంది. ఓట్ల లెక్కింపు మాత్రం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తారు. దేవరకొండ మున్సిపాలిటీ కి సంబంధించి సామాగ్రి పంపిణీ మొదలుకొని ఓట్ల లెక్కింపు వరకు ఎం కె ఆర్ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తారు. చిట్యాల మున్సిపాలిటీకి సంబంధించి సామాగ్రి పంపిణీ మొదలుకొని ఓట్ల లెక్కింపు వరకు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తారు. చండూరు మున్సిపా లిటీకి సంబంధించి సామాగ్రి పంపిణీ స్వీకరణ ఓట్ల లెక్కింపు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరుగుతుంది. యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట మున్సిపాలిటీ కి సంబంధించి సామాగ్రి పంపిణీ ఎంపీడీవో కార్యాలయంలో స్వీకరణ, కౌంటింగ్ భువనగిరి దివ్య బాల హైస్కూల్లో జరుగుతుంది. పోచంపల్లి మున్సిపాలిటీకి సంబంధించి సామాగ్రి పంపిణీ బాలాజీ ఫంక్షన్ హాల్ లో జరుగుతుంది. స్వీకరణ ఓట్ల లెక్కింపు మాత్రము దివ్య బాల హై స్కూల్ బోనగిరిలో నిర్వహిస్తారు. మోత్కూరు మున్సిపాలిటీకి సంబంధించి సామాగ్రి పంపిణీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేస్తారు. స్వీకరణ ఓట్ల లెక్కింపు మాత్రం భువనగిరి దివ్య బాల హైస్కూల్లో జరుగుతుంది. చౌటుప్పల్ మున్సిపాలిటీలో సామాగ్రి పంపిణీ సంజువన్ విద్యానికేతన్ లక్కారంలో నిర్వహిస్తారు. స్వీకరణ ఓట్ల లెక్కింపు మాత్రం భువనగిరి దివ్య బాల హై స్కూల్లో జరుగుతుంది. భువనగిరి మున్సిపాలిటీలో సామాగ్రి పంపిణీ మొదలుకొని ఓట్ల లెక్కింపు వరకు దివ్య బాల హై స్కూల్లో జరుగుతుంది. ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో సామాగ్రి పంపిణీ ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తారు. స్వీకరణ ఓట్ల లెక్కింపు మాత్రం భువనగిరి దివ్య బాల హైస్కూల్లో జరుగుతుంది. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు మౌలిక సదుపాయాలు కల్పించాలని మున్సిపల్ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ జీఎస్ పాండా దాస్ అన్నారు. శనివారం కలెక్టరేట్లో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తో కలిసి జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు తో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమీక్ష సమావేశంలో పలు సూచనలు చేశారు. రీకౌంటింగ్ అవసరమైనప్పుడు ఎలా నిర్వహించాలో రిటర్నింగ్ అధికారులకు తెలియజేయాలని చల్లని ఓట్లను ఏ విధంగా తొలగించాలి, చల్లని ఓట్లు గణనీయంగా తగ్గించేందుకు ఓటర్లను చైతన్యపరిచేందుకు ఓటు ఏ విధంగా వేయాలి అవగాహన వీడియోలు తయారుచేసి లోకల్ కేబుల్ ఛానల్ లో ప్రసారం చేయాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమాలని కచ్చితంగా పాటించాలని సూచించారు. పోలింగ్ రోజున ఓటింగ్ కంపార్ట్మెంట్లలో వెలుతురు లైటింగ్ సక్రమంగా ఉండేలా చూడాలని అన్నారు. ఎన్నికల విధులలో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమని నల్లగొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. శనివారము మున్సిపల్ ఎన్నికల ప్రిసైడింగ్ సహాయ ప్రిసైడింగ్ అధికారుల కు ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పార్టీ పరంగా జరిగే ఎన్నికలు కావడంతో నిబంధనలు పాటించాల న్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఇచ్చే మెటీరియల్ను పీవోలు జాగ్రత్తగా తనిఖీ చేసుకోవాలని బ్యాలెట్ బాక్సుల సీలింగ్ ప్రక్రియను నియమ నిబంధనల ప్రకారము అనుసరించి చేయాలన్నారు.

బ్యాలెట్ పేపర్ ఎకౌంటు చెక్ చేసుకోవడంతో పాటు ఓటర్ల బ్యాలెట్ పేపర్ తీసుకున్న తర్వాత తప్పనిసరిగా బ్యాలెట్ బాక్స్ లో ఓటు వేస్తున్నది లేనిది గమనించేందుకు ఒక ఏపీఓను నియమించాలని పోలింగ్ కేంద్రంలోకి ఐదు గురు ఓటర్లను మించి అనుమతి ఇవ్వవద్దని అన్నారు. అంధులైన ఓటర్లకు సంబంధించి అనుమతించే సహా యకులు తప్పనిసరిగా 18 సంవత్సరాలు నిండిన వారై ఉండాలన్నారు. ఎన్నికల విధి నిర్వహణలో నిరక్ష్యంల్ల చేయవద్దన్నారు. మున్సిపల్ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు రాష్ట్ర ఎస్సీ ఈఆర్టీ సంచాలకులు రమేష్ పలు సూచనలు చేశారు. ఎన్నికల సామాగ్రిని సరిచూసుకోవాలని ఎన్నికల విధుల్లో తేడా వస్తే పిఒలు బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. ఇచ్చిన అన్ని ఫారమ్స్ పూర్తిగా భర్తీ చేయాలన్నారు. శనివారము నామినేషన్ల పరిశీలన పూర్తి చేశారు. ఫిబ్రవరి 3న ఉపసంహరణకు అవకాశం ఉంది. ఉపసంహరణ అనంతరం ఎంతమంది రంగంలో ఉంటారు అనేది తేలుతుంది. ఆ తర్వాత ప్రచారం మరింత ముమ్మరం కానుంది.

# ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకం

**(మొదటి పేజీ తరువాయి..)**

ఈ ఎన్నికలలో సైతం వర్తిస్తాయన్నారు. ఎన్నికలకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఇచ్చే మెటీరియల్ ను పి ఓ లు జాగ్రత్తగా తనిఖీ చేసుకోవాలని ,బ్యాలెట్ బాక్స్ ల సీలింగ్ ప్రక్రియను నియమ నిబంధనల ప్రకారం అనుసరించి చేయాలని చెప్పారు. ప్రిసైడింగ్ అధికారుల డైరీని జాగ్రత్తగా రాయాలని ,రెండు కాపీలు సిద్ధం చేసుకోవాలని, బ్యాలెట్ పేపర్ ఎకౌంటు చెక్ చేసుకోవడంతో పాటు ,ఓటర్లు బ్యాలెట్ పేపర్ తీసుకున్న తర్వాత తప్పనిసరిగా బ్యాలెట్ బాక్స్ లో ఓటు వేస్తున్నది లేనిది గమనించేందుకు ఒక ఏపీఓను నియమించాలని, పోలింగ్ కేంద్రంలోకి 5 గురు ఓటర్లను మించి అనుమతించవద్దని ,అంధులైన ఓటర్లకు సంబంధించి అనుమతించే సహాయకులు తప్పనిసరిగా 18 సంవత్సరాలు నిండిన వారై ఉండాలని, ఓటింగ్ కంపార్ట్మెంట్లో ఓటు వేసేందుకు ఇచ్చే మార్క్ తప్ప ఇతర ఏ వస్తువులు ఉండకూడదని తెలిపారు. ఎన్నికల ప్రక్రియను సిబ్బంది అందరూ సీరియస్ గా తీసుకోవాలని, ఎవరు తప్పులు చేయవద్దని ,నిరక్ష్యంల్గా ఉండవద్దని, ఒకవేళ ఎవరైనా తప్పు చేస్తే ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరిం చారు. మున్సిపల్ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు, రాష్ట్ర ఎస్ సి ఈ ఆర్ టి సంచాలకులు జి. రమేష్ మాట్లాడుతూ పిఒ, ఏ పి ఓ లు ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించాలని, బ్యాలెట్ పేపర్ అకౌంట్ ,పిఒ డైరీ అన్ని ఖచ్చితంగా, జాగ్రత్తగా తప్పులు లేకుండా పూరించాలని ,అలాగే వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రానికి సంబంధించిన బ్యాలెట్ పేపరే వచ్చింది లేనిది ఒకటికి రెండుసార్లు చూసుకోవాలని, ఎన్నికల సామాగ్రిని సైతం తనిఖీ చేసుకోవాలని, ఎన్నికల విధుల్లో తేడా వస్తే పివోలు బాధ్యత వహించాల్సి ఉంటుందని, ఇచ్చిన అన్ని ఫారమ్స్ పూర్తిగా నింపాలని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె . శ్రీనివాస్ పి ఓలకు ,ఏపీ ఓ లకు సూచనలు చేశారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, గృహనిర్మాణ శాఖ పిడి రాజకుమార్, డిఈఓ బిక్షపతి, మాస్టర్ ట్రైనర్లు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

# మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి

**రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న మ్యాపింగ్ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌కు ముందుగా చేపట్టిన మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటరు జాబితా శుద్ధీకరణ ప్రక్రియ ఎన్నికల వ్యవస్థలో కీలకమైన అంశమని, అందుకే మ్యాపింగ్ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. బూత్ స్థాయి అధికారులు తప్పనిసరిగా ఇంటింటికి వెళ్లి క్షేత్రస్థాయిలో మ్యాపింగ్ చేపట్టాలని, వారి పనికి గ్రామ పాలన అధికారులు, ఇతర శాఖల సిబ్బందిని సహాయకులుగా నియమించి ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అలాగే బూత్ స్థాయి అధికారుల పనితీరును పర్యవేక్షించే అధికారులు నిరంతరం సమన్వయం పాటిస్తూ మార్గనిర్దేశం చేయాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి, బూత్ స్థాయి ఏజెంట్ల నియామకంపై అవగాహన కల్పించాలని, తద్వారా మ్యాపింగ్ ప్రక్రియపై విశ్వసనీయత పెరుగుతుందని పేర్కొన్నారు. 40 సంవత్సరాల లోపు మహిళా ఓటర్ల మ్యాపింగ్‌ను వారి తల్లిదండ్రుల వివరాల ఆధారంగా చేపట్టాలని, బూత్ స్థాయి అధికారుల వివరాలు ప్రజలకు స్పష్టంగా తెలిసేలా ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న ఫారం-6 (కొత్త ఓటరు నమోదు), ఫారం-7 (తొలగింపు), ఫారం-8 (సవరణ) దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని, బ్లర్డ్ ఫొటోలు, డబుల్ ఎంట్రీలు, తప్పిదాలపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం. హనుమంత రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ. భాస్కర్ రావు, భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, జిల్లా ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నల్లగొండ జిల్లా నాంపల్లి మండలంలో దారుణం

**నాంపల్లి, జనవరి 31, ప్రభాతవార్త:**

నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం కేతపల్లి గ్రామంలో శుక్రవారం హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. వివాహేతర సంబంధం నేపథ్యంలో ప్రియుడి భార్యపై పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘటనలో తల్లి, పసికందు ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కేతపల్లి గ్రామానికి చెందిన నగేష్ యాదవ్‌కు వివాహం జరిగి, ఇద్దరు కుమారులు ఉన్నారు. అయితే అతనికి అదే గ్రామానికి చెందిన సుజాత అనే మహిళతో కొంతకాలంగా వివాహేతర సంబంధం కొనసాగుతోంది. సుజాతకు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. ఈ క్రమంలో తన ఇద్దరు కూతుళ్లలో ఒకరిని పెళ్లి చేసుకోవాలని నగేష్ యాదవ్‌ను సుజాత బలవంతం చేసింది. దీనికి నగేష్ అంగీకరించకపోవడంతో ఆమె తీవ్ర ఆగ్రహానికి గురైంది. ఈ నేపథ్యంలో నగేష్ ఇంటికి వెళ్లిన సుజాత చంటి బిడ్డకు పాలిస్తున్న అతని భార్య మమతపై పెట్రోల్ పోసి నిప్పంటించింది. ఘటన సమయంలో మమత తన చిన్నారిని కాపాడేందుకు ప్రయత్నించగా, చిన్నారిని దూరంగా విసిరివేశారు. అయినప్పటికీ మంటలు అంటుకోవడంతో మమత అక్కడికక్కడే మృతి చెందింది. తీవ్ర గాయాలపాలైన పసికందు చావుబతుకుల మధ్య పోరాడుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఘటన అనంతరం నిందితురాలు సుజాత నాంపల్లి పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ దారుణ ఘటనతో కేతపల్లి గ్రామంలో తీవ్ర విషాద వాతావరణం నెలకొంది.



# పూర్తయిన నామినేషన్ల పరిశీలన

**(మొదటి పేజీ తరువాయి..)**

హాజరుతో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. కొన్నిచోట్ల చివరి గంటల్లో నామినేషన్లు దాఖలవడంతో అధికారులు అదనపు ఏర్పాట్లు చేయాల్సి వచ్చింది. ఇది ఇలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆరు మున్సిపాలిటీల 104 వార్డు స్థానాలు గాను 545 నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఇందులో ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డు స్థానాల గాను 50నామినేషన్లు ,భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని 35 వార్డు స్థానాలకు గాను 181 నామినేషన్లు ,చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డు స్థానాలకుగాను 125నామినేషన్లు ,మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డు స్థానాలకు గాను 80 నామినేషన్లు ,పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 13 వార్డు స్థానాల కుగాను 59 నామినేషన్లు, యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డు స్థానాలకు గాను 50నామినేషన్ల చొప్పున దాఖలు అయ్యాయి.

**ఆశావాహుల్లో అయోమయం...**

రిజర్వేషన్లు, పార్టీ టికెట్ల పంపిణీ ఆలస్యం కారణంగా పలువురు ఆశావాహులు చివరి నిమిషం వరకూ ఎదురుచూశారు. కొందరు పార్టీ టికెట్ దక్కకపోవడంతో స్వతంత్రంగా నామినేషన్లు దాఖలు చేయడం గమనార్హం.

**ముందున్న కీలక దశలు...**

నామినేషన్ల పరిశీలన అనంతరం అర్హత గల అభ్యర్థుల జాబితా వెలువడనుంది. ఉపసంహరణల తర్వాత అసలైన బలాబలాలు తేలనున్నాయి. ఆ తరువాత ప్రచార పర్వం ఊపందుకోనుంది. ఈ ఎన్నికలు జిల్లాలోని రాజకీయ భవిష్యత్తును నిర్దేశించే కీలక ఘట్టంగా మారనున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# కంటైనర్ లారీని వెనుక నుంచి ఢీ కొట్టిన ఆయిల్ ట్యాంకర్

### తప్పిన పెను ప్రమాదం.. జాతీయ రహదారిపై భారీగా పేరుకుపోయిన వాహనాలు రాకపోకలు

**చౌటుప్పల్ జనవరి 31 ప్రభాతవార్త** హైదరాబాద్ విజయవాడ ప్రధాన జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది పోలీసులు తెలిపిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. విజయవాడ నుంచి హైదరాబాద్కు వెళ్తున్న కంటైనర్ లారీ చౌటుప్పల్ మండలం కోయలగూడెం శ్రీ దాటి కైతాపురం స్టేజి వద్దకు రాగానే ఎలాంటి సిగ్నల్ లేకుండా సడన్ బ్రేక్ వేయడంతో అదే వైపు కంటైనర్ వెనకాలే వస్తున్న ఆయిల్ ట్యాంకర్ లారీ వేగంగా రావడంతో పాటు కంట్రోల్ చేయలేక కంటైనర్ లారీని వెనుక నుంచి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆయిల్ ట్యాంకర్ క్యాబిన్ పూర్తిగా ధ్వంసం అయింది. క్యాబిన్లో ట్యాంకర్ లారీ డ్రైవర్ భారం దేవ్ యాదవ్ (50)ఇరుక్కుపోయాడు. ఈ




ప్రమాదంతో సుమారు 5 గంటల పాటు జాతీయ రహదారిపై భారీ ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గాయపడిన డ్రైవర్ ను సంఘటన స్థలంలో ఉన్న సహచర వాహన డ్రైవర్లు బయటకు తీసి చికిత్స నిమిత్తం చౌటుప్పల్ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రికి పోలీసులు తరలించారు. గాయపడిన లారీ డ్రైవర్ కంపెనీకి చెందిన మరొక డ్రైవర్ రూపేష్ రాజ్ బార్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుకున్నట్లు ఎస్సై అజయ్ భార్గవ్ తెలిపారు.




## గుర్తు తెలియని వ్యక్తి మృతి

**డిండి, జనవరి 31, ప్రభాతవార్త,**



డిండి మండల కేంద్రంలో ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని గుర్తించినట్లు డిండి ఎస్ఐ సిహెచ్ బాలకృష్ణ తెలిపారు. ఎందుకు సంబంధించి ఎస్సై అందించిన వివరాల ప్రకారం మృతదేహాన్ని శనివారం 4 గంటలకు ఒక గుర్తు తెలియని వ్యక్తి రోడ్డు పక్కన సాయిబాబా గుడి పక్కన కూర్చొని గుండె నొప్పి వస్తుందని అనగా అతన్ని గ్రామ ప్రజలు పక్కన ఉన్న బాలు ఆర్.ఎం.పి దగ్గరకు తీసుకొని వెళ్ళగా డాక్టర్ చెక్ చేస్తుండగా ఒకేసారి గుండె నొప్పితో కింద పడి చనిపోయినట్లు తెలిపారు. అతని వివరాలు కనుక్కోగా అతను 2 నెలలుగా రోడ్డు పక్కనే ఉంటూ షాప్ వాళ్ల పెట్టింది తిని ఉంటున్నాడని, అతని ఎడమ చేయిపై శ్రీరామ్ అనీ హింది లో రాసి ఉన్నదని, దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామనీ, ఇతని వివరాలు తెలిస్తే డిండి పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై కోరారు.

## కారింగ్ శ్రీకాంత్ మృతికి ఎమ్మెల్యే వీరేశం ఘన నివాళులు

**కట్టంగూర్, జనవరి 31, ప్రభాతవార్త,**



మండల కేంద్రానికి చెందిన డ్రైవర్ కారింగ్ శ్రీకాంత్ నాగర్ కర్నూల్ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో కట్టంగూరు మండల కేంద్రంలో విషాద ఛాయలు అలుము కున్నాయి. శనివారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం కారింగ్ శ్రీకాంత్ మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. కాగా కారింగు శ్రీకాంత్ తల్లి, కుటుంబ సభ్యులు, మిత్రులు విలపిస్తున్న తీరు పలువురిని కలచివేసింది. అందరితో తలలో నాలుకలా ఉండే శ్రీకాంత్ గౌడ్ మృతిని జీర్ణించుకోలేకపోతున్నారు. ఎమ్మెల్యే వీరేశం వెంట కట్టంగూర్ మాజీ జెడ్పీటిసి మాద యాదగిరి, కట్టంగూర్ ఉపసర్పంచ్ గుండు రాంబాబు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండు పరమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, బుచ్చాల వెంకన్న గౌడ్, ఐతగోని నర్సింహగౌడ్, గోషిక అంజన్ కుమార్, మర్రి రాజరత్నం, కానుగు లింగయ్య, రెడ్డిపల్లి వీరస్వామి, కొంపెల్లి యాదయ్య గౌడ్, పోగుల చంద్రయ్య గౌడ్, గంటకంపు లింగయ్య, వార్డు సభ్యులు ఐతగోని సైదులుగౌడ్, కానుగు శ్రీను, ముశం లావణ్య ఉమేష్, మైనం ఉమా అంబేద్కర్, యర్కల శశిధర్, బొమ్మగాని మహేష్ గౌడ్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎరకుల సైదులు గౌడ్, మేడి విజయ్, మద్దెల గణేష్, ఐతగోని మల్లికార్జున్ గౌడ్, ఐతగోని సత్యంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి అమ్మవార్లకు ఘన స్వాగతం అర్చకులకు సన్మానం

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 31** ప్రసిద్ధ శైవ క్షేత్రం చెరువుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా గజవాహనంపై వేంచేసి ఉన్న స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం చెరువుగట్టు ఎల్లారెడ్డిగూడెం గ్రామాలలో శుక్రవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు ఉత్సవాల్లో భాగంగా స్వామి అమ్మ వార్లను ఎల్లారెడ్డి గూడెం గ్రామపురవీధులలో ఊరేగింపుగా తీసుకువచ్చారు కొండపై ఉన్న స్వామి అమ్మవారు తమ ప్రాంతానికి వచ్చిన శుభ సందర్భంగా గ్రామ ప్రజలు స్వామి అమ్మవార్లకు హారతులతో ఘన స్వాగతం పలికారు. పరి పరి విధాలుగా స్వామి వారిని కొలుచుకొని తమ భక్తిని చాటుకున్నారు. ప్రతి ఇంటి ముందు స్వామి వారి వాహనం ముందు ఇందులతో నీళ్ల ఆరగింపు చేసి నీవాలులతో పూజించి ఘనస్వాగతం పలికారు. స్వామి అమ్మవార్లతో తమ గ్రామానికి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించినటువంటి ఆలయ ప్రధానఅర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ,అర్చక బృందం,ఉత్సవ కమిటీ సభ్యులు,ధర్మకర్తలకు ఎల్లారెడ్డి గూడ గ్రామ సర్పంచ్ ఇల్లెందుల లింగస్వామి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి, గ్రామ ప్రజలతో కలిసి ఘన సన్మానం చేశారు. శాలువాలతో ఘనంగా సన్మానించి ఆశీస్సులు పొందారు. స్వామి అమ్మవార్ల కృపతో గ్రామ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.



## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

**బీబీనగర్, జనవరి 31 ప్రభాతవార్త:**





మండలంలోని కొండమడుగు గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సీఐ ఎం. ప్రభాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం శనివారం తెల్లవారుజామున టిప్పర్ లారీ నాగినేనిపల్లి నుండి బీబీనగర్ వస్తుండగా మార్గమధ్యంలో కొండమడుగు చేరుకోగా, అదే సమయంలో నాగినేనిపల్లి నుండి బీబీనగర్ కు వస్తున్న ఇటుకు లారి టిప్పర్ వెనుక భాగంలో ఢీకొట్టడంతో ఇటుకలరీలో కూర్చున్న ఒడిస్సా రాష్ట్రానికి చెందిన బాలేం (40), హరిలాల్ ఇద్దరికీ కాలు విరిగాయి. చికిత్స నిమిత్తం 108 లో ఎయిమ్స్ ఆస్పత్రి తీసుకెళ్లగా మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు. గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బాలేం మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. సకాలంలో స్పందించిన 108 సిబ్బంది పైలెట్ రాఘవేంద్ర, చిన్న కుమార్, ఈ ఎం టి మహేష్, రవికుమార్ లను గ్రామస్తులు అభినందించారు.

## బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై కాంగ్రెస్ సర్కార్ రాజకీయ వేధింపులు

### మాజీ జెడ్పీటిసి తరాల బలరామ్



**కట్టంగూర్, జనవరి 31, ప్రభాతవార్త,** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ పై కాంగ్రెస్ సర్కార్ అనుసరిస్తున్న అప్రజాస్వామిక, రాజకీయ కక్షసాధింపు చర్యలను నిరసిస్తూ నేడు మండల వ్యాప్తంగా భారీ ఆందోళనలు చేపట్టాలని కట్టంగూరు మాజీ జెడ్పీటిసి తరాల బలరామ్ బీఆర్ఎస్ పార్టీ నేతలు పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే కేసీఆర్ ని వేధిస్తోందని, రాజకీయ వేధింపుల్లో భాగంగా ఆయనను అవమానిస్తూ అమానుషంగా ప్రవర్తిస్తోందని మండిపడ్డారు. టెలిఫోన్ ట్యాపింగ్ పేరిట కట్టుకథలు సృష్టించి, ఇప్పుడు సిట్ విచారణ పేరుతో నోటీసులు జారీ చేయడం దుర్మార్గమైన మరియు నీచమైన వైఖరి అని బలరామ్ అభివర్ణించారు. నిరసన కార్యక్రమాల్లో భాగంగా మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో పార్టీ శ్రేణులు ప్రభుత్వ దిష్టిబొమ్మల దహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ప్రజలకు వివరించాలని బలరామ్ కోరారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**చౌటుప్పల్ జనవరి 31 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మండలం అరేగూడెం స్టేజి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన శనివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ఆరెగూడెం స్టేజ్ వద్ద జాతీయ రహదారిపై ఎలాంటి సిగ్నల్ ఇవ్వకుండా యూటర్న్ చేసుకుంటున్నా లారీని హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళుతున్న మోటార్ సైకిల్ లారీకి తగిలి మోటర్ సైకిల్ పై వెళ్తున్న కాజా పాయో ఉద్దీన్ (35) రోడ్డుపై పడిపోయాడు. దీంతో తీవ్రమైన గాయాల గురికాగా చికిత్స నిమిత్తం స్థానికులు 108 వాహనంలో చౌటుప్పల్ ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి డ్యూటీ డాక్టర్ వైద్య పరీక్షలు చేసిన తర్వాత అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు మృతుని తమ్ముడు కాజా పాహియొద్దీన్ ఫిర్యాదు మేరకు ఎస్ఐ నర్సిరెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### దైవదర్శనానికి వెళ్లి వస్తు అనంత లోకాలకు

## మరణంలోను వీడని స్నేహం



**భువనగిరి రూరల్ జనవరి 31 ప్రభాతవార్త :** మేడారం దైవదర్శనానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో భువనగిరి బైపాస్ నల్లగొండ రోడ్డు వద్ద ప్రమాదవశాత్తు బ్రిడ్జి పైనుండి పడి ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన శనివారం వేకువ జామున చోటు చేసుకుంది. పూర్తి వివరాల ప్రకారం పాలకుర్తి మండలం శాతాపురం గ్రామానికి చెందిన గన్న ఆనంద్, భత్తుల రాకేష్, భాను ప్రకాష్ లు ముగ్గురు స్నేహితులు మేడారం సమ్మక్క సారక్క జాతరకు వెళ్లి తిరుగు ప్రయాణంలో మోటార్ సైకిల్ పై హైదరాబాద్ కు వెళ్తూ ప్రమాదవశాత్తు భువనగిరి బైపాస్ వద్ద బ్రిడ్జి పైనుండి నల్లగొండ రోడ్డుపై పడి ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా, భాను ప్రకాష్ గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ తెలిపారు.

## అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం.

**మఠంపల్లి. జనవరి 31 ప్రభాతవార్త.** మండలంలోని బక్కమంతల గూడెం గ్రామంలో శుక్రవారం అగ్ని ప్రమాదం జరిగి సర్వం కోల్పోయిన గ్రామానికి చెందిన షేక్ ఖాసిం, కుటుంబ సభ్యులకు శనివారం బక్క మంతుల గూడెం గ్రామ సర్పంచ్ ఇరిగేల నరేందర్ రెడ్డి 10000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు అదేవిధంగా ఆరు నెలల పాటు వారు నివసించేందుకు ఉండే ఇంటికి అద్దె కూడా ఇస్తానని హామీ ఇచ్చారు అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి నిరాశ్రయులైన షేక్ కాసిం సాహెబ్ కుటుంబానికి సర్పంచ్ అండగా నిలబడడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు

# ఆరోపణలు అర్ధరహితం



**నడిగూడెం, జనవరి 31, ప్రభాతవార్త :**

కర్లరాజేష్ మరణంపై కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పై చేస్తున్న ఆరోపణలు అర్ధరహితం అని మండల టిఆర్ఎస్ సమన్వయ నాయకులు అనంతల ఆంజనేయులు అన్నారు. శనివారం మండల కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం పనిచేసిన మల్లయ్య క్లీన్ ఇమేజ్‌ను దెబ్బతీయడమే ధ్యేయంగా గ్రామ స్థాయి నేతలు నోరు పారేసుకోవడం హాస్యాస్పదం అని సీఎంఆర్ఎఫ్ నిధులలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్న వారు ప్రస్తుతం అధికారంలో ఉన్నది మీరే అన్న సంగతి మర్చిపోవద్దు అని దమ్ముంటే నిష్పక్షపాతంగా విచారణ జరిపించి నిజాలు తేల్చాలని తప్పుడు ఆరోపణలతో బురద చల్లడం ఆపండి అని అన్నారు. ఒక దళిత యువకుడి మరణాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నది కాంగ్రెస్ నాయకులే అని అన్నారు. రాజేష్ మరణానికి అసలు కారణం ఏమిటో, ఎవరి ఒత్తిళ్ల వల్ల అతను ఇబ్బంది పడ్డాడో నియోజకవర్గ ప్రజలకు బాగా తెలుసు అని అన్నారు. కోదాడ నియోజకవర్గంలో బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ అందాయి అని మల్లయ్య పై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని ఈ విధమైన చౌకబారు విమర్శలు చెరపలేవు అని అన్నారు. మల్లయ్య విజ్ఞత గురించి మాట్లాడే ముందు, అధికారంలోకి వచ్చి ప్రజలకు ఏం చేశారో చెప్పాలన్నారు. తప్పుడు ప్రచారాలు చేస్తే ప్రజలే బుద్ధి చెబుతారని. రాజేష్ మరణానికి బాధ్యులు ఎవరో కాలమే నిర్ణయిస్తుంది అని అంతవరకు ఈ శవ రాజకీయాలు కట్టిపెట్టండి.ఖిఖిఅని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దున్న సుధాకర్, బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి మేకల గంగరాజు, మండల నాయకులు బొల్లం శ్రీనివాస్, నలమాద నారాయణరావు, వల్లెపు శ్రీనివాస్, ఉద్యమ నాయకులు మహమ్మద్ రఫీ ,నడిగూడెం గ్రామ కార్యదర్శి కాసాని సతీష్ ,యూత్ నాయకులు మేకల వీరబాబు, అమర బోయిన సైదారావు ,పోలె బోయిన నాగరాజు, శ్రీరాముల శేషు, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా భూ సర్వే

**నడిగూడెం, జనవరి 31, ప్రభాతవార్త**

:తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూభారతి భూ రి సర్వే అవగాహన సదస్సు ను మండల పరిధిలోని కాగిత రామచంద్రపురం గ్రామంలో శనివారం ఏ డి ఎస్ ఎల్ ఆర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో సూర్యనారాయణ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సర్వే రెవెన్యూ డివిజన్ పరిధిలోని కాగితా రామచంద్రపురం, గొండ్రియల గ్రామాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. భూభారతి భూ సర్వే రే సర్వే ద్వారా గ్రామాన్ని మొదట సరిహద్దులు నిర్ణయిస్తారని , ఆ తర్వాత గ్రామ కంటాలు, ప్రభుత్వ భూములు, కాలువలు, రోడ్లు, ప్రభుత్వ స్థలాలు సరిహద్దులు నిర్ణయిస్తారని తెలిపారు. తదనంతరం రైతు భూమిని సర్వే చేసేటప్పుడు రైతు కు తప్పక తెలియజేస్తారని, సర్వే పకడ్బందీగా నిర్వహిస్తామని, సర్వే అనంతరం ప్రతి రైతుకు మ్యాపింగ్ చేసి ఒక భూధార్ నెంబర్ కేటాయిస్తారని అన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు టీజీ ఎంఎస్ సర్వే చేశారని తెలిపారు. ఈ సర్వే వల్ల రైతు కు ఎలాంటి ఇబ్బంది కలకదని తెలిపారు. ఈ సర్వే వల్ల గ్రామంలో ప్రభుత్వ స్థలాలు ఎక్కడ ఉన్నాయో ప్రజలందరికీ తెలుస్తాయని సూచించారు. ఈ సర్వే అనేది ఒకటి రెండు



రోజులు జరిగేది కాదని కనీసం 20 రోజుల సమయం పడుతుందని, కనుక రైతులకు ఎలాంటి అపోహాలు ఉన్న తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు అని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చక్రాల ఉమా పిచ్చయ్య, ఆర్ ఐ మల్సూర్, గోపాలకృష్ణ, సర్వేయర్ సరిత జిపిఓలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సీఎం కప్ మండల స్థాయి క్రీడలు ప్రారంభం

**మునగాల, జనవరి 31, ప్రభాతవార్త**

: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శనివారం సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను స్థానిక తహసిల్దార్ సరిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల దశలో నిర్వహించే క్రీడా పోటీల్లో పాల్గొనడం ద్వారా ప్రతి ఒక్కరిలో క్రీడా స్ఫూర్తి వెల్లి విరుస్తుందన్నారు.క్రీడల్లో గెలుపు ఓటములను క్రీడాకారులు సమానంగా స్వీకరించాలని తెలిపారు. క్రీడలుమానసిక ఉల్లాసానికి కూడా ఎంతగానో



ఉపయోగపడతాయన్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం లోఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఎంఈఓ వెంకటేశ్వర్లు, ఎంపీఓ నరేష్, సర్పంచులు నల్లపాటి ప్రమీల, కొలిశెట్టి రాంబాయమ్మ, వేమూరి సత్యనారాయణ, సుంకరి పిచ్చయ్య, చల్లా గురవయ్య, అమరబోయిన మట్టయ్య మునగాల పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, పలువురు ఉపాధ్యాయులు, పీఈటీలు క్రీడాకారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్తయిన నామినేషన్ల పరిశీలన....

**... కోదాడ, జనవరి 31, ప్రభాతవార్త:**

కోదాడ మున్సిపల్ పరిధిలోని 35 వార్డులకు సంబంధించి దాఖలు అయిన నామినేషన్ పత్రాల పరిశీలన పూర్తి అయినట్లు మున్సిపల్ కమిషనర్, ఎన్నికల అధికారి రమాదేవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 35 వార్డులకు గాను 333 నామినేషన్లు దాఖలు కాగా పరిశీలనలో ఏ ఒక్క నామినేషన్ తిరస్కరణకు గురి కాలేదని ఆమె తెలిపారు. అన్ని వార్డుల నామినేషన్లు ఆమోదయోగ్యంగా పరిగణించబడినట్లు తెలిపారు.

## మృతుని కుటుంబానికి రూ 25 వేల ఆర్థిక సహాయం

**మునగాల ,జనవరి 31, ప్రభాతవార్త**

:మునగాల మండల కేంద్రానికి చెందిన శ్రీరాముల సూరయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో భార్య సునీత కు రూ 25 వేల ఆర్థిక సహాయాన్ని ఉపాధి సిబ్బంది అందించారు. గ్రామానికి చెందిన శ్రీరాముల సునీత ఆర్థికంగా వెనకబడి ఉండటంతో ఆమె తోటి కలిసి పనిచేసే మ్యాట్లు ఉపాధి హామీ సిబ్బంది ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ నారగాని కృష్ణవేణి, మ్యాట్లు దేవరం సావిత్రమ్మ, సరిత,పద్మ, గురువయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలపై వాహనదారులకు అవగాహన

**అనంతగిరి జనవరి 31 ప్రభాత వార్త:**



మండల కేంద్రంలో సూర్యాపేట జిల్లా పోలీసులు నిర్వహిస్తున్న రోడ్డు భద్రత మహా ఉద్యమం కార్యక్రమంలో భాగంగా అనంతగిరి పోలీసులు వాన దారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై నవీన్ కుమార్ మాట్లాడుతూ వాహనదారులకు రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే గోల్డెన్ అవర్ సమయంలో ప్రమాదం జరిగిన వారికి స్వచ్ఛందంగా ప్రజలు సహాయపడితే 25000 రూపాయలు ప్రభుత్వం పారితోషికం అందజేస్తుందని తెలిపారు.ప్రమాదంలో గాయపడిన వారికి సహాయపడితే కేసులు నమోదైతాయని అపోహాలు వదిలివేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి బాటసారులు సహాయపడి ప్రాణాలు కాపాడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై లింగా రెడ్డి,సిబ్బంది,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.




## అంగన్వాడి కేంద్రాల్లో సరుకులు సక్రమంగా అందజేయాలి



**అనంతగిరి జనవరి 31 ప్రభాత వార్త:**

అంగన్వాడీ కేంద్రాల్లోని ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసిన సరకులను సక్రమంగా అందజేయాలని మండల ఐసీడీఎస్ సూపర్వైజర్ రజిని ఆదేశించారు. శనివారం మండల పరిధిలోని గొండ్రియల గ్రామంలో అంగన్వాడీ టీచర్లకు సెక్టార్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగనవాడీ కేంద్రాల్లో పిల్లలకు అర్థమయ్యే రీతిలో మంచి విద్యను అందించాలన్నారు. ఏడు నెలల నుంచి మూడు సంవత్సరాలలోపు పిల్లలకు ఎఫ్ఆర్ఎస్ ద్వారా సరుకులు ఇచ్చి ఫేస్ క్యాచర్ చేయాలని అన్నారు. మూడు నుంచి ఆరేళ్లలోపు పిల్లలకు పీపీ1,పీపీ2 పుస్తకాలు ఉపయోగించాలన్నారు. అంగన్వాడీ టీచర్లు అంతా సేవాభావంతో పనిచేయాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాల పరిసరాలు పరిశుభ్రంగాఉంచాలని, ఈ విషయంలో కార్యకర్తలు ప్రధాన పాత్ర వహించాలని సూచించారు. అంగనవాడీ కేంద్రాలను ఆదర్శవంతంగా ఉండాల ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**మునగాల ,జనవరి 31, ప్రభాతవార్త :**

మునగాల మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన హమాలి మేస్త్రి వేట మల్లయ్య ఇటీవల మృతి చెందడంతో భార్య సుభద్ర కు రూ పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గ్రామంలో తమ వంతుగా సహకారం అందించేందుకు ముందుకు వచ్చినట్లు తెలిపారు. బాధలో ఉన్న ప్రతి ఒక్కరికి సహాయం అందించడంలో ప్రతి ఒక్కరూ ముందుండాలని అన్నారు. మల్లయ్య యూనియన్ మేస్త్రి గా ఉండి తోటి కూలీల సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే వారన్నారు. ఈ కార్యక్రమం లో సిరికొండ గిరి , వీరయ్య, సైదులు, నాగేశ్వరరావు, చందు, వెంకన్న, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## చెస్ పోటీలో ఎంపికైన వేద శ్రీ

**మునగాల, జనవరి 31, ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఆవరణంలో శనివారం నిర్వహించిన మండల స్థాయి సీఎం కప్ మునగాల కు చెందిన బంగారపు వేద శ్రీ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వేదశ్రీ ని ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు షీల్డ్ అందించి అభినందించారు. ట్రినిటీ స్కూల్ పాఠశాల నుంచి అండర్ 15 చెస్ బాలికల విభాగంలో నియోజకవర్గం స్థాయికి ఎంపికైన వేదశ్రీ ని ట్రినిటీ స్కూల్ ప్రిన్సిపాల్ జాకప్ రాజు, కరస్పాండెంట్ వనజ తెలిపారు. అనంతరం ఉపాధ్యాయ బృందం ఆమె ను అభినందించారు.

## కేటీఆర్ సమక్షంలో టిఆర్ఎస్ లో చేరిన రిక్కల ఇంద్రసేనారెడ్డి

**పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన కేటీఆర్**

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 31:**

బీజేపీ రాష్ట్ర నాయకులు రిక్కల ఇంద్రసేనారెడ్డి తమ అనుచరులతో శనివారం ఎర్రవల్లిలోని మాజీ సీఎం నివాసంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇంద్రసేనారెడ్డికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతో పాటు సోదరుడు రిక్కల మధుసూదన్ రెడ్డి, మధారి గూడెం గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. గత అసెంబ్లీ ఎన్నికల తరువాత బీజేపీ పార్టీకి దూరంగా ఉంటున్న ఇంద్రసేనారెడ్డి మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బీజేపీని వీడి బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ కోసం పని చేస్తానని



తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, పార్టీ పరిశీలకులు తిప్పన విజయసింహారెడ్డి, గుజ్జా యుగేందర్ రావు, మాజీ ఆప్కాబ్ చైర్మన్ ఎడవల్లి విజయేందర్ రెడ్డి, హజారి గూడెం సర్పంచ్ కూన్ రెడ్డి భాస్కర్ రెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ ఎక్కలూరి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ సలహాదారుడు చెన్ను సుందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి టిఆర్ఎస్ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ వర్ర వెంకట్ రెడ్డి, రావుల నాగరాజు, జలీల్, ఎడవల్లి నాగరాజు, పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## మహిళలు కోలాటం నేర్చుకోవడం అభినందనీయం

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 31:**

మహిళలు కోలాటం నేర్చుకొని ప్రదర్శించడం అభినందనీయమని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. అనుముల మండలం చింతగూడెం గ్రామంలో శుక్రవారం రాత్రి మహిళా కోలాటాల ప్రదర్శన వీక్షి ంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు సంప్రదాయ బద్ధంగా కోలాటాలు నేర్చుకొని నైపుణ్యతతో టీటీడీ లాంటి చోట కూడా ప్రదర్శించే విధంగా నేర్చుకోవాలి అన్నారు. వారిని ప్రోత్సహిస్తూ వారి గ్రూపుకు 25వేల రూపాయల విరాళం ప్రకటించి అందజేశారు. అనంతరం నూతన సర్పంచ్ తగుళ్ల అంజయ్య, కోలాట బృందం బుసిరెడ్డి పాండురంగారెడ్డిని శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ తగుళ్ళ అంజయ్య, మాజీ సర్పంచ్ కురాకుల రాములు యాదవ్, వార్డు మెంబర్లు 3వ వార్డు కురాకుల రామ్ లింగయ్య, యాదవ్, 4వ వార్డు



కురాకుల వెంకటేశ్వర్లు యాదవ్, 2వ వార్డు కురాకుల రమేష్ యాదవ్, 1వ వార్డు కురాకుల పార్వతమ్మ యాదవ్, 6వ వార్డు కురాకుల పాపమ్మ యాదవ్, మేకల శివ కుమార్ యాదవ్, పల్లెబోయిన ఈదయ్య యాదవ్, కురాకుల వెంకటయ్య యాదవ్, కురాకుల సైదయ్య యాదవ్, భజన బృందం మండలి అధ్యక్షురాలు కురాకుల వెంకట రమణ, పల్లెబోయిన సైదమ్మ, భజన పంతులు నవీన్, బుసిరెడ్డి మట్టారెడ్డి, ఐతగోని పరమేష్ గౌడ్, కోడుమూరు వెంకటరెడ్డి, షేక్ ముస్తాఫ, అలుగుబెల్లి ఆదిరెడ్డి, చామల మధుసూదన్ రెడ్డ, చింతగూడెం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**త్రిపురారం జనవరి 31 ప్రభాతవార్త**



తప్పుడు సాంకేతికతను వినియోగించుకొని బ్యాంకు ఖాతాదారులు మోసం చేసేందుకు సైబర్ నేరా లకు పాల్పడే వారి పట్ల ప్రభుత్వంగా ఉండాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ స్వామి నాయక్ అన్నారు. స్థానిక తెలంగాణ గ్రామీణ బ్యాంక్ శాఖ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని బాబాసాయిపేట గ్రామంలో నిర్వహించిన కళాజాత కార్యక్రమంలో బ్యాంకు సేవలపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరూ పొదుపులు చేయాలని, అదే విధంగా పీఎం ఎస్బిఐ, పిఎం జిబి వై తదితర బీమా పథకాలలో చేరి వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మిర్యాలగూడ సి ఎఫ్ ఎల్ సైదులు మాట్లాడుతూ కేవైసీ, బీమా పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాజాత బృంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంలో కృషి సఖీల పాత్ర కీలకం



**త్రిపురారం, జనవరి 31. ప్రభాతవార్త:.**

ప్రకృతి వ్యవసాయంలో కృషి సఖీల పాత్ర కీలకమని జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్ అన్నారు. కంప సాగర్ కృషి విజ్ఞాన కేంద్రంలో గత ఐదు రోజులుగా ప్రకృతి వ్యవసాయ ప్రాధాన్యత పై నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం చివరి రోజు శనివారం ఆయన పాల్గొని మాట్లాడుతూ జిల్లా వ్యవసాయ శా!!ఖ కృషి విజ్ఞాన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ విధివిధానాలు, అందులో ప్రకృతి సఖీల పాత్ర, నేల సంరక్షణ, ఉపకరణాల తయారీ, విత్తనాల సంరక్షణ, సమగ్రత, సమ్మిళిత వ్యవసాయం తదితర పాలు అంశాలపై అంజశ్రీ వ్యవసాయ క్షేత్రంలో రైతులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల సమన్వయకర్త డాక్టర్ కే.చంద్రశేఖర్, శాస్త్రవేత్తలు రాములమ్మ, టీ.హిమబిందు, వ్యవసాయాధికారులు సంగీత శ్రీనివాస్, వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కడుపునొప్పితో బాధ.. ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**బీబీనగర్, జనవరి 31 ప్రభాతవార్త**

:మండలంలోని రావిపహాడ్ గ్రామానికి చెందిన మైలారం శంకరయ్య (42) కడుపునొప్పితో బాధపడుతూ ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శంకరయ్య ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత కొద్ది రోజులుగా తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతున్నాడు. శుక్రవారం రాత్రి సుమారు 9.30 గంటల సమయంలో బయటకు వెళ్తున్నానని చెప్పి వెళ్లిన శంకరయ్య తిరిగి ఇంటికి రాలేదు.ఆందోళన చెందిన భార్య మైలారం నవనీత బయటకు వెళ్లి చూడగా, ఇంటి వరండాలో పైకప్పుకు చున్నీతో ఉరి వేసుకుని కనిపించాడు. వెంటనే అతడిని కిందకు దించి ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు.ఈ ఘటనపై కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సిఐ ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

## నందికొండ మున్సిపల్ ఎన్నికలపై పోలీసుల అవగాహన సదస్సు

**ప్రవర్తనా నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవుసిఐ శ్రీనునాయక్**

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త జనవరి 31**





నందికొండ మున్సిపాలిటీలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలను ఉద్దేశించి శనివారం స్థానిక సీఐ శ్రీను నాయక్, ఎస్ఐ ముత్తయ్య ఆధ్వర్యంలో 6వ వార్డు సభ్యులు, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎన్నికల సమయంలో డబ్బు, మద్యం పంపిణీ, బెదిరింపులు, అనుచిత ప్రచారం వంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అలాగే ప్రచార సమయంలో శాంతిభద్రతలకు భంగం కలగకుండా సహకరించాలని, సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా జరగాలంటే అభ్యర్థులు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని వారు కోరారు... ఈ కార్యక్రమంలో చిన్ని. చెరుకుపల్లి వాసు. నిర్మల జానీ. చంద్రమోళి. ఆదాసు విక్రం. సతీష్.. చందులాల్. తులసి స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలి




**గుర్రంపోడు, జనవరి 31, ప్రభాతవార్త :**

విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలకు చేరాలని తెలంగాణ మైనార్టీ గురుకులాల అసిస్టెంట్ సెక్రటరీ ఎంఏ ఖయ్యూం అన్నారు. గుర్రంపోడు మండలంలోని పిట్టలగూడెం గ్రామంలో గల మైనార్టీ బాలుర గురుకుల కళాశాలలో శనివారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ మైనార్టీ గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు అన్ని సౌకర్యాలు ఉచితంగా కల్పించబడుతున్నాయన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆర్ఎల్ సీ గంధ్ర శ్రీకాంత్, అకాడమిక్ కోఆర్డినేటర్ సురేష్, విజిలెన్స్ అధికారులు ప్రభు, హమీద్, కళాశాల ప్రిన్సిపల్ మహమ్మద్ ఫారూక్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శివ స్వాములకు అన్నప్రసాదం.

ఆత్మకూర్ ఎం జనవరి 31 ప్రభాతవార్త . ఆత్మకూరు ఎం మండల కేంద్రంలో శ్రీ రామలింగేశ్వర ఆలయంలో శుభ భక్తులకు భక్తులు అన్న ప్రసాదం చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ ధనలక్ష్మి ్మ పురుషోత్తం గురుస్వామి అయోధ్య నరసింహ సోమేశ్ నర్సిరెడ్డి శ్రీశైలం ఎలగందుల విజయ్ ఉపేందర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు



## ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహరించాలి ...సిఐ ఆదిరెడ్డి



చండూరు, జనవరి 31, ప్రభాతవార్త:

ఫిబ్రవరి 11న జరిగే మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా వాతావరణంలో జరిగేలా ప్రజలు సహకరించాలని సిఐ ఆదిరెడ్డి ప్రజలను కోరారు. చండూరు మున్సిపాలిటీలోని హనుమాన్ నగర్ కాలనీలో శనివారం సిఐ ఆదిరెడ్డి, ఎస్ఐ శివకుమార్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఎన్నికల నిబంధనలను పాటించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకుంటూ ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా సహకరించాని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దని ప్రజలకు సూచించారు. నిబంధనలు అతిక్రమించినా, అల్లర్లు సృష్టించినా ఎంతటివారినైనా ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు, నాయకులు సజావుగా ఎన్నికల నిర్వహణ జరిగేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## వరి పైర్లకు పండాకు తెగులు



నడిగూడెం, జనవరి 31, ప్రభాతవార్త

:నాగార్జునసాగర్ ఎడమ ప్రధాన కాలువకు అనుబంధం గా ఉన్న మేజర్ కాలువ కింద, బోర్లు బావులు కింద సాగు చేసిన యాసంగి వరి పొలాలు, వాతావరణంలో మార్పుల వల్ల పండాకు తెగులు సోకడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎన్ని రకాల మందులు స్ప్రే చేసిన నియంత్రణ కావడంలేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పండాకు తెగులు సోకిన వరి పొలాలను పరిశీలించి రైతులకు సలహాలు సూచనలు ఇవ్వాలని రైతులు ,రైతు సంఘం నాయకులు కోరుతున్నారు.

## దోమల నివారణ మందు పిచికారి



నడిగూడెం, జనవరి 31, ప్రభాతవార్త,:

గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాస్ గ్రామంలో శనివారం దోమల నివారణ మందు స్ప్రే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, దోమల వల్ల కలిగే వ్యాధులను నివారించేందుకు ముందస్తు జాగ్రత్తలు అత్యంత అవసరమని తెలిపారు. ప్రజలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే వారి జీవనం సవ్యంగా సాగుతుందని, ఆరోగ్యవంతమైన సమాజమే గ్రామ అభివృద్ధికి పునాది అవుతుందని పేర్కొన్నారు. గ్రామంలో పరిశుభ్రత, దోమల నివారణ వంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని అన్నారు.

## క్రికెట్ టీంను అభినందించిన సర్పంచ్



కొండమల్లేపల్లి, జనవరి 31, ప్రభాతవార్త:

చెన్నారం గ్రామంలో శ్రీ చెన్నకేశవ స్వామి జాతర సందర్భంగా నిర్వహించిన ఉమ్మడి చెన్నారం గ్రామ పంచాయతీల క్రికెట్ టోర్నమెంట్‌లో మొదటి బహుమతిని సాధించిన పన్నితండా (గుర్రపుతండ గ్రామపంచాయతీ)కి చెందిన క్రికెట్ జట్టును సర్పంచ్ రమావత్ సేవా నాయక్ అభినందించారు. ముందు ముందు క్రీడా నైపుణ్యాలను మెరుగుపరుచుకొని రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులను అన్ని విధాలుగా అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామావత్ వినోద్ నాయక్, రాకేష్, నరేష్, నవీన్, పరమేష్, దేవా, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



చింతపల్లి, జనవరి 31. ప్రభాతవార్త:

మండల పరిధిలోని మాల్ పట్టణ కేంద్రంలో బ్లూమ్ చిల్డ్రన్స్ పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తరగతి గదుల్లో తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. విద్యా బోధన చేయడంలో ఉపాధ్యాయులు ఎంత కష్టపడుతున్నారో ఈరోజు తెలుసుకున్నామని, గురువుల మాటలు వింటే లక్ష్యాన్ని అందుకోవచ్చని పలువురు విద్యార్థులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మహమ్మద్ మన్సూర్ ఖాన్. ఉపాధ్యాయులు సుధాకర్. శేఖర్. శ్రేయ . చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధికారుల అదేశాలమేరకే నోటీసులు ఎమ్మార్వో విజయలక్ష్మి



చింతపల్లి, జనవరి 31, ప్రభాతవార్త:

జిల్లా అధికారుల ఆదేశాలమేరకే నసర్లపల్లి గ్రామస్తులకు నోటీసులు జారీ చేసినట్లు ఎమ్మార్వో విజయలక్ష్మి తెలిపారు. నసర్లపల్లి గ్రామానికి చెందిన పూన్‌రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి భూ వివాదంపై శనివారం వార్త పత్రికలో "అభం శుభం ఎరుగని బలహీనలకు అక్రమ నోటీసులు" అనే కథనానికి ఎమ్మార్వో స్పందిస్తూ వివరాలు వెల్లడించారు. నసర్లపల్లి గ్రామానికి చెందిన పూన్‌రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డికి సంబంధించిన సర్వే నంబర్ 8లో 7 ఎకరాల 21 గుంటల భూమిని నాటి టిడిపి ప్రభుత్వానికి విక్రయం చేసినట్లు గ్రామస్తులు తెలిపినట్లు చెప్పారు. అదే సర్వే నంబర్‌లో ఇంకా తనకి రావాల్సిన 21 గుంటల మిగులు భూమి ఉందని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిలో పలుమార్లు పిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆ ఫిర్యాదులో 14 మంది మాత్రమే తన భూమిని ఆక్రమించుకున్నట్లు పిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ సమస్యపై విచారణ చేపట్టి రిపోర్టు అందించాలని కలెక్టర్‌తోపాటు ఆర్డీవో కార్యాలయం నుండి ఆదేశాలు వచ్చినట్లు ఎమ్మార్వో విజయలక్ష్మి తెలిపారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకే 14 మందికి నోటీసులు జారీ చేశామన్నారు. ఇరువర్గాల వాళ్ళు భూమికి సంబంధించి పత్రాలు జనవరి 31న కార్యాలయానికి సమర్పించాలని కోరగా దీంతో ఆనోటీసులు తీసుకున్న బాధితులు భూమికి సంబంధించి ఆధారాలు తీసుకుని రెవెన్యూ కార్యాలయానికి వెళ్లగా పిర్యాదు దారుడు విష్ణువర్ధన్‌రెడ్డి హాజరు కాకపోవడంతో చేసేది ఏమిలేక గ్రామస్తులు వెనుదిరిగారు.




## జిల్లా పరిషత్ సీఈవో ఆకస్మిక తనిఖీ



చండూరు. జనవరి 31, ప్రభాతవార్త:

జిల్లా పరిషత్ సీఈఓ బి. శ్రీనివాసరావు శనివారం చండూరు మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలో వివిధ రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా మునుగోడురోడ్డులో ఎస్ఎస్ టీమును సందర్శించి వాహనాల తనిఖీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరి పాల్గొన్నారు.

## కలిసికట్టుగా అభివృద్ధి చేసుకోవాలి



చింతపల్లి, జనవరి 31, ప్రభాతవార్త:

గ్రామాల్లో ప్రజలు ఐక్యతతో ఉంటే ఏదైనా సాధించవచ్చని హరిజనపురం గ్రామ సర్పంచ్ తంగేళ్ల రామకృష్ణ అన్నారు. శనివారం మండల పరిధిలోని హరిజనపురం గ్రామంలో ఆయన అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించి, గ్రామ అభివృద్ధి పనులపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామకృష్ణ మాట్లాడుత గ్రామాల్లోని ప్రతి ఒక్కరూ సమానమేనని, పార్టీలకతీతంగా పనిచేసి గ్రామాన్ని సర్వతోముఖాభివృద్ధి సాధించాల్సిన బాధ్యత పాలకవర్గంపై ఉందన్నారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, ప్రజల మధ్యలో ఉండి ప్రజా సమస్యలను పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. గ్రామ అభివృద్ధే ప్రధానలక్ష్యంగా అందరిని కలుపుకుని హరిజనపురం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతామని తెలిపారు. అంచెలంచలుగా గ్రామ సమస్యలను పరిష్కరిస్తామని వారు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమపథకాలు గడపగడపకు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కంబాలపల్లి లక్ష్మయ్య, ఏపిఓ శౌరిరెడ్డి, టెక్నీకల్ అసిస్టెంట్ రాజు, సినియర్ మెట్ వెంకట్ రత్నం, వార్డ్ మెంబర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నేడే స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవం (తలంబ్రాలు)

## భక్తులతో కిటకిటలాడుతున్న హరిహర క్షేత్రం వైభవంగా బ్రహ్మోత్సవాలు

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 31**

హరిహరులు ఒకేచోట కొలువై ఉండి భక్తులు కోరిన కోరికలు తీరుస్తూ హరి హర క్షేత్రం గా ప్రసిద్ధిగాంచిన నల్లగొండ జిల్లా నార్కట్పల్లి మండలం గోపలాయపల్లి శ్రీ శ్రీ వారిజాల వేణు గోపాలస్వామి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్స వాలలో భాగంగా నేడు రుక్మిణి సత్యభామ సమేత శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి తిరు కళ్యాణ మహోత్సవము వేద మంత్రోచ్ఛ రణల మధ్య నిర్వహించనున్నారు. క్షేత్ర ప్రాశస్తం అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు, ఆర్తత్రాన పరాయణుడు, అవతార పురుషుడు, లోక కళ్యాణ కారకుడు అయిన శ్రీహరి భక్తుల కోరికలు తీర్చే స్వామి గోపికాలోలుడై గోపలాయపల్లిలో కొండమీద అనంత శేషశాయి నీడలో పాంచ జన్య ఆకార ధ్వనితో వేణుగాణ లోలుడై శ్రీవారిజాల వృక్షము క్రింద అవతరించిన ఎంతో పురాతనమైన ఈ క్షేత్రంలో సుమారు 1800 సంవత్సరాల క్రితం రెండవ శాలివాహన శకం నుండి అవతరించి యున్నారు. నారద మునులు, మహర్షులు, దేవతలు మాయా రూపంలో స్వామిని మూలస్వామి కొండపై సేవించు చున్నారని ఐతిహ్యం. మానవులకు తమ దివ్య మంగళ రూపంలో దర్శనం ఇస్తున్నారు. కలిమాయలో పడి బాధలు పడుతున్న భక్తులందరికీ తన దక్షిణ హస్తములో నెలకొన్న షోడశబుజ పరాక్రమముతో అనంత కోటి జ్వాలా వరణ ప్రకాశంతో విరాజిల్లుతున్న సుదర్శన భగవానుని ద్వారా మన





కోరికలను నెరవేర్చు చున్నారు. ఇంతటి ప్రాశస్తం గల ఈ క్షేత్రంలో భక్తుల మేలు కోసం ప్రతి మాసం స్వామి జన్మ నక్షత్రం రోహిణి రోజు సుదర్శన హోమం, ప్రతి పౌర్ణమి రోజు కళ్యాణము ఈ క్షేత్రం యొక్క విశిష్టత. క్షేత్రం పై కొలువై ఉన్నటువంటి శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో స్వామి నక్షత్రమైనటు వంటి ఆరుద్ర రోజున విశేష పంచామృత అభిషేకములు, అన్నాభిషేకం నిర్వహిస్తున్నారు. కొండపై ఏర్పాటు చేసిన వేద పాఠశాలలో నిత్యం వేదమంత్రో చరణలతో క్షేత్రమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకొని, మానసిక ప్రశాంతతను కలిగించేటు వంటి ఆహ్లాదకరమైనటువంటి వాతావరణం ఉంటుంది. బ్రహ్మోత్స వాలలో భాగంగా ఈనెల 29న ప్రారంభమైన బ్రహ్మోత్స వాలలో భాగంగా ప్రతిరోజు అధ్యయనం, పరమ పదోత్సవం, విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, తోళక్కం, ప్రబంధ పారాయణం ,తీర్థ గోష్టి నిర్వహించారు. శనివారం ఉదయం అంకు రార్పణ, హోమము, మధ్యాహ్నం ధ్వజారోహణ, గరుడ ముద్ద, సాయంకాలం హోమము, భేరీ పూజ, దేవత ఆహ్వానము, బలిహరణ కార్య క్రమాలు నిర్వహించారు. ప్రదోష కాలంలో విశేష కైంకర్యములు నిర్వహించారు.



ఉత్సవాలలో నేడు బ్రహ్మోత్సవాలలో భాగంగా అతి ముఖ్యమైన ఘట్టం స్వామివారి తిరు కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఉదయం హోమము, బలిహరణము, స్వామి వారి ఎదుర్కోళ్ళు, 10:30కు శ్రీ స్వామి వారి తిరు కళ్యాణోత్సవము నిర్వహించబడును. యజ్ఞాచార్యులు ప్రతాపురం మత్స్యగిరి స్వామి చేతుల మీదుగా బ్రహ్మోత్సవ కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహింప బడుతున్నందున భక్తులందరూ సకుటుంబముగా విచ్చేసి ఉత్సవ కార్యక్రమాలను తిలకించి, తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి రాజేశ్వరి దేవి దంపతులు, కార్యనిర్వహణాధి కారి చిట్టెడి వెంకటరెడ్డి కోరారు.




# ఆక్స్ఫర్డ్ స్కూల్‌లో స్వపరిపాలన దినోత్సవం

**చిట్యాల, జనవరి 31, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ లోని ఆక్స్ఫర్డ్ పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులుగా వివిధ హోదాల్లో ఉండే అధికారులు ప్రజాప్రతినిధులుగా వేషధారణ గావించారు. పాఠ్యాంశాల బోధనలో ఉండే కష్ట, సుఖాలను వారు స్వయంగా తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపల్ పెద్ది నరేందర్ జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది నమ్ముల ఆనందకుమార్, పెద్ది పద్మ, షేక్ షమీం, ధనలక్ష్మి, రమాదేవి, మాధవి, జుబేదా, జ్యోతి, మోనిక, ఆసియా, స్వప్న, లింగస్వామి, స్వాతి, గణేష్, సంతోషా, కీర్తి తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

## లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ రేపాల మదన్ మోహన్

**కట్టంగూర్, జనవరి 31, ప్రభాతవార్త,** సామాజిక సేవలో లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ చేపడుతున్న కార్యక్రమాలు ఎంతో అభినంద నీయమని, నూతనంగా ఏర్పడిన క్లబ్ అనతికాలములోనే మంచి గుర్తింపును పొందిందని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ రేపాల మదన్ మోహన్ ప్రశంసించారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలో శ్రీ బాలాజీ బైక్ మెకానిక్ వర్క్స్ సిల్వర్ జూబ్లీ సందర్భంగా కల్లూరి వెంకటేశ్వర్లు సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ సేవ చేయడంలో లయన్స్ క్లబ్ సభ్యులు ముందంజలో ఉండాలని సూచించారు. దేశంలో రోజు రోజుకి పెరుగుతున్న క్యాన్సర్ పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని, గ్రామాల్లో వారికి అవగాహన సదస్సులను, క్యాంపులను ఏర్పాటు చేయాల్సిందిగా సూచించారు. ఈ సందర్భంగా వృద్ధులకు సిల్వర్ జూబ్లీ సందర్భంగా కల్లూరు వెంకటేశ్వర్లు సమకూర్చిన దుప్పట్లను







రేపాల మదన్ మోహన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అదేవిధంగా వందమం దికి ఉచితంగా బీపీ, షుగర్ తదితర పరీక్షల నిర్వహించారు. అనంతరం దాదాపు 200 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ రేపాల చేతుల మీదుగా కల్లూరు వెంకటేశ్వర్లు సంధ్య దంపతులను అభినందించి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బైక్ మెకానిక్ వర్క్స్ రాష్ట్ర అధ్యక్షుడు తోడేటి బాబు, జోన్ చైర్మన్ బుడిగె శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ కోఆర్డినేటర్ ఎర్ర శంబు లింగారెడ్డి, డిసి డెంకెల సత్యనారాయణ, అంజిరెడ్డి, లయన్స్ క్లబ్ కట్టంగూర్ కింగ్స్ అధ్యక్షులు చిక్కు శేఖర్, ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివ ప్రసాద్, కోశాధికారి పోగుల రాములు గౌడ్, ఉపాధ్యక్షులు రెడ్డిపల్లి సాగర్, కల్లూరి వెంకటేశ్వర్లు, బసవోజు వినోద్ కుమార్, క్లబ్ సభ్యులు ఆకవరపు బ్రహ్మాచారి, బొడ్డుపల్లి వెంకన్న, గోషిక ఉమాపతి, శ్రీపాద రామకృష్ణ, కడారి మల్లికార్జున్, రాపోలు వెంకటేశ్వర్లు, ఐతగోని లక్ష్మీనారాయణ, హరీష్, బొల్లోజు వెంకటాచారి, పున్న సుందర్, జిల్లా ఉపేందర్, పసునూరి సైదులు, వైద్య సిబ్బంది శివప్రసాద్, గోశిక వరలక్ష్మి, చౌగోని ధనలక్ష్మి, అబ్బగోని సంతోష, అంతటి పద్మావతి, చౌగోని సంధ్య, కుటుంబ సభ్యులు కల్లూరి సాత్విక, రుత్విక, అఖిలేశ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాల మున్సిపల్ బరిలో 73 మంది అభ్యర్థులు

**చిట్యాల, జనవరి 31, ప్రభాతవార్త**

చిట్యాల మున్సిపాలిటీలో 12 వార్డులకు గాను 73 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. నామినేషన్లకు ఉపసంహరణ ఫిబ్రవరి 3 వరకు ఉన్నది, అప్పటివరకు ప్రధాన పార్టీల అభ్యర్థులు ఉపసంహరించుకుంటారా లేదా ఫ్రెండ్లీ పోటీలో ఉంటారా అనేది ఫిబ్రవరి 3న తేలనున్నది. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ నుండి 21 మంది, బిఆర్ఎస్ పార్టీ నుండి 21 మంది, బిజెపి నుండి 14 మంది పోటీలో ఉండగా, బీఎస్పీ నుండి ముగ్గురు, సిపిఎం నుండి ఇద్దరు, ఇతరులు 12 మంది పోటీలో ఉన్నారు.

# పథకాల అమలులో రైతులు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

**డిండి, జనవరి 31, ప్రభాతవార్త,** ప్రభుత్వ పథకాల అమలులో భాగంగా రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారిని రెహానా తెలిపారు. ఈమేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ ఫార్మర్ రిజిస్ట్రీ ద్వారా రైతులకు ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, డీబీటీ లాభాలు (నేరుగా రైతు ఖాతాలో జమ అవుతాయని, పిఎం కిసాన్ తదితర పథకాలు పొందేందుకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి అన్నారు. రిజిస్ట్రేషన్ కొరకు రైతులు తమ ఆధార్ కార్డు, ఆధార్ లింక్డ్ మొబైల్ నెంబర్, తీసుకొని సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని గానీ, మీ సేవ కేంద్రాన్ని గానీ సంప్రదించాలని సూచించారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు

## పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల, జనవరి 31, ప్రభాతవార్త** మున్సిపాలిటి పరిధిలోని 6 వ వార్డుకు చెందిన చిర్రబోయిన రమేష్, భగవాన్ దాస్, యల్లయ్య, జక్కల నర్సింహ, చిర్రబోయిన నర్సింహ, అంజయ్య, మెండే నర్సింహ, లింగస్వామి లు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. అంతకు ముందు పార్టీ అభ్యర్థుల విజయం కోసం పలు వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పందిరి శ్రీనివాసులు, కనకదుర్గ దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, గుండెబోయిన సైదులు తదితరులు ఉన్నారు.



# లింగయ్యకు నివాళులర్పించిన నాయకులు

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 31** మండలంలోని బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి చెందిన శిరసన వాడ పెద్ద లింగయ్య శనివారం అనారోగ్యంతో అకాల మరణం చెందారు. నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య, చిరుమర్తి యాదయ్య, గ్రామ మాజీ సర్పంచ్ యానాల మాధవి అశోక్ రెడ్డి,ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో బి ఆర్ ఎస్ నాయకులు బొడిగె సైదులు, బోల్గురి శివ, జయశంకర్, చిరుమర్తి అంజి, చింటూ,నరేందర్,బాలు తదితరులున్నారు.



# గ్రంథాలయ ఉద్యమంలో జరపాల్సిన ఆవశ్యకత నేటి సమాజానికి అవసరం

**రామన్నపేట, జనవరి 31 ప్రభాతవార్త**

మరో గ్రంథాలయ ఉద్యమం జరపాల్సిన ఆవశ్యకత నేటి సమాజానికి అవసరమని శ్రీ హిందూ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ పనికంటి భాస్కరరావు పిలుపునిచ్చారు. రిటైర్డ్ ఆంగ్ల ఉపాధ్యాయులు కస్తూరి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 1 నుండి హైదరాబాదు నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి వరకు నిర్వహిస్తున్న గ్రంథాలయ బస్సు యాత్ర పోస్టర్ను శనివారం వారు ఆవిష్కరించి మాట్లాడారు. సెల్ఫోన్,ఇంటర్నెట్ వల్ల మానవీయ విలువలు తగ్గిపోతున్నాయని, ప్రస్తుత పిల్లల్లో నైతిక విలువలు పెంపొందించేందుకు పుస్తక పఠనం తగ్గిపోయిందని తెలిపారు. మానవాళిలో ఆలోచన రేకెత్తించే ది అక్షరమైతే ప్రపంచ గతిని మార్చేది పుస్తకం మాత్రమే అని అన్నారు. సమాజానికి మరిన్ని గ్రంథాలయం స్థాపించాల్సిన అవసరం ఉందని, గ్రంథాలయ బస్సు యాత్రను ఉపాధ్యాయులు, కవులు,



రచయితలు ,మేధావులు, తల్లిదండ్రులు, జర్నలిస్టులు విజయవంతం చేయాల్సిన అవసరం ఉందని కోరారు. వెల్లంకిలోని పద్మశ్రీ కూరెళ్ళ విఠలాచార్య గ్రంథాలయం నుండి వస్తున్న బస్సు యాత్రకు ప్రతి ఒక్కరూ ఆహ్వానం పలకాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాహితీ మిత్ర మండలి ప్రధాన కార్యదర్శి బాసరాజు యాదగిరి, వేముల సైదులు,అధ్యాపకులు డి .శ్రీదేవి, ఎం లింగస్వామి, వెన్నెల, కళ్యాణి,సునీల్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

# కార్మికులు పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరి సరి చేసుకోవాలి

**భువనగిరి రూరల్ జనవరి 31 ప్రభాతవార్త:**

కార్మికుల చట్టాలపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని మార్చుకోవాలని జిల్లా కార్మిక సంఘం కమిటీ అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి అన్నారు. శనివారం జిల్లా టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బిఆర్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య హాజరై మాట్లాడుతూ కార్మిక చట్టాలను మొత్తం క్లోడీకరించడంతో కార్మికుల జీవనోపాధి దెబ్బతిని సమ్మె హక్కు అనేది కోల్పోయే విధంగా కేంద్ర ప్రభుత్వం చేస్తుందని పేద ప్రజలను మరింత పేద ప్రజలు గా మార్చే కుట్రలో భాగంగానే ఈ 40 లేబర్ కోడులను నాలుగు కోడులు గా తగ్గించడం పనిగంటలను 12 గంటలకు పెంచడం సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వకపోవడం కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేసే విధంగా



ఈ చట్టాలను తయారు చేస్తూ కార్మికుల పైన కక్ష సాధింపు చర్యగా కేంద్ర ప్రభుత్వం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఆంజనేయులు, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు చేరువేరు ప్రభాకర్, ఆశ వర్కర్ల రాష్ట్ర అధ్యక్షులు రావుల సంతోష్, జిల్లా కమిటీ సభ్యులు, మండలాల అధ్యక్షులు ఒరుగంటి స్వామి, సిర్పంగి స్వామి,కే నరేష్, ఆటో యూనియన్ నాయకులు శివకుమార్, బాతు రాజు మహేష్,సతీష్, వెంకటరమణ,నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం

**రామన్నపేట, జనవరి 31ప్రభాతవార్త:**

మండలంలోని సిరిపురం గ్రామంలోని శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం సాయంత్రం శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా, వైభవంగా నిర్వహించారు. అంతకుముందు స్వామివారికి రుద్రాభిషేకం, మంగళ స్నానాలు, విశేష అలంకరణ, హోమం తదితర పూజా కార్యక్రమం నిర్వహించారు. తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీప కాంతులతో ఆకర్షణీయంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. శనివారం పరివార దేవతల మూల మంత్ర హోమాలు చండీ హోమం రుద్రహోమం మహా పూర్ణాహుతి త్రిశూల స్థానం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ఉత్సవ విగ్రహాల ఊరేగింపు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ



చైర్మన్, యాదగిరిగుట్ట దేవస్థానం మాజీ ధర్మకర్త ఏళ్ల నాగమణి బుచ్చిరెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ఈ పూజ కార్యక్రమాలలో సిరిపురం గ్రామ సర్పంచ్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ మూడుదుడ్ల రమేష్ అనుష, శ్రీ పార్వతీ పరమేశ్వర దేవస్థానం అధ్యక్షులు రాపోలు రమేష్, సీతారామచంద్రస్వామి దేవస్థానం అధ్యక్షులు కట్ట దశరథి రెడ్డి, నాయకులు అప్పం రామేశ్వరం, అప్పం లక్ష్మీ మ్మనర్సు, బడుగు రమేష్, కూనూరు ముత్తయ్య, సంతోష్ రెడ్డి, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఒక నిరక్ష్యం.. ఓ కుటుంబానికి విషాదం

**బీబీనగర్, జనవరి 31 ప్రభాతవార్త:**

చిన్న నిరక్ష ్యం పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుందని, ఆ ప్రమాదం వల్ల కుటుంబం రోడ్డున పడే పరిస్థితి నెలకొంటుందని అడిషనల్ ఎస్పీ సిహెచ్. లక్షీ ్మనారాయణ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ పరిధిలోని గూడూరు వద్దగల హైదరాబాద్ యాదగిరి టోల్ ప్లాజా ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాస ఉత్సవాల ముగింపు సదస్సులో పాల్గొని ప్రసంగించారు. ప్రయాణ సమయంలో రోడ్డు భద్రతపై వాహనదారులు,



ప్రజలు, విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష ్యంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నెలరోజులుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం, సీటు బెల్టు ఉపయోగించకపోవడం, మొబైల్ ఫోన్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు దారి



తీస్తాయి అన్నారు. విద్యార్థులు యువత రోడ్డు భద్రత పట్ల సమాజాన్ని జాగృతం చేయాలని అన్నారు. రోడ్డు భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ, నియమ నిబంధనలు పాటించడం పట్ల ప్రతి ఒక్కరు బాధ్యతగా ఉండాలన్నారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను తప్పకుండా పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. యాదాద్రి జిల్లా పోలీస్ శాఖ ప్రజల రోడ్డు భద్రతను అత్యంత ప్రాధాన్యంగా పరిగణిస్తూ, ప్రమాదాలను తగ్గించి ప్రతి పౌరుడు ప్రాణాన్ని కాపాడే దిశలో మరింత విస్తృతమైన, సమగ్రమైన అవగాహన కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. అనంతరం ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసిపి ప్రభాకర్ రెడ్డి, ఆర్టీవో సాయి కృష్ణ, టోల్ ప్లాజా జనరల్ మేనేజర్ చంద్రమోహన్, మేనేజర్ నాగేశ్వరరావు, సిఐ లు మధుసూదన్, ఇమ్రాన్, ఎస్సై అమర్ సింగ్, లక్ష ్మణ్, ఆనంద్, శ్యాం ప్రసాద్, ప్రణీత్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, వెంకన్న, మధుసూదన్, పోలీస్, టోల్ ప్లాజా సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




# గ్రామ పాలన అధికారులకు రక్షణ కల్పించాలి



**బీబీనగర్, జనవరి 28 ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలో గ్రామ పాలన అధికారిగా విధులు నిర్వహిస్తున్న షేక్ అబ్బాస్తో పాటు కార్యాలయ సిబ్బందిపై అక్రమంగా దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా అధ్యక్షుడు కుక్కల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఇటువంటి ఘటనలు రాష్ట్రవ్యాప్తంగా పునరావృతం కాకుండా గ్రామ పాలన అధికారులకు తగిన రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం బీబీనగర్ తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. దోషులకు కఠిన శిక్షలు విధించేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ప్రజలు అధికారుల మధ్య ఐక్యత మరింత బలపడాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గజం సత్తయ్య, ప్రధాన కార్యదర్శి చక్రపాణి, మండల అసోసియేట్ అభ్యర్థి నరసింహ్మా, ఉపాధ్యక్షులు మోనిక, శ్రీలత, రాజమణి, సుమిత్రలతో పాటు జిల్లా నాయకులు రమేష్, సుజాత, బాలమణి తదితరులు పాల్గొన్నారు.

# క్రిష్ణవేణీలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**రామన్నపేట, జనవరి 31 ప్రభాతవార్త:**

ఽంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో శనివారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా వివిధ పాత్రలు పోషించి అందరిని ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయుల పాత్రలో తరగతి గదులలో తమ తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి, తమ ప్రతిభా నైపుణ్యాలను ప్రదర్శించారు. జిల్లా కలెక్టర్ గా రింషా సదాఫ్, డిప్యూటీ కలెక్టర్ గా కె. గీతాంజలి, డి .ఈ .వో గా ఉమేమా బుస్రా, డిప్యూటీ డి .ఈ. వో గా అంతుల్ హాది, ఎం.డి.ఓ గా బి. ప్రతీక్ చారి, ఎమ్మార్ గా ఎన్. జస్వంత్, కరెస్పాండెంట్ గా ఎం. రిషిత, ప్రిన్సిపాల్ గా బి. చైత్ర తమ పాత్రలను పోషించారు. అనంతరం జరిగిన సమావేశంలో పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి. యాదగిరి, అకాడమిక్ డైరెక్టర్ జె వి ఎన్ ఎస్ మణి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రషీద్, మురళి, శ్రీనివాస్,మల్లేష్, అలీం, సత్తయ్య, ఉమారాణి, మహాలక్ష్మి ్మ, పూనం దాస్, వినోద, లావణ్య, ఫారియా, విజయలక్ష్మి ్మ, కరుణ, కళ్యాణి, శ్వేతా, మమత, శ్రీలత, సంధ్య , మాధవి, ఎస్. ఉమారాణి, టి. లావణ్య, రేణుక, కవిత, అనూష, నజియా, సరిత, పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కార్యకర్తలు నిరసన కార్యక్రమాలు నిర్వహించాలి

భువనగిరి రూరల్ జనవరి 31 ప్రభాతవార్త:

ఫోన్ టాపింగ్ నెపంతో తెలంగాణ జాతిపిత, తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును సెట్ సిట్ విచారనకు వ్యతిరేకంగా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నేడు బిఆర్ఎస్ ప్రతి కార్యకర్త జిల్లా, మండల కేంద్రంతో పాటు గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలలో స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## యూరియా బుకింగ్ యాప్ ను ఎత్తివేసి రైతుల సమస్యలను పరిష్కరించాలి

### మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

మిర్యాలగూడ, జనవరి 31 ప్రభాతవార్త

యూరియా బుకింగ్ చేసే యాప్ ను ఎత్తివేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్ట్ కింద ఆరు జిల్లాలను ఎంపిక చేసి ఆయా జిల్లాల నుంచి యూరియా బుకింగ్ యాప్ ద్వారా చేసే ప్రక్రియ వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతులు ఎక్కువ శాతం చదువు లేని వారు ఉన్నారని, వారందరికీ యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేసే విధానం తెలియక అవస్థలకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వ యంత్రాంగం ఈ విషయంపై ఆలోచించి రైతులకు న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు. కౌలు



రైతులకు, పట్టా పాస్ పుస్తకాలు లేని రైతులకు యూరియా తీసుకోవాలంటే ఏ విధంగా లభిస్తుందని ఆయన ప్రశ్నించారు. యాప్ ను ఎత్తివేసి రైతులకు అవసరం ఉన్న యూరియాను సరఫరా చేయాలని కోరారు. ఒకవైపు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించగా పోరాటాలు చేస్తుంటే వ్యవసాయం చేసే సమయంలో సైతం యూరియా కోసం పోరాటం చేయవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. యూరియాను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ డబ్బి కార్ మల్లేష్, జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం మండల పార్టీ కార్యదర్శి రవి నాయక్, పాండు, మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.




## కాకతీయ పాలనకు ఆనవాళ్లు త్రికూటాలయం

### ..రుద్రారంలో ఆలయానికి 800 ఏండ్ల చరిత్ర పురావస్తు పరిశోధకుడు ఈమని శివనాగిరెడ్డి



మిర్యాలగూడ, జనవరి 31 ప్రభాతవార్త

కాకతీయ పాలనకు ఆనవాళ్లుగా మిర్యాలగూడ మండలంలోని త్రికూటాలయం నిలుస్తుందని, రుద్రారం ఆలయానికి 800 ఏండ్ల చరిత్ర ఉంటుందని ప్లీచ్ ఇండియా సీఈవో, పురావస్తు పరిశోధకుడు ఈమని శివనాగిరెడ్డి అన్నారు. శనివారం మిర్యాలగూడ మండలం రుద్రారం గ్రామంలో ఉన్న ఆలయాన్ని ఆయన బృందం పరిశీలించి మాట్లాడారు. కాకతీయుల శిల్పకళా రీతిని త్రికూటాలయం ప్రతిబింభిస్తుందని, ఈ ఆలయం మూడు గర్భాలయాలు, అర్ధమండపాలు, ఒక రంగమండపంతో, తూర్పు వైపున ప్రధాన ద్వారంతో ఉన్నట్లు పేర్కొన్నారు. 13వ శతాబ్దిలో కాకతీయ గణపతి దేవుని కాలంలో నిర్మించబడిన త్రికూట ఆలయం అలనా పాలనా లేక ప్రధానాలయం తప్ప మిగతా రెండు ఆలయాలు కూలిపోయాయని శివనాగిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్తుల సహకారం తో ఆలయ నిర్మాణ రాళ్లను పేర్చి పునర్నిర్మించి పూర్వ వైభవం తీసుకురావచ్చన్నారు. అద్భుత కళాఖండాన్ని భవిష్యత్ తరాలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునగాల వెంకట్ రెడ్డి, కాకునూరు శ్రీనివాస్, మునగాల మట్టారెడ్డి, నామిరెడ్డి, చంద్రారెడ్డి, బొడ్డు మల్లయ్య యాదవ్, భిక్షమ్, వెంకటేష్, గోవర్ధన్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ మెజార్టీతో బిఆర్ఎస్ అభ్యర్ధులను గెలిపించండి



మిర్యాలగూడ, జనవరి 31 ప్రభాతవార్త

కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధులను ఓడించాలని మిర్యాలగూడ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే విజయసింహారెడ్డి, యువనేత నల్లమోతు సిద్ధార్థ, మాజీ మార్కెట్ చైర్మన్ చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ యడవెల్లి శ్రీనివాసరెడ్డి (రాంబో), నాగార్జునచారితో కలిసి ఎన్నికల గ్యారెంటీ కార్డు ప్రకారం ఇవ్వవలసిన ఖికాంగ్రెస్ బాకీ కార్డుఖి విడుదల చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే మిర్యాలగూడ ఎంతో అభివృద్ధి చెందిందని, 25 నెలల కాంగ్రెస్ పాలనలో మిర్యాలగూడ ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. మహిళలకు నెలకు రూ 2,500 హామీ, 25 నెలలకు రు 62,500 బాకీ ఉన్నారన్నారు. వృద్ధులకు, బీడీ కార్మికులకు పెన్షన్ నెలకు 4,000 హామీ, 25 నెలలకు 50 వేల రూపాయలు బాకీ, దివ్యాంగులకు పెన్షన్ నెలకు 6,000 హామీ 25 నెలలకు 50 వేల బాకీ, కళ్యాణ లక్ష్మి ్మ, షాదీ ముబారక్ ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం బాకీ, విద్యార్థులకు స్కూటీ బాకీ, ఫీజు రియంబర్స్ మెంట్ కాలేజీ విద్యార్థుల ఫీజు బకాయిలు 8 వేల కోట్లు బాకీ, రైతు భరోసా 4 ఎకరాల రైతుకు రూ 1,12,000 బాకీ, రుణమాఫీ రెండు లక్షలు బాకీ, వరి పంటకు రూ 500 బోనస్, ప్రతి ఎకరాకు రూ. 12,500 హామీ, 4 పంటలకు ప్రతి ఎకరాకు రూ 50,000 బాకీ, రైతు కూలీలకు ఉపాధి హామీ సంవత్సరానికి ..12,000 హామీ 2 సంవత్సరాలకు 24,000 బాకీ, నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు బాకీ, నిరుద్యోగ భృతి 25 నెలలకు రూ 1 లక్ష బాకీ విద్యా భరోసా కార్డు విద్యార్థులకు రూ 5 లక్షలు బాకీ ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ 12,000 హామీ, రెండు సంవత్సరాలకు 24,000 బాకీ ఉన్నారని భాస్కర్ రావు పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికలలో ఓటు కోసం మీ ఇంటికి వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీసి బాకీ కార్డుపై అడగాలని కోరారు. ఫిబ్రవరి 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో బిఆర్ఎస్ అభ్యర్ధులను గెలిపించాలని కోరారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు రావాలని తెలంగాణ సాధకుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు నోటీసులు ఇచ్చినందుకు నిరసనగా బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ఫిబ్రవరి 1న గ్రామాలు, మండల కేంద్రాలలో నియోజకవర్గం కేంద్రాలలో నిరసన కార్యక్రమం చేపట్టాలని భాస్కర్ రావు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మట్టపల్లి సైదులు యాదవ్, మల్లేష్ గౌడ్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, మాజీత్, మక్దూం, ఇలియాస్ ఖాన్, సాధినేని శ్రీనివాసరావు, పూనాటి లక్షీ ్మనారాయణ, వింజం శ్రీధర్, మన్యం శ్రీనివాస్ రెడ్డి, గయాస్, షోయబ్, మస్తాన్, అలీమ్, గంగుల బిక్షం యాదవ్, చీదెళ్ళ శ్రీనివాస్(ఆయిల్) మణి, ప్రేమ్ కుమార్, కోటేశ్వరరావు, దైద సత్యం, పో నాగార్జున, రాష్ట్ర యువజన నాయకులు తుమ్మల ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ మెజార్టీతో బిఆర్ఎస్ అభ్యర్ధులను గెలిపించండి

మిర్యాలగూడ, జనవరి 31ప్రభాతవార్త

తప్పిన కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధులను ఓడించాలని మిర్యాలగూడ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే విజయసింహారెడ్డి, యువనేత నల్లమోతు సిద్ధార్థ, మాజీ మార్కెట్ చైర్మన్ చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ యడవెల్లి శ్రీనివాసరెడ్డి (రాంబో), నాగార్జునచారితో కలిసి ఎన్నికల గ్యారెంటీ కార్డు ప్రకారం ఇవ్వవలసిన ఖికాంగ్రెస్ బాకీ కార్డుఖి విడుదల చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే మిర్యాలగూడ ఎంతో అభివృద్ధి చెందిందని, 25 నెలల కాంగ్రెస్ పాలనలో మిర్యాలగూడ ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. మహిళలకు నెలకు రూ 2,500 హామీ, 25 నెలలకు రు 62,500 బాకీ ఉన్నారన్నారు. వృద్ధులకు, బీడీ కార్మికులకు పెన్షన్ నెలకు 4,000 హామీ, 25 నెలలకు 50 వేల రూపాయలు బాకీ, దివ్యాంగులకు పెన్షన్ నెలకు 6,000 హామీ 25 నెలలకు 50 వేల బాకీ, కళ్యాణ లక్ష్మి ్మ, షాదీ ముబారక్ ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం బాకీ, విద్యార్థులకు స్కూటీ బాకీ, ఫీజు రియంబర్స్ మెంట్ కాలేజీ విద్యార్థుల ఫీజు బకాయిలు 8 వేల కోట్లు బాకీ, రైతు భరోసా 4 ఎకరాల రైతుకు రూ 1,12,000 బాకీ, రుణమాఫీ రెండు లక్షలు బాకీ, వరి పంటకు రూ 500 బోనస్, ప్రతి ఎకరాకు రూ. 12,500 హామీ, 4 పంటలకు ప్రతి ఎకరాకు రూ 50,000 బాకీ, రైతు కూలీలకు ఉపాధి హామీ సంవత్సరానికి ..12,000 హామీ 2 సంవత్సరాలకు 24,000 బాకీ, నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు బాకీ, నిరుద్యోగ భృతి 25 నెలలకు రూ 1 లక్ష బాకీ విద్యా భరోసా కార్డు విద్యార్థులకు రూ 5 లక్షలు బాకీ ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ 12,000 హామీ, రెండు సంవత్సరాలకు 24,000 బాకీ ఉన్నారని భాస్కర్ రావు పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికలలో ఓటు కోసం మీ ఇంటికి వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీసి బాకీ కార్డుపై అడగాలని కోరారు. ఫిబ్రవరి 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో బిఆర్ఎస్ అభ్యర్ధులను గెలిపించాలని కోరారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు రావాలని తెలంగాణ సాధకుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు నోటీసులు ఇచ్చినందుకు నిరసనగా బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ఫిబ్రవరి 1న గ్రామాలు, మండల కేంద్రాలలో నియోజకవర్గం కేంద్రాలలో నిరసన కార్యక్రమం చేపట్టాలని భాస్కర్ రావు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మట్టపల్లి సైదులు యాదవ్, మల్లేష్ గౌడ్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, మాజీత్, మక్దూం, ఇలియాస్ ఖాన్, సాధినేని శ్రీనివాసరావు, పూనాటి లక్షీ ్మనారాయణ, వింజం శ్రీధర్, మన్యం శ్రీనివాస్ రెడ్డి, గయాస్, షోయబ్, మస్తాన్, అలీమ్, గంగుల బిక్షం యాదవ్, చీదెళ్ళ శ్రీనివాస్(ఆయిల్) మణి, ప్రేమ్ కుమార్, కోటేశ్వరరావు, దైద సత్యం, పో నాగార్జున, రాష్ట్ర యువజన నాయకులు తుమ్మల ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథకాలలో భాగస్వాములు కండి

మిర్యాలగూడ, జనవరి 31. ప్రభాతవార్త:



గ్రామాభివృద్ధి కార్యక్రమంలో అందరూ సమన్వయంతో కలిసికట్టుగా పనిచేయాలని తుంగపాడు సర్పంచ్ బెద్దూరి వెంకటరెడ్డి అన్నారు. శనివారం మిర్యాలగూడ మండలం తుంగపాడు గ్రామంలో గ్రామ సంఘ బంధం నూతన భవన నిర్మాణానికి పంచాయతీరాజ్ ఏఈ వరలక్షి ్మతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని స్వయం సహాయక సంఘాల సమావేశాలు శిక్షణ తదితర కార్యక్రమాల కొరకు ప్రభుత్వం పది లక్షల ఉపాధి హామీ నిధులతో మంజూరు చేసిన భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కార్య నిర్వాహక అధ్యక్షులు కంచుకుంట లింగయ్య యాదవ్, ఉప సర్పంచ్ నరసింహ, నాయకులు సూదిరెడ్డి శేఖర్ రెడ్డి, మచ్చ వెంకన్న కరుణాకర్ రెడ్డి, రెమడాల శీను, చెన్నారెడ్డి, పంచాయతీ కార్యదర్శి మాధవరెడ్డి, వివో సభ్యులు మాధవి, ఈశ్వరమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీను తదితరులున్నారు.

# ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 31, ప్రభాత వార్త**

ఫిబ్రవరి 12న ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే సార్వత్రిక సమ్మె లో అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఏ ఐ టి యూ సి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు పిలుపుని చ్చారు శనివారం హుజూర్ నగర్ లోని సివిల్ సప్లై హమాలి కార్మికు లతో సమ్మెను విజయవంతం చేయాలని మాట్లాడుతూ దేశంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ ల ను వెంటనే రద్దు చేయాలని కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికుల లను పర్మినెంట్ చేయాలని స్కీం వర్కర్ల కనీస వేతనం రూ 26వే లు ఈఎస్ఐ పిఎఫ్ గ్రాడ్యుటి బెనిఫిట్స్ ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థల వాటాల అమ్మకాలను ఆపాలని అసంఘటిత కార్మికులకు సామా జిక భద్రత పథకాన్ని ప్రవేశపెట్టా లని కోరారు. వ్యవసాయ మార్కెట్లో దడవాయి కార్మికుల రిటైర్మెంట్ వయస్సు ను 65 సంవత్సరాలకు పెంచాలని మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతి లోనే కొనసాగించాలని అన్నా రు. కార్మికులు పోరాడి సాధించుకు న్న 42 చట్టాలను కొనసాగించా లని ఆయన డిమాండ్ చేశారు ఏఐటియుసి జిల్లా అధ్య క్షులు జడ శ్రీనివాస్ మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం ప్రైవేటు కంపెనీలకు బడా పెట్టుబడిదారులకు



వత్తాసు పలుకుతూ వారికి అనుకూ లంగా కార్మిక చట్టాలు రూపొంది స్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు మాను కోకపోతే పోరాటాలు చేస్తామని హెచ్చ రించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఫిబ్రవరి 12 న సమ్మెను జయప్రదం చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమం లో బెల్లంకొండ రామ్మూర్తి పొను గోతు గోపి జక్కుల మల్లయ్య బాణా వతి సైదులు పండగ వెంకన్న, చక్రాల వెంకన్న బాణా వత్ బాలాజీ, శివ కోటేశ్వరరావు పాల్గొన్నారు

# రైతు భరోసా కోసం రైతన్నల ఎదురుచూపులు

**తక్షణమే ప్రభుత్వ స్పందించి రైతు భరోసా విడుదల చేయాలి**

**సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**



**పాలకవీడు జనవరి 31, ప్రభాతవార్త** ఉమ్మడి నల్గొండ జిల్లాలో యాసంగి పంట సాగుకు సిద్ధమవుతున్న పది లక్షల 82,000 మంది రైతులకు రైతు భరోసా పథకం పెట్టుబడి సహాయం కోసం ఎదురుచూస్తున్నారని తక్షణమే అట్టి నిధులు విడుదల చేయాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వాన్ని కోరారు. పాలకవీడు మండల కేంద్రంలో మాట్లాడుతు వానాకాలం మరియు యాసంగి పంటకు కలిపి ప్రభ్నుత్వ 12వేల రూపాయలు అందిస్తుంది అని అయితే ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో విడుదల కావాల్సిన ఈ నిధులు ఇంతవరకు విడుదల కాకపోవడం బాధాకరమని రైత్నాగానికి పెట్టుబడి సందర్భంలో సకాలంలో అందిస్తేనే రైతు భరోసా కు అర్థం ఉంటుందని ఎప్పుడు పడితే అప్పుడు విడుదల చేయడం వల్ల రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తులు ఆశ్రయిస్తుంటారని అందువల్ల పెట్టుబడి సహాయానికి అందించగలిగితే రైతు భరోసా యొక్క లక్ష్యం నెరవేరుతుంది తప్ప ఇలా నవంబర్ లో విడుదల చేయాల్సిన నిధులు ఫిబ్రవరిలో విడుదల చేస్తే రైతులు అవస్థలు పాలుఅవుతారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి మరియు ముఖ్యమంత్రి గమనంలో ఉంచుకోవాలని ఆయన కోరారు. ఎన్నికల సందర్భంగా పలు బహిరంగ సభల్లో గత ప్రభుత్వాలు చేసిన తప్పులను గత ప్రభుత్వాల వైఫల్యాలను పదే పదే ఎత్తి చూపిన నేటి ముఖ్యమంత్రి మళ్ళీ అవే తప్పులు చేయడం వల్ల అభాస పాలవుతామనే విషయాన్ని గ్రహించాలని ముఖ్యంగా రైతులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం మనుగడ కొనసాగించాలని రైతు కంట కన్నీరు ఒలికించిన ఏ ప్రభుత్వం ఇంతవరకు బాగుపడ్డ దాఖలాలు లేవని అందుకు తెలుగుదేశం పార్టీ పెద్ద ఉదాహరణ అని వ్యవసాయాన్ని దండగ అన్న నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ఆయనే దండగ అని రైతు నిరూపించిన విషయాన్ని నేటి ముఖ్యమంత్రి గుర్తించాలని ఆయన హితవు పలికారు. సమావేశంలో పాలకవీడు మండల సిపిఐ కార్యదర్శి ముళ్ళ జానయ్య మఠంపల్లి మండల సిపిఐ కార్యదర్శి అమరారపు పున్నయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం తదితరులు ఉన్నారు.

# ఫర్టిలైజర్ యాప్‌లో యూరియా బుక్ చేయాలి

**ఎ.ఓ. జాకోత్ పద్మావతి**

**మేళ్ళచెరువు జనవరి 31ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మేళ్ళచెరువులో శనివారం జరిగిన సమావేశంలో మండల వ్యవసాయాధికారి జాకోత్ పద్మ మాట్లాడుతూ యూరియా కావలసిన రైతులు ఫర్టిలైజర్ యాప్ ద్వారా బుక్ చేయాలని కోరారు. ప్రభుత్వ వ్యవసాయశాఖ యాప్ ఇన్స్టాలేషన్ ఓపెన్ చేసి రైతు మొబైల్ నెంబరు నమోదు చేయాలని తర్వాత మొబైల్ నెంబరు నమోదు చేసాక జిల్లా సెలెక్ట్ చేయాలని, తర్వాత సెండ్ ఓ.టి.పి. క్లిక్ చేసి ఫోన్ కువచ్చిన ఓ.టి.పి. నమోదు చేయాలని ఇదే నెంబరు పట్టాదారు పాసుపుస్తకముతో లింకై ఉండాలని రైతు భరోసా వెబ్సైట్లో నమోదు చేసిన మొబైల్ నెంబరునే ఉపయోగించాలని రైతు మొబైల్ నెంబరు మార్చుకోవాలంటే రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద మార్చుకోవచ్చని తెలిపారు. బుకింగ్ చేసుకున్న తర్వాత 24 గంటలలోపే ఎరువుల దుకాణమునకు వెళ్ళి యూరియా భస్తాలు తీసుకోవాలని 24 గంటల లోపులో యూరియా తీసుకోకపోతే బుకింగ్ రద్దవుతుందని మళ్ళీ కొత్తగా బుక్ చేయవలసి వస్తుందని ఒకసారి యూరియా తీసుకున్న తర్వాత రెండవసారి యూరియా తీసుకోవాలంటే 15రోజుల వ్యవధి ఉంటుందని వివరించారు.

# నేరేడుచర్ల మున్సిపాలిటీలో 82 మంది అభ్యర్థుల నామినేషన్లు

**నేరేడుచర్ల జనవరి 31 ప్రభాతవార్త**

మున్సిపాలిటీ రెండవ సాధారణ ఎన్నికలలో భాగంగా నేరేడుచర్ల మున్సిపాలిటీలో నామినేషన్ల పరిశీలన అనంతరం 82 మంది అభ్యర్థుల నుండి 82 నామినేషన్లు అర్హులుగా గుర్తించినట్లు మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు శనివారం సాయంత్రం తెలిపారు, పురపాలక సంఘ పరిధిలో 15 వార్డులకు గాను మొత్తం 82 వ్యక్తులకు 90 నామినేషన్లు దాఖలు కాగా నామినేషన్లు పరిశీలన చేయగా 90 నామినేషన్లు అర్హులుగా గుర్తించినట్లు వీటిలో8 నామినేషన్లు డ్యూప్లికేట్ గా గుర్తించి 82 అభ్యర్థుల నుండి 82 నామి నేషన్లు అర్హులుగా గుర్తించి ప్రకటించినట్లు వెల్లడించారు కాంగ్రెస్ పార్టీ నుండి 27 నామినేషన్లు, బి ఆర్ ఎస్ పార్టీనుండి19నామినేషన్లు, బిజెపి పార్టీ నుండి17 నామినేషన్లు, తెలుగుదేశం పార్టీ నుండి1 నామినేషన్స్, సిపిఐఎం పార్టీ నుండి4 జనసేన పార్టీ నుండి 1, స్వతంత్ర అభ్యర్థులు 13 మంది నామినేషన్లు అర్హులుగా గుర్తించినట్లు కమిషనర్ తెలిపారు

# నంది అవార్డు పొందిన అర్చకునికి సన్మానం

**హుజూర్ నగర్ రూరల్, జనవరి 31, ప్రభాతవార్త**

ఇటీవల హైదాబాద్ రవీంద్రభారతిలో రుద్ర పౌండేషన్ వారి ఆధ్వర్యం లో జరిగిన స్వర్ణనంది అవార్డు ప్రధాన ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి ఆలయ అర్చకులు వేదపండితులు ముడుంబై హరీష్ కుమార్ ఆచార్యులు ప్రధాన అర్చక విభాగంలో రాష్ట్ర బెస్ట్ ప్రధాన అర్చకుడిగా నంది అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు షేక్ అలీ ఆధ్వర్యంలో వారిని శనివారం ఘనంగా సన్మానించారు. అనంతరం షేక్ అలీ మాట్లాడుతూ హరీష్ కుమార్ చార్యుల కుటుంబం ఆలయ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. వారికి నంది అవార్డ్ రావడం చాలా సంతోషంగా వుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గువ్వల వీరయ్య, ఆవుల వెంకటయ్య, మాడుగుల పరుశురాం, కీర్తి వీరబాబు, సోమగాని వరప్రసాద్, సురభి శివ, ఆవుల శేఖర్ పాల్గొన్నారు.




# రాములోరికి పంచామృతాభిషేకాలు

**నేరేడుచర్ల జనవరి 31 ప్రభాత వార్త**



శ్రీరాముడి జన్మ నక్షత్రం పునర్వసు నక్షత్రంసందర్భంగా నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో శనివారం అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా విశేష అభిషేకాలు చేశారు, ఆలయ పూజారి బృందావనం శ్రీరామ నరసింహ తేజ ఆధ్వర్యంలో విశ్వేక్సన పూజ, పుణ్యాహవాచనం, అనంతరం ఉత్సవ మూర్తులు శ్రీరాముడు సీత లక్ష్మణుడు ఆంజనేయ స్వామికి అర్చన ,ఆవు పాలు, ఆవు నెయ్యి, ఆవు పెరుగు, తేనె, కొబ్బరి నీళ్ల పంచదార, పండ్ల రసాలతో వేద మంత్రాలతో విశేష అభిషేకాలు చేశారు అనంతరం ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించారు అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలను అందజేశారు,ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, ఆలయ ధర్మకర్త రాచకొండ నాగ మాధవరావు, పులిజాల వెంకటరమణారావు, ఉప్పల కృపాకర్, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, తాటికొండ వెంకటరెడ్డి, యడవల్లి వెంకటరెడ్డి, రాగిరెడ్డి గోపాల్ రెడ్డి, మా శెట్టి సైదయ్య, సుధాకర్ రెడ్డి, ఉమ్మడి సైదిరెడ్డి, తాటికొండ నర్సిరెడ్డి, గుండ్రెడ్డి కర్ణాకర్, వెంకట్ రెడ్డి, బాలకృష్ణ, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఉత్కంఠ భరితంగా కబడ్డీ పోటీలు

**మేళ్ళచెరువు జనవరి 31ప్రభాతవార్త:**



మండలములోని కందిబండ గ్రామములో వేంచేసియున్న శ్రీభూనీళసమేత శ్రీచెన్నకేశవస్వామి వారి కళ్యాణమహోత్సవ బ్రహ్మోత్సవం తిరునాళ్ళజాతర కార్యక్రమాలలో భాగంగా శనివారం ఉమ్మడి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ఉత్కంఠ భరితంగా సాగాయి. ఎద్దుల పందెములు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ధ్వజారోహణ, అగ్ని ప్రతిష్టాపన, పేరీతాండవ గరుడగజ్జెలు, వివిధ పూజాకార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో గ్రామసర్పంచ్ గాయం త్రివేణి గోపిరెడ్డి, డాక్టర్ జాస్తి సుబ్బారావు, ఆలయ చైర్మన్ బూదాటి వెంకటరెడ్డి, రామనర్సమ్మ, బొర్రా వాసుదేవాచార్యులు, గోపాలాచార్యులు తిరునగరు శ్రీనివాసా చార్యులు, లక్ష్మీనర్సింహాచార్యులు, కేశవాచార్యులు, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, తంగెళ్ళపల్లి నాగలక్ష్మి వెంకటాచారి, దేశబోయిన లక్ష్మీనారాయణ, ముళ్ళగిరి గోపితో పాటు గ్రామపెద్దలు, జాతర కమిటీల సభ్యులు, భారీసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు



**మేళ్ళచెరువు జనవరి 31ప్రభాతవార్త:** స్థానిక శ్రీగోదాభూనీళసమేత శ్రీవెంకటేశ్వరస్వామి శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయాలలో శనివారం సంధర్భముగా శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు, అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుధర్శనం ప్రసాదా చార్యులు, మోహనక్రిష్ణమాచార్యులు, నల్లావ్చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవా చార్యులు, భట్టర్ శేషు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## చిన్న మేడారంలో జెడ్పి సీఈవో ప్రత్యేక పూజలు

**రాజాపేట జనవరి 31 ప్రభాతవార్త**



రాజాపేట మండలం చిన్న మేడారం లో సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా శనివారం జెడ్పి సీఈవో శోభారాణి ప్రత్యేక పూజలు చేశారు. సమ్మక్క సారలమ్మ దేవతలను దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు చింతల సంపత్ ఆహ్వానించారు. ఎంపీడీవో నాగవేణి ఎంపీ ఓ ఆవుల కిషన్ పంచాయతీ కార్యదర్శులు వెంట ఉన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ పట్ల సంతోషం వ్యక్తం చేసి అభినందించారు.

## మహిళా కార్పొరేషన్ చైర్మన్ ప్రత్యేక పూజలు

**రాజాపేట జనవరి 31 ప్రభాతవా**



రాజాపేట మండలంలోని చల్లూరు మేడారం, చిన్న మేడారం సమ్మక్క సారలమ్మ దేవతలను శనివారం తెలంగాణ రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గద్దెల వద్ద ప్రత్యేక పూజలు చేసిన అనంతరం చల్లూరు లో సర్పంచి భీమగాని రూప బాల నరసయ్య ఉపసర్పంచి బొంత సుధాకర్ ఇతర నిర్వాహకులు సత్కరించారు. చిన్న మేడారంలో సర్పంచి చింతల సంపత్, ఆలయ పూజారి ఐలమ్మ లు సత్కరించారు. బండ్రు శోభారాణి వెంట ఎర్ర గోకుల జస్వంత్, పల్లెపాటి బాలయ్య తదితరులున్నారు.

## పెద్దపులి సంచారం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**తుర్కపల్లి జనవరి 31 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం చిన్న లక్ష్మాపూర్ గ్రామ పరిధిలోని బాసం బావి వద్ద పెద్దపులి సంచరించినట్లు వ్యవసాయ బావుల వద్ద ఉన్న రైతులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఫారెస్ట్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని పెద్దపులి పాదముద్రలను పరిశీలించి పులి పాదాలుగా నిర్ధారించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రమేష్ నాయక్ మాట్లాడుతూ గత వారం రోజుల నుండి తుర్కపల్లి మండలం దత్తాయపల్లిలో నుండి తిరుమలాపురం ,కొండాపురం, గోపాలపురం గ్రామాల మీదుగా చిన్న లక్ష్మాపూర్ గ్రామ పరిధికి వచ్చినట్లు పాదముద్రికలతో నిర్ధారించినట్లు తెలిపారు. ప్రత్యేకంగా నాలుగు టీంలను ఏర్పాటు చేసి ఫారెస్ట్ ను మొత్తం గాలింపు చర్యలు చేపట్టినట్టు తెలిపారు. అన్ని విధాలుగా చర్యలు చేపట్టి పులిని పట్టుకునే ప్రయత్నంలోనే ఉన్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. సర్పంచ్ గ్రామ ప్రజలు



అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి అన్నారు. శనివారం చిన్న లక్ష్మాపురం గ్రామ శివారులో పులి అడుగులు కనిపించినట్లు ఫారెస్ట్ అధికారులు నిర్ధారించినట్లు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ,రాత్రి సమయంలో బావుల వద్ద ఉన్న పశువులను ,మేకలను ఇంటి వద్దకు తోలుకొని వచ్చి ఇంటి వద్దనే కట్టి వేసుకోవాలన్నారు. రాత్రి సమయాల్లో ఒంటరిగా బావుల వద్దకు, ఊరు దాటి వెళ్ళకూడదని అన్నారు. గోపాలపురం, నాగాయపల్లి, కొండాపురం, ప్రజలు అప్రమత్తంగా ఉండి పులి కదలికలు కనిపించినట్లయితే ఫారెస్ట్ అధికారులకు ,పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శాలిని, బీట్ ఆఫీసర్లు శ్రీనివాస్, మల్లేశం పాల్గొన్నారు

## మల్లగూడెం కు రేషన్ షాప్ మంజూరు చేయాలి

**రాజాపేట, జనవరి 31 ప్రభాతవార్త**

రాజాపేట మండలం మల్ల గూడెం గ్రామానికి రేషన్ షాప్ మంజూరి చేసి ఆదుకోవాలని సర్పంచి జెన్నపల్లి బాలరాజు రెడ్డి కోరారు. శనివారం ఆయన విలేకరులతో తహసిల్దార్ వల్లపు ప్రదీప్ కు వినతి పత్రం వార్డు సభ్యులు, గ్రామస్తులు, అన్ని పార్టీల నాయకులతో కలిసి అందజేసినట్లు చెప్పారు. గ్రామంలో 60 రేషన్ కార్డులున్నాయని, సుమారు 500 మంది జనాభా ఉన్నప్పటికీ నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న పాముకుంట గ్రామంలోని చౌక ధర దుకాణం నుండి బియ్యం తెచ్చుకుంటున్నట్లు , రోడ్డు సరిగ్గా లేకపోవడం వృద్ధులు మహిళలు ఇబ్బందులు పడుతున్నట్లు ఫిర్యాదుల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి గొడుగు రాజు ఉపసర్పంచి రెడ్డబోయిన కవిత రాజు, కనకయ్య, రవీందర్ రెడ్డి, బ్రహ్మయ్య తదితరులు ఉన్నారు.

## భక్తుని నిర్వాకంతో గడ్డివాము దగ్ధం

**రాజాపేట జనవరి 31 ప్రభాతవార్త**

రాజపేట మండలం చిన్న మేడారం జాతరకు వచ్చిన గుర్తుతెలియని భక్తుని నిర్వాకంతో వ్యవసాయ బావి వద్ద ఉన్న గడ్డివాము కు మంటలు అంటుకోగా సకాలంలో స్పందించిన పోలీసు సిబ్బంది మంటలను ఆర్పి రైతుకు నష్టం జరగకుండా చర్యలు తీసుకున్నారు. శనివారం చిన్న మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సమీపంలోని మాడిశెట్టి శీను వ్యవసాయ బావి వద్ద ఉన్న గడ్డివాము గుర్తుతెలియని భక్తుడు తాగిన సిగరెట్ వేయడంతో మంటలు అంటుకున్నాయి. శీను తండ్రి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో జాతర దగ్గర ఉన్న బానోతు రాజు నాయక్ ఇతర పోలీసు సిబ్బంది సంఘటన స్థలం వద్దకు వెళ్లి బోరు పైపు నీటితో మంటలను ఆర్పారు. దీంతో ప్రమాదం తప్పి రైతుకు నష్టం జరగకుండా గడ్డివాము బుగ్గి పాలు కాకుండా కాపాడారు . దీంతో రైతు పోలీసులకు కృతజ్ఞతలు చెప్పారు. సంఘటన సమయంలో బూరుగుపల్లి మాజీ సర్పంచ్ జుకంటి వెంకటేశం కూడా సహాయక చర్యల్లో పాల్గొన్నారు.

## తిరుమలేష్‌కు శోభారాణి పరామర్శ



**రాజాపేట, జనవరి 31 ప్రభాతవార్త**

రాజాపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ రజిని దంపతులు ఇటీవల అగ్ని ప్రమాదానికి గురై గాయాలు కాగా శనివారం తెలంగాణ రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎర్ర గోకుల జస్వంత్, జిల్లా మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, పల్లెపాటి బాలయ్య తదితరులు ఉన్నారు.

## ఆహ్వాన పత్రికను అందజేసిన అంజయ్య స్వామి

**రాజాపేట, జనవరి 31 ప్రభాతవా**

కైలాసపురం దేవాలయ, అన్నపూర్ణ అన్న సత్రం వార్షికోత్సవ వేడుకలకు హాజరు కావాలని కోరుతూ ఆలయ అర్చక స్వాములు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి శనివారం రాజపేట మండలంలో పలువురికి ఆహ్వాన పత్రికలు అందజేశారు. రాజాపేటలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్, మండల ఆర్యవైశ్య యువజన విభాగం అధ్యక్షులు నంగునూరు రాజు, ఇతర ఆర్యవైశ్యులకు ఆహ్వాన పత్రికను అందజేసి వార్షికోత్సవ వేడుకలకు హాజరుకావాలని కోరారు...

## . నేడు వార్షికోత్సవ వేడుకలు :

యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామ సమీపంలోని కైలాసపురం శ్రీ గౌరీ రేణుక వాసవి బసవ లింగేశ్వర స్వామి ఆలయ 29వ వార్షికోత్సవం, అన్నపూర్ణ అన్న సత్రం 30 వార్షికోత్సవం వేడుకలు ఆదివారం జరగనున్నాయి. శ్రీ జగేంద్ర మహాప్రభు ఫాలెంద్రముని శ్రీ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి దివ్య ఆశీస్సులతో ఈ కార్యక్రమం జరగనుంది. ఉదయం గణపతి పూజతో ప్రారంభమై స్వస్తి పుణ్యాహావాచనం అఖండ దీపారాధన రుత్విక్ మరణం రక్షాబంధనం మండప ఆరాధన రుద్ర నమక చమకములతో పంచామృతాభిషేకం క్రుద్ర యజ్ఞం మధ్యాహ్నం ఆదిదంపతులు శివపార్వతుల కళ్యాణం శివకళ్యాణం శ్రీశ్రీశ్రీ రేణుక జమదగ్నిల కళ్యాణం శ్రీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి సామూహిక కుంకుమార్చన నివేదన నీరాజనం మంత్రపుష్పం తీర్థ ప్రసాద వినియోగం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు జరుగుతాయి. కార్యక్రమం సందర్భంగా ఆలయాన్ని పచ్చని తోరణాలు విద్యుత్తు దీపాలు పూల మాలలతో అలంకరించారు.




## విద్యుత్ సమస్యలపై తక్షణమే పరిష్కారం



**ఆలేరు ,జనవరి 31, ప్రభాతవార్త :**

ఆలేరు మండలం గుండ్ల గూడెం గ్రామంలో పల్లెబాట కార్యక్రమంలో భాగంగా విద్యుత్ సమస్యలపై తక్షణమే పరిష్కారం లభించిందని సర్పంచ్ ఏసి రెడ్డి మంజుల మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలు కరెంటు స్తంభాలు ,లూజ్ వైరింగ్ ట్రాన్స్ఫారం కు సంబంధించిన వివిధ సమస్యలను కరెంటు డిపార్ట్మెంట్ ఏఈ కి తెలియజేయడంతో ఆయన వెంటనే స్పందించి కరెంటు స్తంభాలు, లూజ్ వైరింగ్ , వోల్టేజ్ ఉన్న ప్రాంతాల్లో హెవీ ట్రాన్స్ఫారంను తెప్పించి తక్షణమే సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు .గ్రామంలో మిగిలిన ఇతర విద్యుత్ సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరించాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఏ ఈ వెంకటేష్,లైన్మెన్ లు, కరెంటు కాంట్రాక్టర్ బైరపాక ఇసాక్ మార్పు జయేందర్ ,మేకల భానుగౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 77 నామినేషన్ల స్క్రూటినీ పూర్తి, అన్నీ ఆమోదం



**ఆలేరు,జనవరి 31,ప్రభాతవార్త:**

రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా బుధవారం నుంచి శనివారం వరకు స్వీకరించిన మొత్తం 77 నామినేషన్లపై పరిశీలన (స్క్రూటినీ) నిర్వహించగా అన్ని నామినేషన్లు ఆమోదించబడినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. పార్టీల వారీగా ఆమోదించబడిన నామినేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి. బిజెపి 19,బిఆర్ఎస్ 26, కాంగ్రెస్ 23,,సి.పి.ఐ (ఎం) 2, బి.ఎస్.పి 1,ఇండిపెండెంట్లు (ఇతరులు) 4, ఇతర గుర్తింపు పొందిన పార్టీ (తెలంగాణ రాజ్యాధికార పార్టీ) 2, నామినేషన్లు ఆమోదించారు.ఈ కార్యక్రమంలో ఎలక్షన్ అబ్జర్వర్ ఎం. శ్రీనివాస్ , మున్సిపల్ ఎలక్షన్ స్పెషల్ ఆఫీసర్ ఆర్డీఓ కృష్ణా రెడ్డి , మున్సిపల్ కమిషనర్ కె. శ్రీనివాస్ రెడ్డి , మేనేజర్ జగన్మోహన్ , ఆర్వోలు, అసిస్టెంట్ ఆర్వోలు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత కంటి పరీక్షలు

**రాజాపేట, జనవరి 31, ప్రభాతవా**



నెమిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం రాష్ట్రీయ బాల సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షల నిర్వహించారు. విద్యార్థుల కంటి ఆరోగ్యాన్ని పరీక్షించాలనే ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాల లో ఉచిత కంటి ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి, కంటి చూపు లోపాలు ఉన్న విద్యార్థులను గుర్తించి తగు సూచనలు ఇవ్వగా వారికి ఉచిత కళ్లద్దాలు అందించేందుకు ఏర్పాటు చేస్తామని కంటివైద్యులు పిఎమ్ఓఓ గాయత్రి, డాక్టర్ ప్రశాంత్, అనితలు తెలిపారు. విద్యార్థులు ఎక్కువసేపు మొబైల్ టీవీ చూస్తే కలిగే కంటి సమస్యలపై అవగాహన కల్పించారు. చదివే సమయంలో సరైన వెలుతురు దూరం పాటించాలని అవసరాన్ని తెలుపుతూ కంటి చూపుకు విటమిన్ ఏ పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, మధుసూదన్, వీరస్వామి, కవిత పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 3న తుంగతుర్తికి మందకృష్ణ మాదిగ రాక

**తుంగతుర్తి. జనవరి 31. ప్రభాతవాత్తుంగతుర్తికి**

ఈనెల 3న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ రానున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోడ సునీల్ మాదిగ తెలిపారు. శనివారం ఆయన మన కేంద్రంలో జరిగిన ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కోదాడ పట్టణానికి చెందిన కర్ల రాజేష్ లాకప్ డెత్ కు కారకులైన చిలుకూరు మండల ఎస్సై సురేష్ రెడ్డిని తక్షణమే సస్పెండ్ చేయాలని ఆయనతోపాటు ఈ ఘటనలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కర్ల రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదని అన్నారు .ఈ నెల 3న తుంగతుర్తి మండల కేంద్రంలో



కర్ల రాజేష్ సంతాపసభను నిర్వహిస్తున్నామని అన్నారు .ఈ సభకు ముఖ్యఅతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి మాదిగలు, మాదిగ ఉపకులాలు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో విహెచ్పిఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం ఖాసిం ,బొట్ల మహేష్ మాదిగ ,చెడుపాక గంగరాజు , కొండగడుపుల శ్రీను మాదిగ, చందు, నాగేష్ ,సందీప్ , యాసన్ ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై ఆటో డ్రైవర్లకు అవగాహన

**మద్దిరాల జనవరి31(ప్రభాతవార్త):**



రోడ్డు భద్రత మాసత్సవాలు లో భాగంగా మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై వెళ్తున్న ఆటో డ్రైవర్లకు ద్విచక్ర వాహనదారులకు స్థానిక ప్రజలకు ఎస్ ఐ వీరన్న ప్రమాదాల నివారణ పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులు రోడ్లపై ఏర్పాటు చేసిన గమనిక బోర్డులు గుర్తులను గమనిస్తూ వాహనాలను జాగ్రత్తగా నడుపుతూ వెళ్లాలని ప్రతి ఒక్కరు సీటు బెల్టు హెల్మెట్ పెట్టుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఆటో డ్రైవర్లు ప్రజలు పాల్గొన్నారు

## అంతర్జాతీయ కరాటే లో బంగారు పథకాలు సాధించిన జతీష్

**మద్దిరాల జనవరి 31 ప్రభాతవార్త:**



అంతర్జాతీయ కరాటే పోటీలో రాణించి 2గోల్డు మెడల్ సాధించి ప్రతిభ చాటిన బుడతడు మద్దిరాల మండలం లోని ముకుందాపురం గ్రామానికి చెందిన మీసాల జతీష్. విశాఖపట్నం స్వర్ణభారతి ఇండోర్ స్టేడియం నందు కరాటే ఇండియా ఆర్గనైజేషన్ లో భాగమైన యునైటెడ్ షోటోఖాన్ కరాటే దూ ఇండియా,మహిర షోటోఖాన్ కరాటే దూ ఇండియా వారి సంయుక్త ఆధ్వర్యంలో కరాటే పోటీలు జరిగాయి. ఈ పోటీలో 4 దేశాల మార్షల్ ఆర్ట్స్ క్రీడాకారులు పాల్గొన్నారు .ఈ పోటీలలో మీసాల జతీష్ కటాస్ విభాగంలో బంగారు పతకం, కుమితే విభాగంలో మరో బంగారు పతకాలను సాధించాడు. కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో విద్యను అభ్యసిస్తూచిన్నప్పటి నుండి క్రీడలలో చురుగ్గా రాణిస్తూ పాల్గొన్న ప్రతి అంతర్జాతీయ పోటీలలో బంగారు పథకాలు సాధించి అంతర్జాతీయ స్థాయిలో పేరు తీసుకురావడం గర్వకారణం అని కోచ్ మాస్టర్ మహేష్ నాయక్ కొనియాడారు .

## కాసర్లపహాడ్‌లో గురుకుల కళాశాల స్థలం పరిశీలించిన ప్రిన్సిపాల్

**జాజిరెడ్డిగూడెం, జనవరి 31 (ప్రభాత వార్త)**



:కాసర్లపహాడ్‌లో గత 15 ఏళ్లుగా నిర్వహించబడుతున్న సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాల-కళాశాల కోసం ప్రభుత్వం కేటాయించిన 7 ఎకరాలు 30 గుంటల స్థలాన్ని నూతన భవనం నిర్మాణానికై ప్రిన్సిపాల్ అరుణ బుధవారం పరిశీలించారు. ఈ స్థలంలో వెంటనే గురుకుల కళాశాల నూతన భవనం నిర్మించాలని కోరుతూ, కాసర్లపహాడ్ నూతన సర్పంచ్ మంచాల లలిత రామ్మూర్తి, ఉప సర్పంచ్ పుష్పాక శ్రీనివాస్ ప్రిన్సిపాల్‌కు వినతిపత్రం సమర్పించారు. వెనుకబడిన వర్గాల విద్యార్థినులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నెహ్రూనాయక్, వార్డుమెంబర్లు రమేష్, కొంగల సంజీవ, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు వేముల బిక్షం, కాంగ్రెస్ గ్రామాధ్యక్షుడు యుగేందర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

## పాఠశాల అభివృద్ధికి అంకితమైన ప్రభాకర్‌కు ఘన వీడ్కోలు

**జాజిరెడ్డిగూడెం జనవరి 31 (ప్రభాత వార్త):**



మండల నోడల్ అధికారి, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్‌గా సమన్వయంతో, నిబద్ధతతో సేవలందించిన ప్రధానోపాధ్యాయుడు కుంభం ప్రభాకర్‌కు శనివారం జరిగిన రిటైర్మెంట్ కార్యక్రమంలో ఘన సన్మానం లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ బాలునాయక్ మాట్లాడుతూ ప్రభాకర్ తన సేవాకాలమంతా ఉపాధ్యాయులను సమర్థంగా సమన్వయం చేస్తూ పాఠశాలాభివృద్ధికై అంకితభావంతో పనిచేశారని ప్రశంసించారు. ఆయన సేవలు మండలంలోని పాఠశాలలను సక్రమంగా నడిపించడంలో ఎంతో దోహదపడ్డాయని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, బంధువులు, మిత్రులు ప్రభాకర్‌ను శాలువాలు, మెంటోలతో ఘనంగా సన్మానించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొడ్డ ఇందిర, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కర్నాటి శైలజ, ఇతరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**నూతనకల్..జనవరి 31 ప్రభాతవార్త...**



గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ గుగులోత్ కృష్ణా నాయక్ అన్నారు. శనివారం మండల పరిధిలోని బక్కహేమ్ల తండాలో వరంగల్ కు చెందిన మల్లికార్జున లేబర్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా కంటి వైద్యుడు మూడ్ మహేష్ నాయక్ 120 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నే నావాత్ సురేందర్ కీమా మోహన్ నాయక్ క్ ప్రవీణ్ రాజు తదితరులు పాల్గొన్నారు

## కుష్టు వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి



**నూతనకల్..జనవరి 31 ప్రభాతవార్త..**

. కుష్టు వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సర్పంచ్ ఇమ్మడి జయకుమార్ అన్నారు. శనివారం మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామంలో కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ లావుడ్య చరణ్ నాయక్ తొణుకునూరు సైదులు గౌడ్ గంగాధరి అఖిల వైద్య సిబ్బంది సీతా రాంరెడ్డి కె రజిని రజిత ఆశకార్యకర్త స్వరూప తదితరులు ఉన్నారు.

## కర్ల రాజేష్ సంతాప సభను విజయవంతం చేయాలి

**నూతనకల్..జనవరి 31 ప్రభాతవార్త..**



లాక్ అప్ డెత్ లో మృతి చెందిన కోదాడ నియోజకవర్గ ప్రాంతానికి చెందిన కర్ల రాజేష్ సంతాప సభను ఈనెల 2న నూతనకల్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుద్దు రామకృష్ణ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో మాట్లాడుతూ ఇట్టి సంతాప సభకు ముఖ్య అతిథులుగా మందకృష్ణ మాదిగ హాజరవుతారని తెలిపారు. మండలంలోని మేధావులు ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి పరశురామ్ గంగాధరి లక్ష్మీ శ్రీకాంత్ మాదాసు దయాకర్ నకిరేకంటి మనోజ్ బాసిపాక శ్రీకాంత్ మిరియాల ప్రవీణ్ దినేష్ గణేష్ విజయ్ సురేష్ అన్వేష్ తదితరులున్నారు.

## ఉత్తమ విద్యుత్ అధికారి పురస్కార గ్రహీత ఏఈకి యాదవ సంఘ నేతలు సన్మానం

చౌటుప్పల్, జనవరి 31 (ప్రభాతవార్త)

విశేష ప్రతిభ కనబరిచిన చౌటుప్పల్ విద్యుత్ శాఖ ఏఈ సతీష్ కుమార్ యాదవ్ భువనగిరి జిల్లా కేంద్రంలో 77వ గణతంత్ర వేడుకలలో జిల్లా స్థాయి ఉత్తమ అధికారి పురస్కారంను జిల్లా కలెక్టర్ హనుమంత రావు, జిల్లా ఎస్పి ఆకాంక్ష యాదవ్ ల చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా శనివారం చౌటుప్పల మండల, పట్టణ యాదవ సంఘ కమిటీ మండల అధ్యక్షుడు చినుకని మల్లేశం యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ సతీష్ ను కలిసి అభినందనలు తెలిపారు. ఉత్తమ అధికారి పురస్కారంను రావడంపట్ల హర్షంవ్యక్తపరుస్తూ



శాలువతో ఘనంగా సన్మానం చేసి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో గుండెబోయిన అయోధ్య యాదవ్, చిలకల శ్రీనివాస్ యాదవ్, నల్ల పర్వతాలు యాదవ్,గంగనబోయిన వెంకటేష్ యాదవ్,గజ్జి పాండు యాదవ్,నల్ల గణేష్ యాదవ్, ఆవుల ఏసు యాదవ్, ఆవుల మల్లయ్య యాదవ్, గుండెబోయిన వేణు యాదవ్, గుణమోని లింగస్వామి యాదవ్,గుణమోని బాలకృష్ణ యాదవ్, బద్దుల సుధాకర్ యాదవ్, మెండె మల్లేష్ యాదవ్, ఎం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఛలో ఢిల్లీ ధర్నా విజయవంతం చేయాలి

.. పీఆర్టీయూ గోడ పత్రిక ఆవిష్కరణ

పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు తంగెళ్ల జితేందర్ రెడ్డి

సూర్యాపేట టౌన్, జనవరి 31, ప్రభాతవార్త:

ప్రభుత్వ సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత ఉపాధ్యాయ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5 వ తేదీన నిర్వహించ తలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షులు తంగెళ్ల జితేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తీగల నరేష్ లు కోరారు. పీఆర్టీయూ సూర్యాపేట జిల్లా కార్యాలయం ముందు శనివారం గోడ పత్రిక ను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు . ఉపాధ్యాయులు వేలాదిగా తరలి వచ్చి ఇట్టి సామూహిక ధర్నా కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు టెట్ రద్దుతో పాటు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని వారు కోరారు. దేశం నలుమూలల నుండి పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు హాజరవుతున్నారన్నారు. సూర్యాపేట జిల్లా నుండి కూడా భారీ ఎత్తున ఉపాధ్యాయులు హాజరు కావాలని కోరారు.



ఈ కార్యక్రమంలో క్రమశిక్షణ కమిటీ రాష్ట్ర వైస్ చైర్మన్ బొల్లికొండ కోటయ్య, మాజీ గౌరవ అధ్యక్షులు కందుకూరి శివశంకర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దండుగుల యల్లయ్య, మేకల రాజశేఖర్, గంజి శంకర్, వివిధ మండల శాఖల అధ్యక్షులు ఊట్కూరు వెంకటరెడ్డి, ఉల్లెందుల సైదులు, తంగేళ్ల వాసుదేవరెడ్డి, కాసం చక్రధర్, మండలాల ప్రధాన కార్యదర్శులు నంద్యాల చౌదరి రెడ్డి, పొదిల రవీందర్, జలగం పురుషోత్తం, మడిపల్లి కిరణ్, చిత్తలూరు శ్రీరాములు జిల్లా ఉపాధ్యక్షులు చోడవరపు నాగరాజు, చిట్యాల సతీష్, గుణగంటి సురేందర్, సీనియర్ బాధ్యులు సాదే లక్ష్మీ నారాయణ, బానోత్ బాలాజీ, కంచర్ల మాధవరెడ్డి, గుండగాని రమేష్ ల్, రణబోతు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు...

## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజం

సూర్యాపేట టౌన్, జనవరి 31, ప్రభాతవార్త

:ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజమని సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ సీహెచ్.హన్మంత రెడ్డి అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన సూర్యాపేట మున్సిపాలిటీ ఆపరేటర్ గ్రేడ్ త్రీ ఇర్ల వెంకన్న ఉద్యోగ పదవి విరమణ మహోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఉద్యోగ బాధ్యతలలో ఉన్నప్పుడు చేసిన సేవలు పదవి విరమణ పొందిన రోజు గుర్తుకొస్తాయని అన్నారు.ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదని అన్నారు. ఇర్ల వెంకన్న తనకు కేటాయించిన విధులలోఅంకిత భావం, నిబద్ధతతో అందించిన సేవలు అభినందనీయమని అన్నారు.38 సంవత్సరాలుగా మున్సిపల్ వాటర్ సప్లై విభాగంలో అత్యున్నత సేవలు ప్రజలకు అందించారని అన్నారు.ఆయన శేష జీవితం భగవంతుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో ఉండాలని



ఆకాంక్షి చారు. అనంతరం ఇర్ల వెంకన్న లక్ష్మీ దంపతులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ సత్యరావు, ఏఈ తిరుమలయ్య, టిపిఓ సోమయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు వెలుగు వెంకన్న, షఫీ వుల్లా, వాటర్ సప్లై ఇన్చార్జ్ సయ్యద్ సమ్మి, గుండు నాగరాజు, కనుకు రమేష్, తండు వెంకటేష్, దండు నాగరాజు,సోమమ్మ, గంగమ్మ, యూస్ఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన నామినేషన్ల పరిశీలన



చౌటుప్పల్, జనవరి 31(ప్రభాతవార్త

పురపాలక సంఘం 2వ సాధారణ ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమైన నామినేషన్ల పరిశీలన కార్యక్రమం శనివారం ప్రశాంతంగా ముగిసింది. స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో జరిగిన ఈ ప్రక్రియను రెవెన్యూ డివిజనల్ అధికారి వెల్మ శేఖర్ రెడ్డి పర్యవేక్షి చారు. 20 వార్డుల కు వివిధ పార్టీల నుండి మొత్తం 191 సెట్ల నామినేషన్ పత్రాలను 126 మంది అభ్యర్థులు సమర్పించడం జరిగింది. పరిశీలన అనంతరం అభ్యర్థులు సమర్పించిన ధ్రువీకరణ పత్రాలు, సాంకేతిక అంశాలను నిశితంగా పరిశీలించిన తర్వాత, మొత్తం 126మంది అభ్యర్థుల నామినేషన్లు సక్రమంగా ఉన్నట్లు ఎన్నికల అధికారులు ధ్రువీకరించారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు మధ్య ప్రక్రియను పూర్తి చేశారు. ఎన్నికల నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ, పారదర్శకతకు పెద్దపీట వేసినట్లు ఆర్డీఓ. శేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాం రెడ్డిలు వెల్లడించారు.

## సిపిఐ నుండి 50 మంది తో సిపిఎంలో చేరిక

మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

మిర్యాలగూడ, జనవరి 31 ప్రభాతవార్త



మిర్యాలగూడ సిపిఐ అనుబంధ ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎండి సయ్యద్ ఆధ్వర్యంలో సోమయ్య, రమేష్, వల్లంపట్ల వెంకన్న, మహమ్మద్ అస్రా తోపాటు 50 మంది సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి సమక్షంలో సిపిఎం పార్టీలో చేరారు. వారందరికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పోరాటాల నిర్వహిస్తున్నటువంటి సిపిఎంలో ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయి అనే నమ్మకంతో సిపిఎం పార్టీలో చేరినట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ కాలయాపనతో ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను విస్మరించిందని, ప్రజా హక్కుల సాధన కోసం భవిష్యత్తు లో జరిగే పోరాటాలలో ప్రజలంతా భాగస్వాములు కావాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు రవినాయక్, కోటిరెడ్డి, బాబు, చోటు తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ వార్త



## మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

సూర్యాపేట టౌన్, జనవరి 31, ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం కాంగ్రెస్ నాయకులు 26వ వార్డుకు చెందిన పెద్దగట్టు మాజీ చైర్మన్ కోడి సైదులు యాదవ్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి, ఆయనతో పాటు సుమారు 50 మంది మాతృ సంస్థ అయిన బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్, ట్రై కార్ మాజీ చైర్మన్ బిఆర్ఎస్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ ఇస్లావత్ రామచందర్ నాయక్ రాష్ట్ర కార్యదర్శి వైవి, జిల్లా నాయకులు ఉప్పల ఆనంద్, మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్, 26వ వార్డు నుంచి పార్టీలో చేరిన వారిలో ఆవుల నరేందర్, నోముల శ్రీను, గజ్జి సైదులు, గుండా శ్రీకాంత్, వెంకటరమణ, లింగరాజు, కోడి మధు, వెంపటి గిరి, ధనుంజయ్, శ్రీను, వల్లాల రాము, కరుణాకర్, కృష్ణ, దుర్గయ్య, నాని, చిన్న సైదులు, తదితరులు ఉన్నారు.

## సంక్షేమ అధికారిని సస్పెండ్ చేయాలి




మిర్యాలగూడ,జనవరి 31. ప్రభాతవార్త

మిర్యాలగూడ బీసీ బాలికల కళాశాల సంక్షేమ వసతి గృహ నిర్వాహకురాలు నల్గొండ హాస్టల్ కు డిప్యూటేషన్ ఆర్డర్ తీసుకోని అక్కడికి వెళ్లకుండా ఇక్కడనే ఉంటానంటూ అందుకు రోడ్డెక్కి ధర్నాలు చేయాలంటూ విద్యార్థులను బెదిరిస్తున్న సంక్షేమ వసతి గృహాధికారిణి వెంటనే సస్పెండ్ చేయాలని గిరిజన జిల్లా అధ్యక్షులు దీ రావత్ శీనునాయక్ అన్నారు. శనివారం ఆయన ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాలేం పాటికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతకాలం మిర్యాలగూడ సంక్షేమ బాలికల వసతి గృహంలో పనిచేసిన ఆమె డిప్యూటేషన్ కోరి ఉన్నతాధికారి ఆదేశాల మేరకు ఆర్డర్ పొంది అందుకు అనుగుణంగా నడుచుకోకపోవడంతో పాటు నాకు అన్ని స్థాయిలో అందరూ ఉన్నతాధికారులు తెలుసా అని వారితో మాట్లాడి డిప్యూటే షన్ రద్దు చేయించుకుంటానని అప్పటి దాకా ఇక్కడ తనని కొనసాగించాలంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. వెంటనే ఆమెను సస్పెండ్ చేసి విద్యార్థుల ప్రశాంతత విద్యాభ్యాసానికి సహకరించాలన్నారు. ఆయన వెంట లావూరి రామారావు, సూర్య నాయక్, హుస్సేన్ నాయక్, తాళ్లపల్లి ప్రభుదేవా, నరేష్ తదితరులున్నారు.

## రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు నియమాలను పాటించాలి

**మేళ్ళచెరువు జనవరి 31ప్రభాతవార్త:**



స్థానిక మైహోమ్ ఇండస్ట్రీశయస్ మహా సిమెంట్ ప్రాంగాణంలో 37 వ జాతీయ రోడ్డు భద్రతా వారోత్స వాలా ముగింపు సభలో డిప్యుటీ ట్రాన్స్పోర్ట్ కమీషనర్ యన్. శ్రీవాణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రతిరోజు రోడ్డు భద్రత నియమాలను నిబంధనలు నిబంధనలు పాటించి రోడ్డు ప్రమా దాలను నివారించాలని కోరారు. ఈ సందర్భంగా జరిగిన వివిధ కార్య క్రమాలలో గెలుపొందిన వారికీ బహుమతులను అందచేశారు. తొలుత జ్యోతి ప్రజ్వలన ప్రతిజ్ఞ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో అధి కారులు నందనముడి శ్రీనివాసరావు, జయప్రకాశ్ రెడ్డి, లావణ్య, జిలానితో పాటు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు కార్మికులు కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

## నేడు దిర్శించర్లలో కర్ల రాజేష్ సంతాప సభ

**ముఖ్య అతిథిగా రానున్న మంద కృష్ణ మాదిగ**



**నేరేడుచర్ల జనవరి 31 ప్రభాతవార్త** నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామంలో ఫిబ్రవరి 1న నిర్వహించె లాకప్ డెత్ కు గురై మరణించిన దళిత బిడ్డ కర్ల రాజేష్ సంతాప సభ కు ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా రానున్నారని, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు, హుజూర్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి సొట్ట నరేంద్ర బాబు తెలిపారు, ఆయన శనివారం సాయంత్రం మండలంలోని దిర్శించర్ల గ్రామంలో మాట్లాడుతూ చేయని తప్పుకు పోలీసులు లాక్ అప్ డెత్ రాజేష్ బలైనాడని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు నేరేడుచర్ల పాలకీడు మండలాల ఎమ్మార్పీఎస్ , ఎం ఎస్ పి,నాయకులు కార్యకర్తలు దళితులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ నాయకులు ఇంజమూరి మల్లయ్య ఎడవల్లి చంద్రయ్య, ఇంజమూరి పున్నయ్య నేరేడుచర్ల మండల అధ్యక్షులు అరుణ్, పాలకీడు మండల అధ్యక్షుడు పోతుగంటి మధు, మిడతపల్లి శ్రీను, దూరపల్లి వెంకటేశ్వర్లు, మాతంగి సతీష్, పెద్దపంగ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్క్రూటీ ని పూర్తి

**293 నామినేషన్లు సక్రమంగా ఉన్నట్లు ప్రకటన ఫిబ్రవరి 3న నామినేషన్ల ఉపసంహరణ**



**హుజూర్ నగర్ టౌన్, జనవరి 31, ప్రభాతవార్త :**ఫిబ్రవరి 11న జరిగే హుజూర్ నగర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా నిన్న నామినేషన్లు పూర్త యిన తర్వాత శనివారం మున్సి పల్ ఎన్నికల అధికారులు పట్టణంలోని 28 వార్డులలో దాఖలైన వివిధ పార్టీల, ఇండి పెండెంట్ అభ్యర్థుల నామినేషన్ల ను క్షుణ్ణంగా పరిశీలించారు. హుజూర్ నగర్ మున్సిపాలిటీ లోని మొత్తం 28 వార్డులకు కలిపి 293 నామినేషన్లు రాగా అన్ని నామినేషన్ లు సక్రమంగా ఉన్నట్లు స్క్రూటిని ని అనంతరం వారు ప్రకటించారు. ఇక ఫిబ్రవరి 3న నామినేషన్ల ఉప సంహరణ కు అవకాశం ఉన్నట్లు అధికారు లు తెలిపారు. అలాగే నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో ఉన్న అభ్య ర్థులతో ఫిబ్రవరి 11 న మున్సి పల్ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు.

## ప్రతిపక్ష నేతలపై కక్ష సాధింపు తగదు

**టిఆర్ఎస్ పార్టీ నియో జకవర్గ సమన్వయ కర్త ఒంటెద్దు నరసింహా రెడ్డి**

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 31, ప్రభాత వార్త** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న ప్రతిపక్ష నేతలపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని బి ఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సమ న్వయకర్త ఒంటెద్దు నర సింహారెడ్డి అన్నారు. శనివారం హుజూర్ నగర్ లో బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో నియోజక వర్గ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించి అనంత రం ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ బి ఆర్ ఎస్ అధినేత మాజీ సీఎం కేసీఆర్ కు సిట్ విచారణ పేరు తో నోటీసులు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ హేయమైన చర్య గా అభివర్ణించారు మున్సిపాలిటీ లో ప్రభుత్వ వ్యతిరేకత పెరిగి ఎక్కడ ఓడిపోతామోననే ఓట మి భయంతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని అన్నారు. కృష్ణ గోదావరి నీటి వాటాలో తెలంగా ణ కు అన్యాయం, జరుగుతుం టే కాంగ్రెస్ పార్టీ దానిపై పోరాటం చేయడం లో వైఫల్యం చెందింద న్నా రు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కు పోరాటం చేసిన తెలంగాణ గాంధీ కేసీఆర్ అని, అలాంటి గొప్ప వ్యక్తికి వేధించ టం కోసం నోటీసులు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న చిల్లరి రాజకీయ మేనని అన్నారు. బొగ్గు కుంభకో ణాన్ని బయటకి తీసినందు కే కాంగ్రెస్ పార్టీ అక్రోషంతో కెసిఆర్ కు ఫోన్ ట్యాప్ అంటు విచారణ కు రావాలంటూ దర్యాప్తు సంస్థల ను వాడుకుంటున్నారని అన్నారు. ఓ



మీడియా సంస్థ సీఎం రేవంత్ రెడ్డికి అనుకూ లంగా వ్యవహరిస్తూ మంత్రులపై వార్తలు రాయించడం కూడా కాంగ్రెస్ పార్టీలో వర్గపోరేనని అన్నారు రేవంత్ రెడ్డి బామ్మర్దికి సుజన్ రెడ్డి బొగ్గు గనుల లీజు కట్ట పెట్టేందుకు కుట్రలో భాగంగా అడ్డు వస్తున్న ఇద్దరు మంత్రుల ను మీడియా సంస్థలను అడ్డు పెట్టుకొని వార్తలు రాయించిన ఘనత కూడా సీఎం రేవంత్ రెడ్డి కే దక్కుతుందన్నా రు. కెసిఆర్ ను విచారణ కి పిలవడాన్ని నిర సిస్తూ ఆదివారం నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండల కేంద్రా ల్లో, నిరసన కార్యక్రమాలు చేపట్టాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కొప్పుల సైదిరె డ్డి జక్కుల నాగే శ్వర రావు, బెల్లంకొండ అమర్ గౌడ్, కే.ఎల్.ఎన్.రెడ్డి, వీరమల్ల సుందరయ్య, తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ ఎన్నికల్లో పొత్తు ఖరారు

**కాంగ్రెస్ సిపిఐ సిపిఎం మధ్య కుదిరిన ఒప్పందం**

**మున్సిపల్ ఎన్నికల్లో బరిలో ఉమ్మడిగా ముందుకు**

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 31, ప్రభాతవార్త :** ఫిబ్రవరి 11 నిర్వహించే మున్సి పల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీతో సిపిఐ సిపిఎం పార్టీలకు పొత్తు కుదిరినట్లు కమ్యూ నిస్టు నాయకులు శనివా రం తెలిపారు. మున్సిపాలి టీ లో మొత్తం 28 వార్డుల కు గాను అధికార కాంగ్రెస్ పార్టీ 25 వార్డుల లో పోటీ చేసేందుకు సిద్ధం కాగా, సిపిఎం పార్టీకి పట్టణంలో ని 6 వ వార్డు, సిపిఐ పార్టీకి 10, 17 వ వార్డులు కేటాయించినట్లు తెలిపారు. శుక్రవారం రాత్రి హుజూర్ నగర్ పట్టణంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మున్సి పల్ ఎన్నికల ఇన్చార్జిలు గా పరిశీలకులుగా నియమించి న ముఖ్య నాయకులతో సమా వేశం నిర్వహించి సిపిఎం పార్టీకి ఒక స్థానం, సిపిఐ పార్టీకి రెండు స్థానాలు ఇచ్చేందుకు నిర్ణయిం చినట్లు పేర్కొన్నారని ఆ పార్టీకి చెందిన నాయకులు తమకు తెలియజేసినట్లు కమ్యూనిస్టు నాయకులు పేర్కొన్నారు. అయి తే పట్టణంలో 28 వార్డుల గాను అనేక వార్డులలో కాంగ్రెస్ కమ్యూనిస్టు నాయకులు భారీగా నామినేషన్ లు వేసి టికెట్ ఆశిస్తున్న పరిస్థితి ఉన్న నేపథ్యంలో బి ఫామ్ దక్కక ఇండిపెండెంట్లుగా నైనా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్న పార్టీ నాయకులను పిలిచి మాట్లాడి వారిని ఒప్పించి ఫిబ్రవరి 3 వర కు నామినేషన్ల ఉపసంహరిం చేలా ఆ దిశగా పొత్తుల భాగ స్వామ్యమైన అధికార కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీల నాయకు లు ప్రయ త్నిస్తున్నట్లు తెలిసిం ది.

## బిఆర్ యస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యగలరు

**కిష్టపాటి అంజి రెడ్డి**



**పాలకవీడు జనవరి 31 ప్రభాతవార్త** కెసిఆర్ కి సిట్ నోటీసులు ఇవ్వడాన్ని విచారణకు పిలవడాన్నీ తీవ్రంగా ఖండిస్తున్నాం. అని పాలకవీడు బిఆర్ యస్ మండల పార్టీ అధ్యక్షుడు కిష్టపాటి అంజి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, కెసిఆర్ ను ప్రతీకార కక్ష పూరితమైన రాజకీయాలలో భాగంగా రేవంత్ సర్కార్ విచారణకు పిలుస్తోంది అని ఆరు గ్యారెంటీలు అమలు చేయుటం చేతకాక పరిపాలన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి సింగరేణిలో జరిగిన ఆరువేల కోట్ల స్కాంను పక్కదారి పట్టించడానికి ప్రజల దృష్టిని మళ్ళించడానికి ఈ నోటీసులు ఇవ్వడం జరిగింది ఈ నోటీసులు ఇచ్చి కేసీఆర్, ని విచారణకు పిలవడాన్ని నిరసిస్తూ పాలకవీడు మండల కేంద్రంలో నిరసన రేపు అనగా 01022026 నాడు ఉదయం 11 గంటలకు ప్రభుత్వ దిష్టిబొమ్మల దహనం నిరసన ప్రదర్శన ఉన్నది కావున మండల బీఆర్ఎస్ పార్టీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు తదితర ముఖ్య నాయకులందరూ తప్పకుండా ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొని విజయవంతం చెయ్యగలరు.

## జాన్ పహాడ్ గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన యన్ వి సుబ్బారావు

**పాలకవీడు జనవరి 31, ప్రభాతవార్త**



పాలకవీడు మండలంలోని జాన్ పహాడ్ గ్రామంలో 18, సంవత్స రాలు నిండిన ప్రతి మహిళకి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యన్ వి సుబ్బారావు గ్రామ పంచాయతీ సర్పంచ్ కెలావత్ కవిత కిరణ్ లు కాంగ్రెస్ ప్రభుత్వ పథకం ఇందిరమ్మ చీరలు పంపిణీ, చేశారు ఇట్టి కార్యక్రమంలో,మండల పార్టీ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు ముఖ్యఅతిథిగా విచ్చేసి మహిళలకు వారి చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో జానపహాడ్ గ్రామ సర్పంచ్ కవిత కిరణ్ ఉపసర్పంచ్ సైదాబి సైదులు వార్డు మెంబర్లు, మార్కెట్ డైరెక్టర్ బాలసైద, మహిళా కాంగ్రెస్ జ్యోతి, ఉమా, శ్రీకాంత్, శేషు, మండల బీసీ సెల్ అధ్యక్షులు పేరూరి నాగయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

**మఠంపల్లి. జనవరి 31 ప్రభాతవార్త:**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు. స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి జ్యోతి, అర్చకులు పద్మనాభచార్యులు,రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు,ఆలయ సిబ్బంది,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రథచక్రాలు ఆగిన దిక్కే దేవాలయం, శతాబ్దాల చరిత్ర

### నేడు అర్వపల్లి శ్రీ లక్ష్మీనరసింహుని కల్యాణం

**జాజిరెడ్డిగూడెం, జనవరి 31 (ప్రభాతవార్త)**

:అర్వపల్లి శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి దేవాలయం నేడు జరగనున్న వార్షిక కళ్యాణోత్సవంతో భక్తి శ్రద్ధలతో కళకళలాడుతోంది. వందల ఏళ్ల చరిత్రగల ఈ దేవాలయం ఒకప్పుడు ప్రస్తుత దేవాలయానికి దక్షి ణ భాగంలోని పెద్ద కొండపై వెలసి ఉండేదని పురాణాలు చెబుతున్నాయి. భక్తులు కొండపైకి చేరుకోలేక ఇబ్బందిపడతారనే భావనతో స్వామివారు ఆగ్నేయ దిశలోని చిన్న గట్టుపై వెలిశారట. అక్కడి పట్టణ వాతావరణం ఏకాగ్రతకు భంగం కలిగిస్తోందని, అందువల్ల తనకు రథాన్ని ఏర్పాటు చేయాలని, రథచక్రాలు ఎక్కడ ఆగితే అక్కడే తాను కొలువుంటానని స్వామి స్వప్నంలో కాకతీయ సామంత రాజు అన్నపరాయ గణపతికి ఆజ్ఞాపించినట్లు పురాణగాథ చెబుతోంది. రథం ప్రస్తుత దేవాలయ ప్రాంతానికి వచ్చి ఆగటం, అక్కడే అరే చెట్టు కింద ఉన్న పుట్టలో స్వామివారు సర్పరూపంలో ప్రవేశించడం, ఆ రోజు మాఘ శుద్ధ పౌర్ణమి కావడంతో అక్కడే బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టారని పెద్దలు చెబుతున్నారు. ఉత్సవమూర్తుల ఆవిష్కరణలో గరుడుని సంకేతమే మార్గదర్శకం. ఉత్సవ విగ్రహాల కోసం ఆరా తీస్తుండగా, సమీప కొండపై ఉన్నాయని స్వామివారు సూచించారట. "నా గరుడ పక్షి ఎగురుతూ ఎక్కడ వాలుతుందో, అక్కడే ఉత్సవ విగ్రహాలు ఉంటాయి" అన్న ఆజ్ఞ మేరకు అర్చకులు గరుడుని మార్గాన్ని అనుసరించి విగ్రహాలను కనుగొని దేవాలయానికి తీసుకువచ్చినట్లు స్థానిక పురాణాలు చెబుతున్నాయి. ఆరోజూ కూడా పౌర్ణమి కావడంతో, అప్పటి నుంచి ఆ దినాన్నే కళ్యాణోత్సవ దినంగా పాటిస్తున్నారు. అర్వపల్లి ప్రాంతం పూర్తిగా అడవిలాగా ఉండడంతో, నిత్యపూజల కోసం జాజిరెడ్డిగూడెంలో దేవాలయం నిర్మించారు. ప్రతి సంవత్సరం!!భోగి రోజున కళ్యాణం, సంక్రాంతి రోజున ఉత్సవమూర్తుల ఊరేగింపు అర్వపల్లికి, మాఘ శుద్ధ ఏకాదశి (భీష్మ ఏకాదశి) నుండి మాఘ బహుళ త్రయోదశి వరకు బ్రహ్మోత్సవాలు చేసి, అనంతరం మళ్లీ జాజిరెడ్డిగూడెంలో నిత్యకైంకర్యాలు నిర్వహించడం ప్రత్యేక సంప్రదాయం. స్వామివారి మహిమలు భక్తుల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయి.





కళ్యాణోత్సవంలో అక్షి ంతలు అందుకున్న అవివాహితులకు త్వరగా శుభముహూర్తాలు సిద్ధమవుతాయని, గరుడముద్ద స్వీకరించిన వంధ్యులకు సంతానప్రాప్తి కలుగుతుందని, ఆలయ ప్రదక్షి ణలు మనోభిలాషలు నెరవేర్చుతాయని భక్తుల విశ్వాసం. అర్వపల్లి ఇంటిపేరుతో ఉన్న భరద్వాజ గోత్రికులు 11 తరాలుగా స్వామివారికి పూజలు నిర్వహిస ్తున్నారన్నది ఈ దేవాలయ ప్రత్యేకత. స్వామివారికి ఉప్పునూతల వంశీకులు, మాజీ మంత్రి రామరెడ్డి దామోదర్ రెడ్డి అత్తగారు 750 ఎకరాల భూమిని విరాళంగా ఇచ్చిన విషయం స్థానికులు గర్వంగా చెబుతారు. నేడు జరగనున్న కళ్యాణోత్సవం కోసం అర్వపల్లి దేవాలయం ముస్తాబైంది. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు పూర్తయ్యాయి. దేవాలయ కమిటీ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు, ధాతల సహకారంతో పెద్ద మంటపం ఏర్పాటు చేసి, భక్తుల కోసం మరుగుదొడ్లు నిర్మించి, అన్ని ఏర్పాట్లు సమగ్రంగా పూర్తి చేసినట్లు కమిటీ తెలిపింది.

# పాతగుట్టలో దివ్య వైభవం





**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ్మ నరసింహ స్వామి దేవస్థానం ఆధీనంలోని పాతగుట్ట దేవస్థానం బ్రహ్మోత్సవాల వేళ ఆధ్యాత్మిక కాంతులతో విరాజిల్లింది. గత నాలుగు రోజులుగా వైభవంగా కొనసాగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తుల హృదయాలను భక్తి భావంతో నింపుతూ దివ్యోత్సవ వాతావరణాన్ని సృష్టించాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన హనుమంత వాహన సేవ మరియు గజవాహన సేవలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉదయం హనుమంత వాహనంపై స్వామి,అమ్మవార్లు దర్శనమివ్వగా, రాత్రి గజవాహన సేవలో లక్ష్మీ ్మ నరసింహుడు భక్తులకు దివ్య దర్శనమిచ్చాడు. ఈ సేవల సందర్భంగా ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**తిరువీధుల్లో భక్తి వెల్లువ..**

.పూజల అనంతరం స్వామి,అమ్మవార్లను ఆలయ తిరువీధుల్లో ఘనంగా ఊరేగించారు. వేద పండితులు, రుత్వికులు వేదమంత్రోచ్చారణలు చేస్తూ ముందుకు సాగగా, మంగళ వాయిద్యాలు, భాజాభజంత్రీల నాదాలు ఊరేగింపుకు శోభను చేకూర్చాయి. భక్తులు గోవిందా.. నరసింహా.." నామస్మరణతో తిరువీధులను మార్మోగించగా, ఆధ్యాత్మిక వాతావరణం ఉత్కంఠభరితంగా మారింది.

**కనుల పండుగగా ఊరేగింపు.**

..విభిన్న పారాయణాలు, పుష్పాల అలంకరణలు, వాహనాల వైభవం కలగలిపి సాగిన ఈ ఊరేగింపు ఆద్యంతం కనుల పండుగగా నిలిచింది. స్వామి కరుణాకటాక్షాలు లభించాయని భక్తులు ఆనందోత్సాహాలతో దర్శనానికి తరలివచ్చారు. కళ్యాణ మండపంలో విశేష పూజలుఊరేగింపు అనంతరం కళ్యాణ మండపంలో స్వామివారి పంచసూక్తాలు, పంచోపనిషత్తుల పారాయణం నిర్వహించారు. ఆపై స్వామి-అమ్మవార్లను ఆలయంలోకి తీసుకువెళ్లడంతో ఆ రోజు ఉత్సవ కార్యక్రమాలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో దేవస్థానం అనువంశిక ధర్మకర్త నరసింహ మూర్తి, ఈవో భవానీ శంకర్, డీఈఓ దౌర్భాల భాస్కర శర్మ, ఆలయ ప్రధానార్చకులు కాండూరి వెంకటాచార్యులు, సురేంద్రాచార్యులు, శ్రీనాథాచార్యులు, భరత్ కుమార్ ఆచార్యులుతో పాటు పలువురు అర్చకులు, అధికారులు, వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు. భక్తితో పరవశించిన పాతగుట్టబ్రహ్మోత్సవాల సందర్భంగా పాతగుట్ట ఆలయ పరిసరాలు భక్తి, శ్రద్ధ, సంప్రదాయాల సమ్మేళనంగా మారాయి. ప్రతి సేవలోనూ భక్తుల పాల్గొనడం అధికంగా ఉండటంతో ఉత్సవాలు మరింత వైభవోపేతంగా కొనసాగుతున్నాయి.

## భర్తను చంపిన కేసులో భార్య అరెస్టు

**మాడుగులపల్లి, జనవరి 31ప్రభాత వార్త**

అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని, భర్తను హతమార్చిన కేసులో భార్య, మేనల్లుడి ని అరెస్టు చేశారు. మిర్యాలగూడ డి ఎస్ పి రాజ శేఖర్ రాజు పర్యవేక్షణ లో, రూరల్ సీ ఐ, మాడుగులపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మండలంలోని సీత్యా తండా కు చెందిన, రామావత్ రవి తండ్రి లక్ష్మా (34) ను,గత మంగళవారం ఇంట్లో మృతుడి భార్య లక్షి ్మ, మేనల్లుడు గణేష్ లు కలసి హతమార్చినట్లు నిందితులు ఒప్పుకున్నట్లు నిర్ధారణ కావడం తో శనివారం అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.



## ప్రజావాణి కార్యక్రమం రద్దు జిల్లా కలెక్టర్

**భువనగిరి రూరల్ జనవరి 31 ప్రభాతవార్త**



: తెలంగాణ ఎన్నికల సంఘం మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిన సందర్భంగా కోడ్ అమలులో ఉన్నందున మున్సిపల్ ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు శనివారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. అర్జీదారులు కలెక్టర్ కార్యాలయానికి రావద్దని, ఎన్నికల అనంతరం యధావిధిగా కొనసాగిస్తామని తెలిపారు.

## ఉచిత కంటి పరీక్ష శిబిరం ను సద్వినియోగం చేసుకోవాలి



**బీబీనగర్, జనవరి 31 ప్రభాతవార్త:**

ఉచిత కంటి పరీక్ష శిబిరమును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఉప సర్పంచ్ అరిగే శ్రీధర్ ముదిరాజ్ అన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామపంచాయతీ ఆవరణలో ఎస్ ఎస్ ఐ కేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు కనకబోయిన కిషోర్, కడ్మె వెంకటేష్, కడెం అశోక్, కడెం సంపూర్ణ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ చేస్తున్న సిఐ హనుమంతు

**ఆత్మకూర్ (ఎం) జనవరి 31**




మండల కేంద్రంలోని కామునిగూడెం ఎక్స్ రోడ్ వద్ద శనివారం వాహనాలను సిఐ హనుమంతు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు వాహన పత్రాలు డ్రైవింగ్ లైసెన్స్ దగ్గర ఉంచుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సైదులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేవస్థానం ఈవో, ఆలయ చైర్మన్‌కు శ్రీ వైష్ణవ సమాఖ్య వినతి

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

: యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో సేవలందించే పారాయణ దారులకు పారితోషకం పెంచాలని, వారికి తగిన వసతి, భోజన సౌకర్యాలు కల్పించాలని పట్టణ శ్రీ వైష్ణవ సమాఖ్య దేవస్థానం అధికారులను కోరింది. ఈ మేరకు శనివారం దేవస్థానం కార్యనిర్వహణాధికారి భవాని శంకర్, అనువంశిక ఆలయ ధర్మకర్త బి. నరసింహమూర్తికి పట్టణ శ్రీ వైష్ణవ సమాఖ్య అధ్యక్షుడు కారంపూడి నరసింహాచార్యులు, ఉపాధ్యక్షుడు ముడుంబై డాక్టర్ గిరి కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. బ్రహ్మోత్సవాల సమయంలో ఉదయం నుంచి రాత్రి వరకు నిర్విరామంగా సేవలందిస్తున్న పారాయణ దారులకు ప్రస్తుత పారితోషకం సరిపోవడం లేదని, గతంలో ఎన్నోసార్లు ఈ అంశాన్ని దేవస్థానం దృష్టికి తీసుకువచ్చినప్పటికీ ఇప్పటికీ పరిశీలన దశలోనే ఉందని వారు పేర్కొన్నారు. కనీసం ఈ ఏడాది వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా అయినా పారితోషకాలను పెంచాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, పారాయణ దారులకు శుభ్రమైన వసతి, నాణ్యమైన భోజన సదుపాయాలు కల్పించాలని, సేవా కార్యక్రమాలు సజావుగా సాగేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని కోరారు. ప్రభాతభేరి నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలను కూడా దేవస్థానం అధికారుల దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వైష్ణవ సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

# ఆలేరును రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలి

**ఆలేరు ,జనవరి 31, ప్రభాతవార్త :**

ఆలేరును రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని ఆలేరు రెవిన్యూ డివిజన్ పోరాట సమితి కన్వీనర్ పసుపునూరి వీరేశం అన్నారు. శనివారం ఆలేరు పట్టణ కేంద్రంలోని ఆర్యవైశ్య భవనం వద్ద అఖిలపక్ష కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.గత ఐదు సంవత్సరాలుగా అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో రెవెన్యూ డివిజన్ సాధన కోసం అనేక ఉద్యమాలు చేపట్టినట్లు తెలిపారు. గతంలో బి ఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత, మహేందర్ రెడ్డి స్థానిక గెస్ట్ హౌస్‌లో ప్రెస్‌మీట్ నిర్వహించి ఆలేరును త్వరలోనే రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తామని అధికారికంగా ప్రకటించినప్పటికీ అది అమలు కాలేదని గుర్తు చేశారు. ఫలితంగా గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు వారిని తిరస్కరించారని తెలిపారు. అలాగే గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని మేనిఫెస్టోలో ప్రకటించారని, అయితే అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా



ఇప్పటివరకు ఆ హామీ అమలు కాలేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో, గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో, అలాగే ఇటీవల మున్సిపాలిటీ ఎన్నికల ప్రచార సభల్లో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించడమే తప్ప, ఆ దిశగా ఎలాంటి స్పష్టమైన చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఓట్లు దండుకోవడం కోసం మాత్రమే ప్రతీ ఎన్నికల సందర్భంగా ప్రకటనలు చేయడం కాకుండా, ఇచ్చిన హామీని చేతల్లో చూపించాలని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అఖిలపక్ష కమిటీ డిమాండ్ చేసింది. ఇప్పటికైనా ఆలేరు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరింది. లేనిపక్షంలో మున్సిపల్ ఎన్నికల అనంతరం ఉద్యమ కార్యాచరణ ప్రకటించి, పెద్ద ఎత్తున ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించింది. ఈ సమావేశంలో అఖిలపక్ష కమిటీ కన్వీనర్ పసుపునూరు వీరేశం, కో-కన్వీనర్లు రాచకొండ జనార్ధన్, చెక్క వెంకటేష్, వడ్డెమాను నరేందర్, కంతుల శంకర్, చౌట బోయిన కనకయ్య, కామెడి ఉప్పలయ్య, కల్లెపు వడ్డవయ్య, కమిటీకార్ అశోక్, మోదిగాడి రమేష్, ఎలుగల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు...



**ఆలేరు ,జనవరి 31, ప్రభాతవార్త :**

ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా సెక్రటరీ యాట విజయలక్ష్మి శనివారం మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఆమె పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇన్చార్జ్ పసుల ప్రభాకర్ రెడ్డి, మేకల శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మాజీ ఎంపీపీ క్యాస గల్ల అనసూయ, కొలుపుల హరినాథ్, మాదని ఫిలిప్స్, ఆడెపు బాలస్వామి, మొరిగాడి వెంకటేష్, గ్యాదపాక నాగరాజు, కుండే సంపత్ కుమార్, బింగి రవి, బింగి లత, యాట శివ, మొర్రల సునీత రమణారెడ్డి, మొరిగాడి మాధవి వెంకటేష్, మోతే కనకమ్మ వెంకటేష్ , చింత కింది రేణుక, రాయపురం శ్రీనివాస్, చెక్కిళ్ళ రవీందర్, ఐలి కృష్ణ తదితరులు పాల్గొన్నారు..

## వీరారెడ్డిపల్లిలో కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ క్యాంప్




**తుర్కపల్లి, జనవరి 31 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో శ్రీనిధి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఘట్కేసర్ కు చెందిన జాతీయ సేవా పథకం వాలంటీర్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామ వికాస్ ప్రత్యేక ఏడు రోజుల శిక్షణ సోమవారం రెండో రోజు కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామంలో పర్యావరణ అవగాహన ర్యాలీ నిర్వహించి ,స్వచ్ఛత ,ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు, పచ్చదనం పెంపుదలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఇంటింటి సర్వే నిర్వహించి గ్రామ పరిసరాల్లో పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రీతి జీవన్ మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ తునికి లక్ష్మీరామిరెడ్డి శిబిరానికి పూర్తి సహకారం అందిస్తున్నారని అన్నారు. మధ్యాహ్నం వాలంటీర్స్ పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రం చేసి విద్యా ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఇదే సమయంలో రైతుల కోసం సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి, సహజ పద్ధతులతో స్థిరమైన వ్యవసాయం సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల గెజిటెడ్ హెచ్ఎం సత్యం, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, పాల్గొన్నారు

# పోవమ్మా... పోయి రావమ్మా! వన ప్రవేశం చేసిన సమ్మక్క సారలమ్మ లు....

### ముగిసిన వనదేవతల జనజాతర

**రాజాపేట, జనవరి 31 : ప్రభాతవార్త**

నాలుగు రోజుల వనదేవతల జాతర శనివారం సాయంత్రం ముగిసింది. రాజాపేట మండలంలోని చిన్న మేడారం వల్లూరు మేడారం లక్ష్మక్క పెళ్లి గ్రామాలలో జరిగిన సమ్మక్క సారలమ్మ జాతర ముగిసింది. తల్లి కూతుళ్ళ మన ప్రవేశంతో కార్యక్రమం ముగిసినట్లు నిర్వాహకులు చెప్పారు. సాంప్రదాయంగా సమ్మక్క సారలమ్మను నిర్వాహకులు ఆలయ పూజారులు వన ప్రవేశం చేయించారు. ఆది పరాశక్తులైన సమ్మక్క సారక్క వనదేవతల జాతర అత్యంత భక్తి శ్రద్ధలతో శనివారం రాజాపేట మండలంలోని చిన్నమేడారంలో ముగిసింది. జాతర నిర్వాహకులు వనదేవతలైన సమ్మక్క సారలమ్మ తల్లులకు సాంప్రదాయ పూజలు నిరహించి డప్పు చప్పులు,



శివసత్తుల పూనకాల మధ్య వనప్రవేశం గానించారు. సారలమ్మను కుర్రారం ఏదుల గుట్టలో, సమ్మక్కను బూర్గుపల్లి శివారులోని పులిగుట్టపై వనం ప్రవేశం చేశారు. చిన్నమేడారం నాలుగు రోజుల పాటు పెద్ద మేడారం తరహాలో పూజలు నిర్వహించింగా భక్తులు పెద్ద ఎత్తున వనదేవతలను దర్శించుకొని నిలువెత్తు బంగారం, వసుపు, కుంకుమ, గాజులు, బోనాలు వడిబియ్యాలు సమర్పించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. జాతరకు నలుమూలల నుంచి లక్షలాదిగా భక్త జనం తరలిరాగ గద్దెల ప్రాంగాణం కొలహలంగా మారి భక్తి భావంతో పులకించింది. సల్లంగ దీవించి పోయి రారామ్మ తల్లులారయని భక్తజనం చేతులెత్తి వేడుకొని వెనుదిరిగారు. ఏలాంటి అవాంచనీయ సంఘటనలు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమం ప్రశాంతంగా జరిగినందుకు నిర్వాహకులు సంబంధిత అధికారులకు కృతజ్ఞతలు చెప్పారు.

## దాత సహకారంతో స్మశాన వాటికలో మరమ్మత్తులు

**ఆలేరు, జనవరి 31, ప్రభాతవార్త :**

ఆలేరు పట్టణ కేంద్రంలోని స్మశాన వాటికలో దాత మాజీ కౌన్సిలర్ సంఘ భూపతి సహకారంతో మరమ్మత్తులు చేపట్టారు మున్సిపాలిటీ పరిధిలోని సబ్ స్టేషన్ పక్కన ఉన్న స్మశాన వాటికలో వీధి దీపాలు లేకపోవడం వల్ల అంత్యక్రియలు నిర్వహించడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని ఆయన గమనించి స్మశాన వాటిక గ్రామానికి దూరంగా ఉండటంతో పాటు అక్కడ చీకటి ఎక్కువగా ఉండటం కంపచెట్లు విపరీతంగా పెరగటం ముళ్ళు గాజు పెంకులు చెత్త చెదారం పేరుకుపోవడం వల్ల కాలినడకన కూడా కష్టంగా మారిందని స్థానికుల ఆవేదన మేరకు సొంత నిధులతో మరమ్మత్తు పనులను చేయించారు ఎలాంటి ప్రభుత్వ సహాయం



లేకుండా తన సొంత ఖర్చులతో స్మశాన వాటికలో కరెంటు పోల్లు పాటించి వెలుతున్న ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మంగ నరసింహులు, చెక్క రవికుమార్, కర్రె అజయ్, బంద్రు రాము, కొమ్ము శ్రవణ్,పల్లె రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ కబడ్డీ లో జేతురామ్ తండా యువకుల హవా

**తుర్కపల్లి ,జనవరి 31 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలంలో నిర్వహించిన సీఎం కప్ టోర్నమెంట్ లో భాగంగా కబడ్డీలో మొదటి బహుమతి జేతురామ్ తండా గ్రామ యువకులు కైవసం చేసుకున్నారు. ద్వితీయ బహుమతి మోడల్ స్కూల్ విద్యార్థులు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా జేతురామ్ తండా సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్ మాట్లాడుతూ క్రీడల్లో తండాకు మొదటి బహుమతి రావడం చాలా హర్షించదగ్గ విషయమని అన్నారు. ఇట్టి క్రీడా స్ఫూర్తితో యువకులు రాబోవు కాలంలో మరిన్ని పథకాలను అందుకోవాలని అన్నారు.యువకుల్లో క్రీడా నైపుణ్యాన్ని గుర్తించేందుకు ఇదొక సువర్ణ అవకాశమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సక్కు మోహన్ నాయక్ ,క్రీడాకారులు, యువకులు తదితరులు పాల్గొన్నారు



## మృతి చెందుతూ పలువురికి ప్రాణదానం చేసిన అశోక్ గౌడ్

**రాజాపేట జనవరి 31 : ప్రభాతవా**

రాజాపేట మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన గీత కార్మికుడు తులసి అశోక్ గౌడ్ జనవరి 23న తాటి చెట్టు ఎత్తున క్రమంలో ప్రమాదవశాత్తు జారిపడి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం హైదరాబాద్ యశోద తరలించారు. గీతా కార్మికుడు అశోక్ గౌడ్ కు బ్రెయిన్ డెడ్ కావడంతో జీవన్ దాన సంస్థ కుటుంబ సభ్యులను అవయవదానంపై అవగాహన కల్పించి గీతా కార్మికుడి అవయవాలను సేకరించారు. గీతా కార్మికుడు తనువు చాలిస్తూ మరి కొంతమందికి ప్రాణదానం చేశాడు. మృతుడికి ఇద్దరు కుమారులు భార్య కలరు.



# రాజేష్ మృతికి బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకునే వరకు పోరాటం ఆగదు

**చింతలపాలెం (ప్రభాత వార్త) జనవరి 31 :**



కర్ల రాజేష్ మృతికి బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకునే వరకు పోరాటం ఆగదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. చింతలపాలెం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గొల్లపూడి రాకేష్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీలో అఖిలపక్ష నాయకులతో నిర్వహించిన మాదిగల మహాసభకు మందకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ల రాజేష్ లాకప్ డెత్ ఘటనపై ఉత్తమ్ దంపతులు మోనం వీడాలని, లేదంటే రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలకు రావాలని మంద కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. కర్ల రాజేష్ మరణానికి కారకులైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని ఉత్తమ్ దంపతులే కాపాడుతున్నారని ఆయన ఆరోపించారు. కర్ల రాజేష్ మృతికి నూటికి నూరుశాతం పోలీసులే కారణమని, అక్రమ నిర్బంధం, చిత్రహింసల వల్లే చనిపోయాడని, అందుకు సంబంధించిన బలమైన సాక్ష్యాలు తమ వద్ద ఉన్నాయన్నారు. రాజేష్‌ను చట్టవిరుద్ధంగా కస్టడీలోకి తీసుకుని, తీవ్రంగా చిత్రహింసలు పెట్టడం వల్లే ఆరోగ్యం క్షీణించి మరణించాడని అన్నారు. కోదాడ రూరల్ సీఐని సస్పెండ్ చేసిన పోలీసు ఉన్నతాధికారులు, ప్రధాన బాధ్యుడైన ఎస్సై సురేష్ రెడ్డిని మాత్రం సస్పెండ్ చేయడం లేదని విమర్శించారు. సురేష్ రెడ్డిని కాపాడుతున్నది ఉత్తమ్ దంపతులేనని ఆరోపించారు. కర్ల రాజేష్ మృతి చెంది సుమారు 70 రోజులు పైగా గడిచినప్పటికీ లాకప్ డెత్ అంశంపై వారు స్పందించకపోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ఇది లాకప్ డెత్ కాదని పోలీసు శాఖ బహిరంగంగా ప్రకటించాలని లేదా లాకప్ డెత్ అని అంగీకరిస్తే కారకులైన పోలీసులను తక్షణమే సస్పెండ్ చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో ఇప్పటివరకు జరిగిన లాకప్ డెత్ కేసుల్లో పోలీసులకు శిక్షలు పడని పరిస్థితిని ప్రస్తావిస్తూ, రంగనాథ్ మిశ్రా కమిషన్ నివేదికను గుర్తు చేశారు. ఈ కేసులో కూడా సాక్ష్యాలు మాయం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. అయినప్పటికీ ఎమ్మార్పీఎస్ ప్రతిరోజూ కొత్త సాక్ష్యాలను వెలికి తీస్తుందని తెలిపారు. కర్ల రాజేష్ మృతికి బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకునే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఫిబ్రవరి 5న సూర్యాపేటలో "ఛలో సూర్యాపేట"కు పిలుపునిస్తూ, మాదిగలతో పాటు ఇతర సామాజిక వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. జాతీయ అధికార ప్రతినిధి బొర్ర భిక్షపతి మాదిగ , లీఓశి జాతీయ నాయకులు వేల్పుల సూరన్న, లీఓశి రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు, నియోజక వర్గ ఇంచార్జ్ బచ్చలకూరి ప్రసాద్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బాల చంద్రుడు, చిలక యేసు, బిఆర్ఎస్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ పోల్నెడి శ్రీనివాసరావు, బీజేపీ మండల అధ్యక్షులు విజయ్, గిరిజన హక్కుల సమితి నగేష్ రాథోడ్, జియాలుద్దీన్, గ్రామ అధ్యక్షుడు చింత్రియాల గోపి, గోవిందు నరేష్ మాదిగ, బచ్చలకూరి ప్రసాద్, రవి, చిలక ఏసు, సురేందర్, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధులు వారి భాష తీరును మార్చుకోవాలి

**నల్లబెల్లి, జనవరి 31, ప్రభాతవార్త**



భారత రాజ్యాంగం పట్ల విశ్వసనీయతతో రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు ప్రజాస్వామ్య వ్యవస్థలో మర్యాదపూర్వకంగా మాట్లాడే విధానాన్ని కొనసాగించాలి తప్ప అహంకారపూరిత భాషను మాట్లాడే విధానాన్ని మార్చుకోవాలని బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. హుజరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి లాంటి అగ్రకుల అహంకారం గల ఎమ్మెల్యేలకు ప్రజాస్వామ్య వ్యవస్థలో చోటు లేకుండా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల చేత ఎన్నుకోబడిన శాసనసభ్యులు ప్రజాప్రతినిధులు హుందాగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్యానికి వన్నె తెచ్చే విధంగా ఉండాలే కానీ రోత పుట్టించే విధంగా ఉండకూడదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్ జిల్లా వీణవంక మండలం కేంద్రంలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతర కు సంబంధించిన కార్యక్రమంలో అక్కడి శాసనసభ్యుడు పాడి కౌశిక్ రెడ్డి కుటుంబ సమేతంగా సమ్మక్క సారలమ్మలను దర్శించుకునే సందర్భంలో ప్రజాస్వామికంగా వివరిస్తూ జాతరను అవహేళన చేసే విధంగా బూతులు మాట్లాడుతూ వ్యవహరించి రోడ్లమీద బయట ఇంచి ప్రజలకు అసౌకర్యాన్ని కల్పించడమే కాకుండా ప్రయాణికులకు భక్తులకు అసౌకర్యం కలగకుండా పోలీసులు నిర్వహిస్తున్న వారి విధులను ఆటంక పరుస్తూ చెప్పరాని విధంగా దుర్భశలాడటం తోపాటు జిల్లా ఎస్పీకి మతం రంగు పులిమి మాట్లాడడం ఆటవిక వేషాలకు నిదర్శనం అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు గెలిపించిన ప్రజాప్రతినిధులు శాసనసభ్యులు ఇలాంటి దుర్భసలాడే విధంగా మాట్లాడడం ఇటీవల ఫ్యాషన్ అయిపోయింది అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో హుందాతనంగా మర్యాదకరంగా ప్రవర్తించే ఎమ్మెల్యేలలో మొదటి వరుసలో రేవూరి ప్రకాష్ రెడ్డి ఉంటారని ఆయన గుర్తు చేశారు. ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిపోయిన అభ్యర్థులను కూడా ఈ జిల్లాలోని ఒకరిద్దరి ఎమ్మెల్యేలు తీవ్ర పరిషత్ పదజాలంతో బండబూతులతో తిట్టడం తీవ్రమైన అంశం అన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో ఆరుసార్లు గెలిచిన మద్ది కాయల ఓంకార్ తర్వాత గెలిచిన వ్యక్తి రేవూరి ప్రకాష్ రెడ్డి అని తమదైన శైలిలో నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి ఉండి ప్రజలతో కేదార్తో అధికారులతో హుందాగా వ్యవహరిస్తున్నారు. నర్సంపేట నియోజకవర్గంలో మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి స్థానిక సంస్థల్లో ఓడిపోయిన అభ్యర్థులను మండలాల వారిగా తిరిగి స్వయంగా కలిసి వారికి భరోసా ఇవ్వడం మంచి పరిణామం అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజా జీవితంలో ఉండేవారు హుందాతనంగా మర్యాదగా వ్యవహరిస్తే ప్రజాస్వామ్యం కాపాడిన వాళ్ళమవుతామన్నారు ఇలాంటి బూతు పురాణాలు వల్లించే ప్రజాప్రతినిధులు ఎంతటి వారైనా సరే వారి చర్యలకు ప్రజాస్వామిక వాదులు ప్రగతిశీల శక్తులు ఖండించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో సైతం అలాంటి వ్యక్తులకు చట్టసభల్లో కూర్చునే అవకాశం లేకుండా చేయాలని ఆయన దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య. అనగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు పరికి కోర్నెల్. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పరికిరత్నం సిపిఐ మండల కార్యదర్శి కడియాల క్రాంతి కుమార్. మాటూరి హరీష్ బూస కుమారస్వామినాగేల్లిసురేష్. పాల్గొన్నారు.

# తు..తు.. మంత్రంగా పౌరహక్కుల దినోత్సవం

## -ప్రతి నెల తప్పనిసరి నిర్వహించాలని కలెక్టర్‌కు వినతి

**నల్లబెల్లి, జనవరి 31, ప్రభాతవార్త**

ప్రతి నెల చివరి రోజు నిర్వహించే పౌర హక్కుల దినోత్సవం కొంతమంది అధికారులు చిన్న చూపు చూస్తూ నిర్వహించడం లేదని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని శనివారం సబ్ పోస్ట్ ఆఫీస్ ద్వారా జిల్లా కలెక్టర్ సత్య శారదకు రిజిస్టర్ పోస్టు ద్వారా వినతి పత్రాన్ని పంపించినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వరంగల్ జిల్లాలోని 13 మండలాల్లో ప్రతి నెల చివరి రోజు నిర్వహించాల్సిన పౌర హక్కుల దినోత్సవం రెవెన్యూ శాఖ ద్వారా నిర్వహించే క్రమంలో ఈ కార్యక్రమం కొన్ని మండలాలలో నిర్వహించకపోగా మరికొన్ని మండలాలలో సంబంధిత అధికారులు తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని మండలాలలో ఈ కార్యక్రమం నిర్వహించడం లేదని ఈ కార్యక్రమానికి విధిగా హాజరుకావాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ తోపాటు జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఉన్నప్పటికీ ఈ కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించకపోవడం పట్ల ఆంతర్యం ఏమిటి అని ఆయన సూటి ప్రశ్న వేశారు. ఎస్సీ ఎస్టీలకు సంబంధించి అంటరాని తనం అస్పృశ్యత ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించారు.

# దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



**తల్లాడ, జనవరి 31, ప్రభాతవార్త**

ఫిబ్రవరి 12న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఏ. వెంకన్న పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన తల్లాడలో శనివారం పఠాన్ నాగుల్‌మీరా అధ్యక్షతన జరిగిన ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయుసిఐ) తల్లాడ ఏరియా కమిటి సమావేశంలో వెంకన్న మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా తెచ్చి కార్మికులను కట్టుబానిసలను చేయడం కోసం మోడి ప్రభుత్వం పూనుకుంటుందని ఆరోపించారు. ఈ చట్టాలను అమలుచేయకుండా అసెంబ్లిలో తీర్మానం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో సంఘటిత, అసంఘటిత కార్మిక వర్గం పాల్గొనాలని వారు కోరారు. సమ్మె విజయవంతం కోసం కరపత్రాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు డి. శ్రీనివాసరావు, షేక్ లాల్‌మియా, సిహెచ్. రాఘవ, జి. నాగేశ్వరరావు, కిషోర్, టి. శ్రీను, కె. నర్సిరావు, జి. రామారావు, ఉపేందర్, షేక్ బడేమియా, వెంకటేశ్వర్లు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త వెంకట గిరి రోడ్డులో డోజర్‌తో చెత్త తొలగింపు



**తల్లాడ, జనవరి 31, ప్రభాతవార్త**

మండల పరిధిలోని బిల్లుపాడు నుంచి కొత్త వెంకటగిరి వెళ్ళే రోడ్డు అధ్వాన్నంగా ఉండటంతో సర్పంచ్ దీవెల వెంకటేశ్వరరావు డోజర్‌తో రోడ్లను శుభ్రం చేయించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రోడ్డుకు రెండు వైపులా చెత్తా చెదారంతో పాటు ముళ్ళ కంచెతో ప్రజలు ఇబ్బందులు పడుతుండగా ఎన్నికల ముందు రోడ్డును రెండు ప్రక్కల శుభ్రం చేయిస్తామని హామి ఇచ్చిన నేపథ్యంలో శనివారం డోజర్‌తో శుభ్రం చేయించడంతో పాటు వీధి దీపాలు కొత్తవి అమర్చడంతో కొత్త వెంకటగిరి గ్రామం శుభ్రతలో ఆదర్శంగా నిలిచింది. మిగిలిన రోడ్లను కూడా త్వరలో డోజర్ ద్వారా చెత్తా చెదారం తొలగించి పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రుద్రాక్ష రామకృష్ణాచారి, కార్యదర్శి షేక్ మీరా పాల్గొన్నారు.

# మల్లవరంలో ఉచిత పశు వైద్య శిబిరం ప్రారంభం

**తల్లాడ, జనవరి 31, ప్రభాతవార్త**



మండల పరిధిలోని మల్లవరం గ్రామంలో పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశు వైద్యశిబిరాన్ని సర్పంచ్ కటికి కిరణ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పశువులకు ఈ ఉచిత వైద్య శిబిరం ఎంతో దోహదపడుతుందని రైతులు తమ పశువులను వైద్య శిబిరానికి తీసుకువచ్చి వైద్య పరీక్షలు అందించాలని కోరారు. మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఎండి. అనాస్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి గ్రామపంచాయితీలో రైతు మిత్ర ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా పశువులకు రక్త పరీక్షలు, దూడలకు నట్టల మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అద్దంకి యశోద, డాక్టర్ రుబేనా, జేఈఓలు నాగరాజు, వరలక్ష్మి, గోపాలమిత్రలు డి. తిరుపతిరావు, ఆర్. లక్ష్మణరావు, డి. వెంకటేశ్వర్లు, జి. రమేష్, సూపర్‌వైజర్ శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై ఆటో డ్రైవర్లకు అవగాహన

మద్దిరాల జనవరి31(ప్రభాతవార్త:



రోడ్డు భద్రత మాసత్సవాలు లో భాగంగా మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై వెళ్తున్న ఆటో డ్రైవర్లకు ద్విచక్ర వాహనదారులకు స్థానిక ప్రజలకు ఎస్ ఐ వీరన్న ప్రమాదాల నివారణ పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులు రోడ్లపై ఏర్పాటు చేసిన గమనిక బోర్డులు గుర్తులను గమనిస్తూ వాహనాలను జాగ్రత్తగా నడుపుతూ వెళ్లాలని ప్రతి ఒక్కరు సీటు బెల్టు హెల్మెట్ పెట్టుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఆటో డ్రైవర్లు ప్రజలు పాల్గొన్నారు

## పౌర హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

డిప్యూటీ తహసీల్దార్ కళ్యాణ్

భువనగిరి రూరల్ జనవరి 31 ప్రభాతవార్త:



రాజ్యాంగం మనకు కల్పించిన హక్కుల పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని భువనగిరి మండల డిప్యూటీ తహసీల్దార్ కళ్యాణ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని చీమలకొండూరు గ్రామ సర్పంచ్ పల్లెర్ల అంజయ్య అధ్యక్షతన నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవం లో ముఖ్య అతిథులుగా హాజరైన కళ్యాణ్, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్ లు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు.గ్రామంలో అదనంగా 20 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, స్మశాన వాటిక సమస్యలు పరిష్కారం, ఎస్సీ కాలనీలో మురికి కాలువ నిర్మాణానికి, మంచినీటి సరఫరాకు నిధులు మంజూరు చేయాలని సర్పంచ్ అంజయ్య కోరారు. ఈ సమావేశంలో సామాజిక కార్యకర్త కొండరి వెంకటేష్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రమాదేవి, భువనగిరి రూరల్ ఏఎస్సై అశోక్,గ్రామ పరిపాలన అధికారి బోట్ల రమేష్, వసతి గృహాల సంక్షేమ అధికారి నాగసైదులు, ఎం ఎల్ హెచ్ పి దివ్య , ఆశావర్కర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## డాలర్లు మాయం ఘటనపై శాఖాపరమైన చర్యలు

ఇద్దరు సిబ్బంది సస్పెన్షన్, పర్యవేక్షకులకు చార్జ్ మెమోలు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

దేవస్థానం ప్రచార శాఖలో డాలర్లు మాయం" అనే శీర్షికతో ప్రచురితమైన వార్త నేపథ్యంలో దేవస్థానం కార్యనిర్వాహణాధికారి విచారణకు కమిటీని ఏర్పాటు చేసి విచారణ జరిపించారు. కమిటీ సమర్పించిన నివేదికను పరిశీలించిన అనంతరం సంబంధిత అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం ప్రచార శాఖలో విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందుకు పి. రామచంద్ర శేఖర్ (జూనియర్ అసిస్టెంట్), టి. లక్ష్మి (రికార్డ్ అసిస్టెంట్) లను విధుల నుండి సస్పెండ్ చేస్తూ చర్యలు చేపట్టారు. అలాగే పర్యవేక్షణ లోపం గావించినందుకు సంబంధిత పర్యవేక్షకులు కె. నటరాజు ,కె. సీతారామాచార్యులు లకు చార్జ్ మెమోలు జారీ చేశారు. ఇదే ఘటనకు సంబంధించి సంబంధిత సహాయ కార్యనిర్వాహణాధికారికి షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు దేవస్థానం వర్గాలు వెల్లడించాయి. డాలర్లు మాయం ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని అధికారులు స్పష్టం చేశారు.

## రాచకొండ గాలిబ్ బాబా హజ్రత్ దర్గా ఉర్సు ఉత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కర

సంస్థాన్ నారాయణపురం జనవరి 31 ప్రభాతవార్త

సంస్థాన్ నారాయణపురం మండ లంకేంద్రంలో మహమ్మద్ సులేమాన్ ఉస్మాన్ ఆధ్వర్యంలో నిర్వహించే రాచకొండ గాలిబ్ బాబా హజ్రత్ దర్గా ఉర్సు ఉత్స వాల వాల్ పోస్టర్లను సంస్థాన్ నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి శనివారం విడుదల చేశారు. సందర్భంగా సర్పంచ్ విజయలక్ష్మి లింగస్వామి, మహమ్మద్ సులేమాన్ ఉస్మాన్ లు మాట్లాడుతూ ఫిబ్రవరి 13వ తేదీ శుక్రవారం రోజు రాచకొండ గాలిబ్ బాబా హజ్రత్ దర్గా ఉర్సు ఉత్సవాలు ప్రారంభంఅవుతాయని, అదే రోజు సాయంత్రం 4 గంటలకు సంస్థాన్ నారాయణపురం గ్రామం నుండి రాచకొండ దర్గా వరకు గంధం ఊరేగింపు కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక మునుగోడు ఎమ్మె ల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల పెద్దలు గంధం ఊరేగింపులో పాల్గొంటారని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు ఎండి రహీం షరీఫ్, కిసాన్ సెల్ అధ్యక్షుడు కావలి బుగ్గ రాములు ముదిరాజ్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్, సంస్థాన్ నారాయ ణపురం గ్రామ మాజీ సర్పంచ్ కోటి రెడ్డి నరసింహ, సీనియ ర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బైకని నరేందర్ యాదవ్, ఎస్టీ సెల్ మండలం నాయకుడు ఆంబోత్ రాముూనాయక్, మహమ్మద్ రియాజ్ షరీఫ్, గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ లో "రెండు" నామినేషన్ల తిరస్కరన

మిర్యాలగూడ,జనవరి 31 ప్రభాతవార్త





మున్సి పల్ 2 వ సాధారణ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ పరిశీలన శనివారం జరిగింది. మిర్యాలగూడ మున్సిపాలిటీ 48 వార్డులకు 327 మంది 507 నామినేషన్లను దాఖలు చేసిన విషయం విధితమే. నామినేషన్ల పరిశీలనలో 34 వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థిని సంధ్య నామినేషన్ తిరస్కరణకు గురైంది. 27వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని శ్రీజ నామినేషన్ తిరస్కరణకు గురైనట్లు సహాయ జిల్లా ఎన్నికల అధికారి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు. 324 మంది అభ్యర్థుల 505 నామినేషన్లు ఆమోదం పొందినట్లు ఆయన తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఆప్5, బిజెపి55, బీఎస్పీ 5, సిపిఎం 11, కాంగ్రెస్ 213, ఏఐఎంఐఎం 1, బి ఆర్ ఎస్ 138, టిడిపి 2, వైయస్సార్సీపి 0, ఇతర గుర్తింపు పొందిన పార్టీల 19, ఇండిపెండెంట్ 55 మంది నామినేషన్ల ఆమోదమైనట్లు సహాయ జిల్లా ఎన్నికల అధికారి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు. ఆయన వెంట రాష్ట్ర మాస్టర్ ట్రైనర్ బాలునాయక్, జిల్లా మాస్టర్ ట్రైనర్ గుడిపాటి కోటి యాదవ్ లు ఉన్నారు ఉన్నారు.

## ప్రజలకు పౌర హక్కుల పై అవగాహన కల్పించాలి

నిడమనూరు ప్రభాతవార్త జనవరి31

మండలంలోని రాజన్న గూడెం గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా మండల తాసిల్దార్ జంగాల కృష్ణయ్య మాట్లాడుతూ పౌర హక్కులకు భంగం కలిగించకుండా చూడాలని వాటి ప్రాముఖ్యతను గురించి వివరించారు. మూఢనమ్మకాలపై అవగాహన కల్పించారు. కుల వివక్షత గురించి అవగాహన కల్పించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను, ప్రతి పౌరుడు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై ఉప్పు సురేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న గూడ గ్రామ సర్పంచ్ పాక లింగయ్య, ఉప సర్పంచ్ దేవి రెడ్డి నాగిరెడ్డి, నాయకులు ముంగి శివ మారయ్య, దయాకర్ రెడ్డి బత్తుల నరేందర్ , బత్తుల అశోక్, ఆర్ ఐ ఆఫీజ్, జి పి ఓ సైదులు, జూనియర్ అసిస్టెంట్ జనార్ధన్ గ్రామ సెక్రెటరీ , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా స్వామి-అమ్మవార్ల తిరుకళ్యాణ మహోత్సవం

యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవాయాదగిరిగుట్ట

శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఆధీనంలోని పాత గుట్ట ఆలయంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి స్వామి-అమ్మవార్ల తిరుకళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి, అమ్మవార్లను పెళ్లికొడుకు-పెళ్లికూతురు వేషధారణలో అలంకరించిన అనంతరం గజవాహన సేవపై అధిష్ఠింపజేసి మంగళ వాయిద్యాలు, భాజాభజంత్రీలు, మేళతాళాలు, యువకుల నృత్యాలు, కేరింతలు, కోలాటాలతో ఊరేగింపును ఘనంగా కొనసాగించారు. భక్తజన నడుమ జరిగిన ఈ ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఊరేగింపు అనంతరం కళ్యాణ మండపంలో స్వామి-అమ్మవార్ల విగ్రహాలను అధిష్ఠింపజేసి ఆలయ అర్చకులు కళ్యాణ ఘట్టాన్ని ప్రారంభించారు.

## రాచకొండ గాలిబ్ బాబా హజ్రత్ దర్గా ఉర్సు ఉత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కర న

సంస్థాన్ నారాయణపురం జనవరి 31 ప్రభాతవార్త



సంస్థాన్ నారాయణపురం మండ లంకేంద్రంలో మహమ్మద్ సులేమాన్ ఉస్మాన్ ఆధ్వర్యంలో నిర్వహించే రాచకొండ గాలిబ్ బాబా హజ్రత్ దర్గా ఉర్సు ఉత్స వాల వాల్ పోస్టర్లను సంస్థాన్ నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి శనివారం విడుదల చేశారు. సందర్భంగా సర్పంచ్ విజయలక్ష్మి లింగస్వామి, మహమ్మద్ సులేమాన్ ఉస్మాన్ లు మాట్లాడుతూ ఫిబ్రవరి 13వ తేదీ శుక్రవారం రోజు రాచకొండ గాలిబ్ బాబా హజ్రత్ దర్గాఉర్సు ఉత్సవాలు ప్రారంభంఅవుతాయని, అదే రోజు సాయంత్రం 4 గంటలకు సంస్థాన్ నారాయణపురం గ్రామం నుండి రాచకొండ దర్గా వరకు గంధం ఊరేగింపు కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక మునుగోడు ఎమ్మె ల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల పెద్దలు గంధం ఊరేగింపులో పాల్గొంటారని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు ఎండి రహీం షరీఫ్, కిసాన్ సెల్ అధ్యక్షుడు కావలి బుగ్గ రాములు ముదిరాజ్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్, సంస్థాన్ నారాయ ణపురం గ్రామ మాజీ సర్పంచ్ కోటి రెడ్డి నరసింహ, సీనియ ర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బైకని నరేందర్ యాదవ్, ఎస్టీ సెల్ మండలం నాయకుడు ఆంబోత్ రాముూనాయక్, మహమ్మద్ రియాజ్ షరీఫ్, గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతరలో ప్రజా పాలన ప్రతిబింబం

- రేవంత్ రెడ్డి ప్రభుత్వంతో భక్తులకు గౌరవంరాష్ట్ర మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డా. రేఖ బోయలపల్లి

జాజిరెడ్డిగూడెం జనవరి 31(ప్రభాతవార్త)



ఆసియాలో రెండో అతిపెద్ద తెగల జాతరగా ప్రసిద్ధి చెందిన సమ్మక్క-సారలమ్మ మేడారం మహాజాతర ఈసారి తెలంగాణలో ప్రజా పాలనకు నిదర్శనమై నిలిచిందని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డా. రేఖ బోయలపల్లి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం జాతర అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చి, భక్తులకు గౌరవం, సౌకర్యం కల్పించే విధంగా పనిచేసిందని ఆమె పేర్కొన్నారు. జాతరకు ముందు ప్రభుత్వం రూ.300 కోట్లతో చేపట్టిన రహదారులు, పార్కింగ్, ప్రవేశ-నిష్క్రమణ మార్గాల అభివృద్ధి భక్తులకు విస్తృత సౌకర్యం కలిగించిందని తెలిపారు. మంత్రి సీతక్క పర్యవేక్షణలో ఏర్పాట్లు ఆదివాసీ సంప్రదాయాలకు గౌరవాన్ని కాపాడేలా జరిగాయని ఆమె చెప్పారు. తాగునీరు, పారిశుధ్యం, వైద్య శిబిరాలు, అంబులెన్సులు వంటి మానవీయ సదుపాయాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రజా మనసు తెలియజేస్తోందని అన్నారు. మహిళల భద్రత కోసం తీసుకున్న చర్యలతో జాతర ప్రశాంతంగా సాగిందని పేర్కొన్నారు. భక్తిని రాజకీయానికి వాడకుండా, భక్తుల సౌకర్యాన్ని ప్రభుత్వ బాధ్యతగా తీసుకోవడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రత్యేకత" అని డా. రేఖ బోయలపల్లి అన్నారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ విజయం పరంపర బిఆర్ఎస్ ఓటమి పరంపర కొనసాగుతుంది

అర్బన్ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత

రాష్ట్రంలో అత్యధిక మున్సిపాలిటీలు కాంగ్రెస్ కైవసం

2028 సంవత్సరంలో మరొకసారి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి





**నేరేడుచర్ల జనవరి 31 ప్రభాతవార్త** రాష్ట్రంలో గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ ఒకవైపు విజయం పరంపర కొనసాగిస్తుండగా మరొకవైపు బీఆర్ఎస్ పార్టీ ఓటమి పరంపర కొనసాగుతుందని రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు, ఆయన శనివారం రాత్రి నేరేడుచర్ల లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికల్లో, పార్లమెంట్ ఎన్నికలలో, ఎమ్మెల్సీ ఎన్నికల లో గ్రామపంచాయతీ ఎన్నికలలో విజయపరంపర కొనసాగగా తిరిగి ఫిబ్రవరి నెలలో జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల లో కూడా రాష్ట్రంలో అత్యధిక మున్సిపాలిటీలు కైవసం చేసు కుంటుందని ధీమా వ్యక్తం చేశారు, ప్రజలు పట్టణ ప్రాంతాల వైపు మొగ్గు చూపుతున్నందున రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ నగరపాలక సంస్థ వలె రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రాధాన్యత నిస్తుందని వెల్లడించారు, రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో పారిశుద్ధం, నీటి సరఫరా, విద్యుత్, విద్య వైద్యము తదితర అన్ని మౌలిక సదుపాయాల ఏర్పాటుకు చిత్తశుద్ధితో ప్రభుత్వం పని చేస్తుందని గుర్తు చేశారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మున్సిపాలిటీల్లో అన్ని సౌకర్యాలు ఏర్పాటుకు కృషి చేశామని భవిష్యత్తులో కూడా అదే అభివృద్ధి కొనసాగిస్తామని హామీ ఇచ్చారు, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ముఖచిత్రం మారుస్తుందని పారదర్శక పాలన అందిస్తుందని పేర్కొన్నారు, ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మునిసిపాలిటీలన్నీ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు, నేరేడుచర్ల ఓటర్లు చైతన్యవంతులని మున్సిపాలిటీలోని 15 వార్డులు కైవసం చేసుకోవాలని, ఒక్క వార్డు ఓడిపోయిన విజయం కాదని కార్యకర్తలను హెచ్చరించారు, మొదట కాంగ్రెస్ పార్టీ 10 సంవత్సరాలు ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ 10 సంవత్సరాలు అనంతరం బి ఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాలు ప్రభుత్వాలు ఏర్పాటు చేశాయని ఈ విధంగా తిరిగి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని వివరించారు, ఇతర పార్టీలకు ఓటు వేసి వృధా చేసుకోవద్దని ఓటర్లకు పిలుపునిచ్చారు, కాంగ్రెస్ ఓటు వేస్తే మరింత మెరుగైన సేవలు అందించడానికి అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రెస్ మీట్ లు పెట్టి పెద్ద పెద్ద మాటలు చెప్పడానికే పరిమితమని విమర్శించారు, మున్సిపల్ ఎన్నికలపైప్రతిరోజు సర్వే చేస్తూ నిఘా ఏర్పాటు చేస్తామన్నారు, పనిచేసిన వారికే గుర్తింపు లభిస్తుందని, 24 గంటలు శ్రమిస్తూ ప్రతిరోజు ఓటర్ ను కలిసి విజయం వైపు పరుగులు తీయాలన్నారు, మొదట నేరేడుచర్ల మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు శంకర్ నాయక్, యారవ లక్ష్మి, బచ్చలకూరి ప్రకాష్, నన్నెపంగా శ్రీనివాస్, నూకల సందీప్ రెడ్డి, చింతమల్ల కోటేశ్వరమ్మ, తాళ్ల లావణ్య, ఇంజమూరు శ్రీకాంత్, మచ్చ వాణి, షేక్ మోలాబి, షేక్ కలీం, బొలిశెట్టి లక్ష్మయ్య, వల్లం శెట్ల జ్యోతి, కొణతం చిన్న వెంకటరెడ్డి లను మంత్రికి పరిచయం చేశారు, ఈ సమావేశానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి అధ్యక్షత వహించగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి, దర్శించర్ల సర్పంచ్ బుర్రి శ్రీనివాస్, బెల్లంకొండ నరసింహారావు, భూక్య గోపాల్, కొణతం సీతారామరెడ్డి, కే సూరిబాబు, అనంత శ్రీనివాస్ గౌడ్, బైరెడ్డి జితేందర్ రెడ్డి, రణపంగ నాగయ్య, పెర పోయిన వీరయ్య, పిడమర్తి రాజు, చిత్త నూరి సత్యనారాయణ, నక్క రమాదేవి, మచ్చ శీను, కొణతం ఆదిరెడ్డి, గుంటూరు శీను, గజ్జల కోటేశ్వరరావు, గాజుల పున్నమ్మ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బాలాజీ మెకానిక్ వర్క్స్ వజ్రోత్సవం

**కట్టంగూర్, జనవరి 31, ప్రభాతవార్త,**

కట్టంగూర్ మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ బైక్ మెకానిక్ వర్క్స్ 25వ వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం వజ్రోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేడుకలకు టూవీలర్ మెకానిక్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తొడేటి బాబు ముఖ్యఅతిథిగా విచ్చేసి సిల్వర్ జూబ్లీ కేకును కట్ చేసి, మాట్లాడుతూ గత 25 సంవత్సరములుగా కట్టంగూర్ ప్రాంత వాసులకు సేవలు అందిస్తూ కస్టమర్లకు అత్యంత నమ్మకంగా ఉంటూ సేవకుల అందిస్తున్నారని కొనియాడారు. అదేవిధంగా తన దగ్గర ఒక పదిమందికి ఉపాధిని ఇచ్చినటువంటి వ్యక్తి బాలాజీ మెకానిక్ వర్క్స్ అధినేత కల్లూరి వెంకటేశ్వర్లు అని, ఆయన తన వృత్తిపట్ల ఎంతో నిబద్ధతతో పనిచేస్తూ ఈ స్థితికి ఎదిగాడన్నిరు. ఈ ప్రాంతంలో టు వీలర్ మెకానిక్ అసోసియేషన్కు మంచి పేరు తెస్తూ అండగా ఉంటూ ఎన్నో కార్యక్రమాలు చేశాడని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో టు వీలర్ బైక్ మెకానిక్ అసోసియేషన్ కట్టంగూరు మండల సభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఆల్ టూ వీలర్ అసోసియేషన్ అధ్యక్షుడు తొడేటి బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాంప్రసాద్, రాష్ట్ర సహాయ కార్యదర్శి కల్లూరి వెంకన్న, చాలా




ఉపేందర్, నకిరేకల్ యూనియన్ అధ్యక్షులు దొడ్డేని సైదులు, ఉపాధ్యక్షులు జంజీరాల సతీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కట్టంగూర్ మండల టూ వీలర్ అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా కల్లూరు వెంకన్న, అధ్యక్షులుగా యాకాల చంద్రబాబు, ఉపాధ్యక్షులుగా ఎండి మీరా, కార్యదర్శిగా ఎస్.కె ఇస్మాయిల్, సహాయ కార్యదర్శి పిల్లి జలంధర్, ప్రచార కార్యదర్శి జోగు కృష్ణలతో పాటు ఇతర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ముగిసిన ప్రధాన మంత్రి సంసద్ క్రీడా మహోత్సవం 2025,26

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 31**

ప్రధానమంత్రి సంసద్ క్రీడ మహోత్సవం 2025 26 లో భాగంగా ఈనెల 20 నుండి 29వ తేదీ వరకు నకరేకల్ నియోజకవర్గం నుండి 40 టీం లతో అట్టహాసంగా క్రికెట్ పోటీలు నిర్వహింపబడినవి. శుక్రవారం ఫైనల్ మ్యాచ్ కట్టంగూరు, వెల్లంకి టీంల మధ్య నిర్వహించారు.ప్రథమ స్థానంలో కట్టంగూరు,వెల్లంకి ద్వితీయ స్థానంలో నిలిచింది. విజేతలకు నకిరేకల్ నియోజకవర్గ ప్రధానమంత్రి సంసద్ క్రీడ ఇంచార్జ్ ఫజ్జూరి వెంకటరెడ్డి,జిల్లా కార్యదర్శి పబ్బు వెంకన్న,నార్కట్పల్లి మండల పార్టీ అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాసులు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ,డాక్టర్ జి లక్ష్మణ్ నాయకత్వంలో యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తూ ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి బాటలు వేస్తూ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం ఆధ్వర్యంలో మహాక్రీడోత్సవం నిర్వహించామని,క్రీడలకు, యువతకు, భవిష్యత్తుకు ప్రాధాన్యమిస్తూ బిజెపి ఎప్పుడూ యువశక్తికి అండగా నిలుస్తుందని అన్నారు. యువశక్తి దేశ భవిష్యత్తు అని,వారిలో ఉత్సాహాన్ని నింపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాల్వాయి భాస్కరరావు, వార్డు సభ్యులు వడ్డే గోని రామలింగం, నిర్వాహకులు పుల్ల సందీప్ రెడ్డి,పాలకూరి రమేష్, నాగరాజు,శివ,అంజి, సందీప్, రాజేందర్రెడ్డి,లాలూ ప్రసాద్, శ్రీకాంత్,గణేష్, బిజెపి నాయకులు, కార్యకర్తలు,క్రికెట్ టీంలు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు. క్రీడ మహోత్సవం జరిగిన రోజులలో యువత ఎంతో ఉత్సాహంతో మ్యాచ్లను వీక్షించడానికి వచ్చి వారి ఉత్సాహాన్ని మరింతగా పెంచినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



## జిపిఓల నూతన కమిటీ ఎన్నిక

**చింతలపాలెం ప్రభాత వార్త జనవరి 31:**



చింతలపాలెం మండల జిపిఓల నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా షేక్ గాలిబ్, ఉపాధ్యక్షులుగా జె కొండలరావు, ప్రధాన కార్యదర్శిగా వెంకన్న, కోశాధికారిగా రవికిరణ్, గౌరవ సలహా దారులుగా ఎస్.లక్ష్మీనారాయణ, గౌరవ సభ్యులుగా వెంకట నారాయణ లను ఎన్నుకున్నారు. జిపిఓ నూతన కార్యవర్గ సభ్యులు తాసిల్దార్ సూరయ్యను మర్యాదపూర్వకంగా కలిసి కార్యవర్గ ఎన్నిక పత్రమును అందజేశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం అభినందనీయమని కార్యవర్గ సభ్యులకు తాసిల్దార్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మాట్లాడుతూ జిపిఓల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

## మృతునికి నివాళులర్పించిన ఉషయ్య

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 31**



మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామానికి చెందిన శిరసనవాడ పెద్ద లింగయ్య శనివారం అకాల మరణం చెందారు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య, ఉపసర్పంచ్ నల్లబోతు సత్తయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుత్తా నర్సిరెడ్డి, సోమనబోయిన యాదయ్య,శిరసనవాడ వెంకటేశ్వర్లు వార్డ్ మెంబర్లు ఈపూరి నర్సింహా, బొడిగె(మోనిక) స్వామి, సోమనబోయిన నాగరాజు, గూడూరు(ప్రియాంక )కృష్ణా రెడ్డి, కుక్కల (సంధ్య )వెంకన్న నాయకులు బింగి శ్రీను, సోమనబోయిన స్వామి, మిర్యాల గోవర్ధన్,పున్న చంద్ర శేఖర్, చెరుపల్లి విజయ్ కుమార్, విశ్వనాథుల గణేష్ , చాడ రాజు రెడ్డి,శిరసనవాడ భాను ప్రకాష్, శిరసనవాడ మనోజ్, శిరసనవాడ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## బోర్ వెల్స్ అసోసియేషన్ కార్యాలయం ప్రారంభం

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 31** బోర్వెల్ బండ్లకు సంబంధించిన సామాగ్రి బిట్లు, హామర్లు కేసింగ్లు ఆయిల్ అన్ని రేట్లు పెరగడం తో తమకు గిట్టుబాటు కాక గత 15 రోజులుగా బోర్ వెల్ బండ్లను నిలిపివేసి ధర్నా నిర్వహించారు బోర్వెల్ బండ్ల నిర్వాహకులు. శనివారం నార్కెట్పల్లి మునుగోడు రోడ్డులో నూతన బోర్వెల్ అసోసియేషన్ కార్యాలయాన్ని నల్లగొండ జిల్లా బోర్వెల్ అసోసియేషన్ అధ్యక్షుడు గట్టుపల్లి రవీందర్ రెడ్డి, నార్కెట్పల్లి అధ్యక్షుడు కొమ్మనబోయిన మల్లేష్ యాదవ్ తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. రామన్నపేట, చిట్యాల, నార్కట్పల్లి,కట్టంగూరు నాలుగు మండలాలు కలిపి నార్కెట్పల్లి మండల కేంద్రంలో కార్యాలయాన్ని రైతులకు, మండల ప్రజలకు, సేవలు అందించనున్నట్లు వారు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల చర్యల కారణంగా బోర్వెల్ బండ్లకు సంబంధించి అన్ని పనిముట్లు యొక్క ధరలు విపరీతంగా పెరిగినందున ప్రస్తుతం బోర్ వేసే ధరలకు గిట్టుబాటు కావడంలేదని, శనివారం బోర్వెల్ నిర్వాహకులు అంతా కలిసి సమావేశం ఏర్పాటు చేసుకొని ధరలు నిర్ణయించి పట్టిక ఏర్పాటు చేశామని ఇకపై ఈ ధరలనే అమలు చేస్తామని,రైతులు,ప్రజలు, కాంట్రాక్టర్లు తమకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నార్కెట్పల్లి ఉపాధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, సూదిని నరసింహారెడ్డి పోలు వెంకటరెడ్డి, కందిమల్ల వెంకటరెడ్డి, ఇమ్మడి వెంకన్న, శ్రీధర్ రెడ్డి, భూమయ్య, మహేష్, అర్జున్,శ్రీను, కరుణాకర్ రెడ్డి,శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నకాపర్తి గ్రంథాలయ నూతన కమిటీ నియామకం

**చిట్యాల రూరల్, జనవరి 31, ప్రభాతవార్త :**



చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని గ్రంథాలయానికి నూతన కమిటీని నియమిస్తూ గ్రామ సర్పంచ్ ఆవుల సుందరయ్య ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు గ్రంథాలయం నూతన చైర్మన్‌గా కొండ శేఖర్, కమిటీ సభ్యులుగా ఈరమల్ల దయాకర్, పెరిక నాగరాజులకు ఆయన శనివారం నియామక పత్రాలను అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆవుల సుందరయ్య మాట్లాడుతూ గ్రంథాలయం విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తుందని, నూతన కమిటీకి అప్పగించిన బాధ్యతను సమర్థంగా నిర్వహించాలని సూచించారు. గ్రంథాలయాల నిర్వహణ, పుస్తకాల ఏర్పాటుకు ఎన్నారైలు, ప్రభుత్వ ఉద్యోగులు, దాతలు ముందుకు రావాలని కోరారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు, నిరుద్యోగులు ప్రిపేర్ అయ్యేవారికి గ్రంథాలయాలు ఎంతగానో దోహదపడుతున్నాయని వివరించారు. అనంతరం నూతన చైర్మన్ శేఖర్ మాట్లాడుతూ గ్రంథాలయాన్ని విద్యార్థులకు, యువతకు మరింత ఉపయోగపడేలా అందరి సహకారంతో అభివృద్ధి చేస్తానని తెలిపారు. గ్రంథాలయ కార్యకలాపాలకు ప్రతిఒక్కరూ పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, వార్డు సభ్యుడు రుద్రారపు లక్ష్మణ్, వలిగొండ సత్యనారాయణ, పల్లపు ప్రశాంత్, పొలిమేర దశరథ, ఆవుల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా యుద్ధనౌక గద్దర్‌కు ఘన నివాళులు

**చిట్యాల రూరల్, జనవరి 31, ప్రభాతవార్త :**



పేద ప్రజల అభ్యున్నతి కోసం ప్రజా యుద్ధనౌక గద్దర్ నిరంతరం పోరాడారని పలువురు వక్తలు పేర్కొన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ శివారులోని పిట్టంపల్లి క్రాస్ రోడ్డు వద్ద యువజన కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఏనుగు రఘుమా రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా యుద్ధనౌక, విప్లవ గాయకుడు గద్దర్ (గుమ్మడి విఠల్ రావు) జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి, కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ తన ఆట,పాటతో లక్షలాది మందిని మేల్కొల్పిన గొప్ప గాయకుడు గద్దర్ అని ప్రశంసించారు. సామాన్యులకు అర్థమయ్యే విధంగా పాటలు అల్లి ఉత్తేజపరిచేవాడన్నారు. తెలంగాణ ఉద్యమంలో కూడా ఆయన పాత్ర మరువలేనిదని తెలిపారు. గద్దర్ ప్రజా ఉద్యమాలు, సమాజ సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను కొనసాగిస్తామన్నారు. ప్రజల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడిగా గద్దర్ ఎప్పటికీ ప్రజల గుండెల్లో నిలిచిపోతారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బొంగోని చెర్వు సర్పంచ్ కట్ట ఆశయ్య, పిట్టంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అందె రాములు యాదవ్, వెలిమినేడు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు సుర్కంటి సత్తిరెడ్డి, పిట్టంపల్లి ఉప సర్పంచ్ నారగోని నాగరాజు యాదవ్, వెలిమినేడు వార్డు సభ్యులు మంకాల లింగస్వామి, దేశబోయిన మంజుల మల్లేష్, మాజీ వార్డు సభ్యులు, యువజన కాంగ్రెస్ నాయకులు ఏనుగు పద్మారెడ్డి, వట్టిపల్లి యాదులు, ఎండీ ఖాజా పాషా, సుర్కంటి నర్సిరెడ్డి, అందె చందు యాదవ్, గోలి నరేష్, జక్కలి రాజు, మేడి విష్ణు, మేడబోయిన సురేష్, చిన్నం వెంకటేష్, అందె బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ మెమోరియల్ యూత్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**చిట్యాల రూరల్, జనవరి 31, ప్రభాతవార్త :**

చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ మెమోరియల్ యూత్ అసోసియేషన్ సమావేశాన్ని శనివారం సంఘం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా కత్తుల లింగస్వామి, ప్రధాన కార్యదర్శిగా సీమ అంజయ్య, ఉపాధ్యక్షులుగా రత్నం వెంకటేష్, వలిగొండ నరేష్, సహాయ కార్యదర్శులుగా కాసర్ల అశ్విని కుమార్, బుస్సు లింగస్వామి, కోశాధికారిగా బుస్సు శ్రీకాంత్, క్రీడల కార్యదర్శిగా మస్కు మత్స్యగిరి, సాంస్కృతిక కార్యదర్శిగా దుబ్బ శివలింగంతో పాటు పలువురిని కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ రాజ్యాంగ రక్షణ, రిజర్వేషన్ల పరిరక్షణతో పాటు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో అన్ని వర్గాల అభ్యున్నతి కోసం సంఘం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. రాజ్యాంగపరమైన హక్కుల సాధన కోసం అవసరమైతే ఉద్యమాలు, పోరాటాలను ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. భారత రాజ్యాంగాన్ని రచించి ప్రజలకు హక్కులు, విధులు కల్పించిన డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ ఆశయాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. తమ ఎన్నికకు సహకరించిన సంఘం సీనియర్ నాయకులు, సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సీనియర్లు, ముఖ్య సలహాదారులు బుస్సు నరసింహ, దుబ్బ కుమారస్వామి, కాసర్ల నరసింహ, రత్నం నరసింహ, బుస్సు భిక్షపతి, కురుమతి భిక్షపతి, దుబ్బ శ్రీనివాస్, బుస్సు యాదయ్య, సీమ రాములు, బుస్సు శ్రీనివాస్, బుస్సు వరప్రసాద్, రత్నం నాగరాజు, బుస్సు మధుసూదన్, దుబ్బ విఘ్నేశ్వర్, కాసర్ల రాజు, జిల్ల లింగస్వామి, జిల్ల వెంకటేష్, రెడపాక రవి, రెడపాక శంకర్, రెడపాక సురేష్, బడే అజయ్, కురుమతి లింగస్వామి, బుస్సు భాస్కర్, బుస్సు భానుప్రకాష్, రెడపాక లింగస్వామి, రెడపాక నరేష్, కాసర్ల ముత్తయ్య, బుస్సు రాజేష్, సీమ రంజిత్, సీమ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు




## ప్రజా సమస్యల పరిష్కారం, పరిశుభ్రతకే మార్నింగ్ వాక్

**చిట్యాల రూరల్, జనవరి 31, ప్రభాతవార్త :**





ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు గ్రామ పరిశుభ్రతే లక్ష్యంగా మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చిన్నకాపర్తి గ్రామ సర్పంచ్ ఆవుల సుందరయ్య తెలిపారు. ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటిని వెంటనే పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. మన ఊరు – మన పరిశుభ్రత (ఇది మనందరి బాధ్యత) అనే నినాదంతో శనివారం చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని 1వ, 2వ వార్డుల్లో మార్నింగ్ వాక్‌లో భాగంగా ఆయన పలువురు వార్డు సభ్యులు, నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తూ వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. వార్డుల్లో నెలకొన్న డ్రైనేజీ సమస్యలు, వీధుల్లో పేరుకుపోయిన చెత్త, ఖాళీ స్థలాల్లో పెరిగిన పిచ్చి మొక్కల తొలగింపు పనులను త్వరితగతిన చేపడతామని తెలిపారు. డ్రైనేజీల్లో చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు వేయవద్దని ప్రజలకు సూచించారు. అలాగే ఖాళీ స్థలాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించడంతో పాటు గ్రంథాలయ భవనం పైన ఉన్న చెత్తను కూడా శుభ్రం చేశారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు మొక్కలు నాటాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. 2వ వార్డులో పలు ఇళ్ల ముంగిట ఉన్న పూల మొక్కలను ఆదర్శంగా చూపిస్తూ, గ్రామంలో ప్రతి ఇంటి ముందు మొక్కలు పెంచే సంస్కృతి అలవర్చుకోవాలని సూచించారు. ఖాళీ స్థలాల్లో అధికంగా ఉన్న పిచ్చి మొక్కలను జేసీబీ సహాయంతో తొలగిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో చిన్నకాపర్తి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని, మన ఊరు – మన పరిశుభ్రత కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రుద్రారపు లక్ష్మయ్య, ఈరమల్ల దయాకర్, నాయకులు వలిగొండ సత్యనారాయణ, పల్లపు ప్రశాంత్, పొలిమేర దశరథ తదితరులు పాల్గొన్నారు.

# మేడారంలో ముమ్మరంగా పారిశుద్ధ్యం పనులు

**మంగపేట జనవరి31 ప్రభాత వార్త.,**





శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ములుగు జిల్లాలో మేడారం జాతరలో పంచాయితీ రాజ్, మున్సిపల్, సానిటేషన్ సిబ్బంది సేవలు వెలకట్టలేనివి, మేడారం మహా జాతరలో మున్సిపల్, పంచాయతీరాజ్, హెల్త్ వర్కర్స్ అధికారి నుండి కిందిస్థాయి పారిశుధ్య కార్మికుల వరకు సుమారు 5 వేల మంది నిత్యం 24 గంటలు అందుబాటులో ఉంటూ రోడ్లు, మరుగుదొడ్లు, పారిశుద్ధం నిర్వహణ చేస్తూ సేవలు అందిస్తున్నారు, జాతరకు నెల రోజుల ముందు నుండి పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, జాతర అనంతరం కూడా పారిశుద్ధ్య కార్యక్రమాలు కొనసాగుతాయని సంబంధిత అధికారులు చెప్పారు, తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ నుండి ఈ హెల్త్ సానిటేషన్ వర్కర్లను తీసుకోవడం జరిగింది, డిపిఓ, డివిజనల్ పిఓలు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ సెక్రటరీలు, తదితరులు నిత్యం అమ్మవారి గద్దెల ప్రాంగణం ఇతర కార్యాలయాలు అధికారుల నివాస ప్రాంతాలు, రహదారుల వెంబడి, మరుగుదొడ్ల పరిశుభ్రత, క్లీనింగ్ , బ్లీచింగ్ తదితర ప్రదేశాలలో అంకిత భావంతో సానిటేషన్ పనులు నిర్వహిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా హెల్త్ సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది, సేకరించిన చెత్త వేస్టేజ్ ని ప్రత్యేక ట్రాక్టర్లు,ట్రాలీ ఆటోలు తదితర వాహనల ద్వారా సెక్రిగేషన్ చేసి తరలించడం జరుగుతుంది, అధికారులు జాతరలో సేవ చేయడం ఎంతో సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు, జాతర నిర్వహణలో గ్రామీణ మంచినీటి సరఫరా త్రాగునీరు అందించడం, హెల్త్ శానిటేషన్ పనులు, వైద్య ఆరోగ్యశాఖ, విద్యుత్ తదితర మహా జాతరలో సెక్టార్ విభాగాల వారీగా సేవలు విధులు నిర్వహిస్తున్నారు,